జ్యోతి

మే '69 * రూ 1/-





లింటాస్ - LTS. 229-77 TE
హిందుస్థాన్ లీవర్ వారి విశిష్టమైన ఉత్పత్తి

బ్రూక్ బాండ్ బ్రూ కాఫీ చికరి మిక్స్చరు

ఇన్‌స్టెంట్

ఇదిగో ఇక్కడ ఉంది! బ్రూ— బ్రూక్ బాండ్ వారినుండి యిది క్రొత్త క్షణంలో అయే కాఫీ చికరి మిక్స్చరు.


బ్రూ తయారు చేయుట చాలా సులభం! బ్రూ క్షణంలో తయారవుతుంది! ఒక కప్పులో అర చెంచాడు వేసి వేడినీళ్ళు పొయ్యండి. రుచికై పాలు పంచదార కలపండి, నిజమైన కాఫీ చికరి సువాసనతో మీకు హాయి కొలిపే బ్రూ క్షణంలో తయారవుతుంది!

జ్ఞాపకం ఉంచుకోండి, కూడా వడి గాని, గొడవ గాని, వడపోయటంలో సమయ నష్టం గాని బ్రూ తో లేదు.

అదీగాక మీ రుచికి తగినట్లుగా, కప్పుకి కొంత హెచ్చు గాని తక్కువ గాని కలిపి తమ రీతిగా చేసుకోవచ్చును.


బ్రూ కొఫీ అడగండి— కాఫీ చికరి ఎలా రుచించాలో తెలిసిన బ్రూక్ బాండ్ నిపుణులచే జాగ్రత్తగా కలుపబడినది

బ్రూ బ్రూక్ బాండ్ వారిచే ఎంతో శ్రద్ధతో చేయబడినది.



ఆకర్షణీయమైన గ్లాసు జాడీలలో బ్రూ సిద్ధమై వస్తున్నది.

Bensons/338A/1 TEL


రోజంతా
సుఖసంతోషాలలో
మునిగితేలారా?
ఫాంటా ఆరంజి
రుచినేమందును?
మరిమరీ దాహం
కావాలనిపించును!
ఫాంటా కోకా-కోలా కంపెనీవారి
ఉత్పత్తి
REGISTERED TRADE MARK OF THE COCA-COLA COMPANY

నమ్మకమైన, బహువిధ ప్రయోజనకరమైన

Cummins

(కమ్మిన్స్) యంత్రశక్తి



భూమిని కదుపుటకు

గనులకు

నిర్మాణాలకు

మెరైన్ పనులకు

పారిశ్రామిక అవసరాలకు

విద్యుచ్ఛక్తి అవసరాలకు

రైల్వే వాహనాలకు


సామర్థ్యంలో కమ్మిన్స్ డీసెల్ ఇంజన్లు సాటిలేనివి. పొదుపు, నమ్మకముగా పనిచేయు విషయములో కూడా యివి ఎంతో మేలయినవి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన రెండు డీసెల్ ఇంజన్ల తయారీదారుల పనితనము, నైపుణ్యము కలవగా తయారయినవే కమ్మిన్స్ డీసెల్ ఇంజన్లు

కమ్మిన్స్ డీసెల్ సేల్స్
అండ్ సర్వీస్
(ఇండియా) లిమిటెడ్:డీలర్లు:

ప్రాంతం: తమిళనాడు, మైసూరు, ఆంధ్రప్రదేశ్

షోరీ అండ్ కో. లిడ్.,

మదరాసు-1



తొలిమాట

క్రెండు కలంధనెదువాడు కంతంటూ వచ్చేనెల నుంచి వరుసగా ఒక కథ! చెప్తానంటున్నారు శ్రీ ఆదివిష్ణు.

—చూ. పేజీ 16

• • •

తెరమీద బొమ్మ. తెర వెనుక భాగవతము. రామాయణం వగైరాలను గురించి కథలుచెప్తుంది ఓ చిలక త్వరలో. పౌరాణికులు శ్రీ పురాణం సుబ్రహ్మణ్య శర్మ.

చూ. పేజీ 15

• • •

“నిరీక్షణ వృధాకాదు” అని హామీ యిచ్చాం క్రిందటి నెల “జ్యోతి” లో పాఠకులకు. “సెక్రటరీ”, “విజేత” లాంటి నవలలతో జ్యోతి పాఠక లోకాన్నలరించిన శ్రీమతి యద్దనపూడి సులోచనారాణిగారి కలంనుండి త్వరలో మరొక జ్యోతిలాంటి నవల ‘జ్యోతి’లో.

• • •

ఇరవై అయిదేళ్ళనుంచి హీరోగా ఉంటూ వస్తూన్న హీరో నాగేశ్వరరావు సినీ జీవిత సిల్వర్ జూబిలీ సందర్భంలో ఆయనకు మా హార్దిక శుభాకాంక్షలు.

—చూ. పేజీ 17

ఉదయమందలి
తాజాదనము
గంటలకొలది
వుండేలా
చేసుకోండి...

దానికి కావలసినది పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్. ఉదయం స్నానానంతరం పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్‌ను వొళ్ళంతా జల్లుకొంటే తాజాతనము, హాయిని గంటల కొలది వుంచుతుంది. పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ యొక్క తేలికైన పరిమళము వొంటి మీద రోజంతా నిలిచి వుంటుంది. చెమటను త్వరగా పీల్చే గుణము గల పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ మండే ఎండలలో ఉక్కబోసే వాతావరణములో మిమ్మలిని సేదదేర్చి, తాజాగా, హాయిగా, పరిమళంతో వుంచుతుంది. సంవత్సరమంతా అన్ని వాతావరణములలోను మీరు వాడదగినది పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్!



పాండ్స్
డ్రీమ్‌ఫ్లవర్
టాల్క్ —
ఎంతో మెత్తటి
మేలు రకం టాల్క్!

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్,
పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది

సుచిత్ర మాసపత్రిక

మాచవరం

విజయవాడ-4

విడిప్రతి వెల

1 రూపాయి

ఏడాది చందా

12-00 రూపాయలు

సంపుటి 7

మే 1969

సంచిక 5

మేనేజింగ్ ఎడిటర్

వి. వి. రాఘవయ్య

Edited and Publishde by V. V. Raghavaiah and Printedby him at Jyothi Printers, Machavaram, Vijayawada-4

ముఖ చిత్రం

"గండికోట రహస్యం"

చిత్రంలో దృశ్యాలు



ఇదె అవకాశము మీ కుమారుని ఉన్నత విద్యా ప్రణాళికకు

నేడే IOB లో రిక్కరింగ్ డెపాజిట్ అకౌంటును ప్రారంభించండి

కారణమేదైతేనేం డబ్బు ఆదాచేసుకోడానికి IOB మీ స్వంత బ్యాంకు అనుకోండి స్నేహానుబద్ధమైన సేవా సౌకర్యం కలిగిస్తా రని మీ వంటి వందలాది IOB ఖాతాదారుల విశ్వాసకరణంగా IOB భారత దేశంలోను విదేశాలలోనుకూడా మంచి నైపుణ్యమైత్రీ హిత కారిణి బ్యాంకు అనిపించుకొంది. మీ సేవాభిలాషులము

IOB మీ పరిచయానికి ఎంత చిన్నదైనా మీ సేవకు పెద్దదే


ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్

సెంట్రల్ ఆఫీసు : 151, మౌంట్ రోడ్, మద్రాసు 2

S. N. చెట్టియారు, చెయిర్మన్ A. M. తిరోవెన్, జనరల్ మేనేజర్

IOB-

బాష్పాంజలి



రాష్ట్రపతి

డా॥ జకీర్ హుస్సేన్

అస్తమయం

జననం 8-2-1897   మరణం 3-5-1969



41 మార్చినెల, "జ్యోతి" లో "చైత్ర మాసమ్" లో లేటు మధుబాల గురించి వ్రాస్తూ ముఖ్యంగా ఆమె తన భర్త గాయకుడు, నటుడు కిషోర్‌కుమార్‌తో నటించిన చిత్రాలను లిస్టౌట్ చేస్తూ శ్రీ వి. ఎ. కె. ఆర్. గారు కూడ తప్పులో కాలేశారు. హిందీ చిత్రాల గురించి బాగా తెలుసనుకున్నా వి. ఎ. కె. ఆర్. కూడ స్క్రీన్‌వారిలాగె రాంగ్ ఇన్‌ఫర్మేషన్ ఇచ్చారు, మధుబాల కిషోర్‌కుమార్ కాదు నటించింది. "హౌరాబ్రిడ్జి" చిత్రంలో.

ఆ చిత్రంలో మధుబాల అశోక్ కుమార్‌తో కలిసి నటించింది. ఆ చిత్రానికి సంగీత దర్శకుడు (మ్యూజిక్ డైరక్టర్) ఓ. పి. నయ్యర్.

—థామస్ విజయం
అనంతపురం-2

అయ్యా !

జ్యోతిలో రెగ్యులర్‌గా వస్తున్న "చైత్రమాసం" లో శ్రీ వి. ఎ. కె. రంగారావ్‌గారు చాలా "ఇంట్రస్టింగ్" విషయాలు ఇంకా చాలా "ఇంట్రస్టింగ్" గా వ్రాస్తున్నారు. వారికి నా అభినందనలు. కాని ఆయన వ్రాసే వాటిల్లో చాలామట్టుకు 'జోపిన్‌ఫర్ అర్గ్యుమెంట్'. అంతేకాక 'నిజానికి దూరంగా' బ్లండర్స్ కూడా వున్నాయి.

జనవరి జ్యోతిలో గురుదత్ డైరెక్షన్ గురించి వ్రాస్తూనే 'నవకేతన్స్' 'బాజీ' చాలా బ్రహ్మాండంగా డైరెక్టు చేసేడు' అన్నారు, ఆ మాట నిజమే కాని దేవానంద్ గురించి "అప్పటి వరకు ఒకటో తరగతి చిత్రాలలో రెండవ తరగతి వేషాలూ, రెండవ తరగతి చిత్రాలలో ఒకటవ తరగతి వేషాలూ వేస్తున్న దేవానంద్ మొదటి సారిగా మొదటి తరగతి చిత్రాలలో మొదటి తరగతి నటుడిగా గుర్తించబడ్డాడు. (సరిగ్గా ఇవే మాటలు కాకపోయినా వర్ణించిన "ఎఫెక్ట్) అంటూ ఏవో వ్రాశారు. నిజానికి దేవానంద్‌వి "బిగ్ ఫ్రమ్ దబిగినింగ్" అంటూ ప్రఖ్యాత జర్నలిస్టులు రిపర్ చేయడం విషయం ఆయనకు తెలిసుండాలి. పైగా దేవానంద్ సపోర్టింగ్ హీరో వేషాలు వేసినవి చాలా తక్కువ. మొటమొదటి పిక్చర్ "హమ్ఏక్‌హై" లోనే హీరోగా వేసేడు, ఆ చిత్రం మొదటి తరగతి చిత్రమే. పైగా బాక్సాఫీస్ హిట్ అని కూడా విన్నాం.

నిజానికి దేవానంద్ 'సాహిబ్ లతీఫ్' డైరెక్టు చేసిన జిద్దీలో ఆయన

భార్య 'ఇన్మత్ చుగ్తాయి' రికమండేషన్‌తో, ఆ చిత్రంలో పని చేస్తున్న పెదలు. 'అశోక్‌కుమార్, సేవక్‌వాచా' దత్తారామ్‌సాయ్ ఏక్ట్ చేసి, అది పెద్ద హిట్ అయిన మీదట టాప్‌క్లాస్ హీరోగా గుర్తింపబడ్డాడు. "నా సినీ జీవితంలో 'జిద్ది' మొదటి మైలురాయి" అని దేవానంద్ 'మెన్షన్' చేస్తూ వుంటాడు. అంతేగాని 'బాజీ' కాదు.

పైగా ఇంతకు ముందొకసారి జ్యోతిలో మ్యూజిక్ కాలమ్స్‌లో రంగారావుగారు ఏదో సందర్భంలో 'బాజీ'లో గీతాదత్ పాటలు లేవనడం. దానికి శ్రీ ఆర్. ఎం. చల్లాగారు, "వున్నాయి కావాలంటే, నా చేపులో వున్నాయి వినిపిస్తాను" అనడం జరిగింది. అదే బాజీలో గీతాదత్‌ని పొగుడుతూ (జనవరి సంచికలో) రంగారావుగారు వ్రాయడం జరిగింది. (పెద్దవాళ్ళు ఆ విధముగా 'కమిట్' అవడం ఎందుకు?)

తర్వాత,

మధుబాల గురించి వ్రాస్తూ, "మధుబాల. కిషోర్‌కుమార్‌లు కలిసి నటించిన చిత్రాలలో" "చలికానామ్‌గాడీ"ని "మెన్షన్" చేయకపోవడం కాకుండా "హౌరాబ్రిడ్జి" ని "మెన్షన్" చేయడం ఎంత అందంగా వుంటుంది? ఇక మీదటనైనా రంగారావుగారు ఇటువంటి బ్లండర్స్ కమిట్ చేయడం మాని వేస్తారనుకుంటా!

—అందే యస్, ప్రసాద్
వాల్తేరు

"ముందొకసారి యేదో సందర్భంలో" జ్యోతిలోగాని మరెచ్చటాగాని "బాజీలో గీతాదత్ పాటలులేవని నేననలేదు. చల్లాగారికి నాకూ ఆ విషయంగా జరిగిన వాదం వారు నను ఉదహరించడంవలన జరిగింది. మరొకమారు నేను వ్రాసినది చదివితే ఆ "యేదో" భ్రమతొలగుతుంది,

"హౌరాబ్రిడ్జి"లో కిషోర్‌కుమార్ నటించాడనటం పొరపాటే. "చల్తీకానామ్‌గాడీ" ఉత్తమ చిత్రంగా ముందే ఉదహరించాను. గనుక మళ్ళ జోడల సందర్భంలో పేర్కొనలేదు.

ఏ విధంగా "కమిటీ" కాకుండా గోడమీది పిల్లిలా వ్రాయటం పెద్ద తరహా అని ఉద్దేశమైతే అది నా ఉద్దేశ్యంలో బ్లండర్.

— వి. ఎ. కె. రంగారావు

జ్యోతిలో శ్రీ వి. ఎ. కె. రంగారావుగారు "లవకుశ", "మూగమనసులు" చిత్రములలోని పాటలమీద వెలువరించిన అభిప్రాయము చదివి ఇది వ్రాస్తున్నాను.

"లవకుశ"లోని" శ్రీరాముని చరితమునూ" అనుపాటను తక్కువచేస్తూ అది "మదరిండియా"లోని "దునియామె హం ఆయీ హైతో జీనాహి పడేగా" అనుపాటకు "అచ్చు" అని వారు వ్రాశారు.

ఆ పాటలు రెంటినీ నేను స్వర



ఎక్కువ
సువాసన
ఎక్కువ
మెత్తదనము
CINTHOL
మెత్తనిది, పూవువలె తాజాయైనది,
సువాసనగలది
సాటిలేని క్రిమి సంహారి జి-11 గల
సింథాల్ టాయిలెట్ పౌడరు చాల సేపు నిలిచే
సువాసన మరియు పట్టువంటి మెత్తదనముతో
మీ చర్మమునకు అంటుకొని ఉండి,
మీకు రోజంతా రక్షణ కలిగిస్తుంది.
జి-11 గల
సింథాల్ మీకు
రక్షణ యిచ్చినట్లు
వేరే ఏ
పౌడరూ
యివ్వలేదు.
INTERPUB/GP 17A TEL

శీత్యా "ఎనలైజ్" చేస్తే- ఒక్క-వన్నెంమన్నర శాతం మాత్రమే. అదీ వల్ల్"లో- ఉన్నట్లు విశదమైనది. యీ మాత్రం పట్టుకుని- వారు అదీ యిదీ అచ్చు గుద్దినట్లున్నవి అనటం ఎంత న్యాయం ?

రికార్డుల విషయంలో యాజ్ ఫార్ యాజ్ ఐనో- వారు అధారిటీ కావచ్చు కాని కొద్దిపాటి సంగీత జ్ఞానంతో ఇటువంటి నిర్హేతుకములైన విమర్శలకు పూనుకొనటం చాలా బాధాకరముగా ఉన్నది.

— "వాణీదాసు"

"జ్యోతి" ఎడిటర్ గార్కి,

ఈమధ్య మీ పత్రికలో వి. ఎ. కె. రంగారావుగారి "చైత్రమాసం" వ్యాసం దానిమీద కొంతమంది పాఠకులు మా ప్రసంచికలో వ్రాసిన వ్యాసాలు చూచిన తర్వాత యీ వుత్తరం రాయాలనుకున్నాను. రంగారావుగారు రాసినట్టు "లవకుశ"లో "శ్రీరాముని చరితమును" అనుపాట "మదరిండియా"లో పాటతోనూ, "వూరకే కన్నీరునింప" అను పాట "తలుపుతీయునంతలోన" అనుపాటతోనూ సంబంధం కలిగియున్నాయి. కానీ ఈ పాటలకన్నా "పూజాఫలం"లో "పగలే వెన్నెల" అను పాట "నవరంగ్"లోని ఆధా హై చంద్రమా" అను పాటతోనూ, "మదనా మనసా మెరా" అనునది "ఒపేరాహౌస్"లోని "బెలుమా...." అనుపాటతోనూ, "బొబ్బిలియుద్ధం" లోని "శ్రీకర కరుణాలవాల" అనునది "జానేదహోం" (సినిమా పేరు గుర్తులేదు కాపీ, అది రవి, రవి కాంబినేషను ఈ పాటికి మీకు గుర్తు వచ్చి వుండాలి. "అంతస్తులు"లోని వినరా విన్నన్నా"షికారీలోని తుంకో పియా దిల్ దియా" అనుపాటతోనూ ఎక్కువ సన్నిహిత సంబంధము కలిగియున్నవి. కొన్నిహిందీపాటలకూ తెలుగు పాటలకు సంబంధం కవిపిస్తుంది. ఉదా : "మేరాసాయా"లోని లతా పాడిన చరణం "బావా మరదళ్ళు"లోని "నీలి మేఘాలలో"ని చరణంతో కలుస్తుంది. ఇలా వుదాహరణాలు యివ్వాలంటే చాలా యివ్వవచ్చు. పై వుదాహరణలపై రంగారావుగారిఅభిప్రాయం ఏమిటో ?

ఇక తెలుగుతనంవున్న పాటలుగల సినిమా గురించి రాసినపుడు, "మల్లీశ్వరి"ని, "సీతారామ కల్యాణం"ని ఎలా వదిలివేశారో తెలియటంలేదు. "మల్లీశ్వరి"పాటలలో తెలుగుతనం ఎలా కొరవడిందో రంగారావుగారు తెలియవర్చవలెను. ఇక "సీతారామ కల్యాణం" పాటలు అన్నీ శాస్త్రీయ రాగాలలో వున్నాయి కానీ "మాయాబజారు"లో వున్నట్లు పాశ్చాత్య ధోరణులు కనిపించవు. ఏమైనా, ఘంటసాల, "మాయాబజారు"లో "లాహిరి లాహిరి" "భళి భళి, దేవా" పాటలలో వినిపించిన వ్యాద్యగోష్ఠి మెచ్చదగి


నది. పోతే "ఉయ్యాలా- జంపాలాలో పెండ్యాల మంచి తెలుగు సంగీతం వినిపించారు. (కాపీ పాటలు తీసేస్తే) ముఖ్యంగా "కొండగాలి తిరిగింది"లో తెలుగుతనం లోపించిందంటారా? మర్చిపోయా, "మాయా బజార్"లోని "విన్నావా యశోదమ్మా" అనుపాట ఎ. ఐ. ఆర్. వాళ్ళ ఆర్కెస్ట్రా (పన్నాలాల్ ఘోషది కావచ్చు) "జయదేవ"లోని "నీ మధు మురళీ గాన లీల" ఎ. ఐ. ఆర్ వివిధ భారతిలో వచ్చు పాటకు (ఈ మధ్యే విన్నాను. ఎవరు పాడిందో సమంగా గుర్తులేదు మక్కీకి మక్కీ కాపీ (దేనికి ఏది కాపీయో మీకు తెలిస్తే చెప్పగలరు. అన్నట్టు "నర్తనశాల" లోని "చెలియా విహరింపవే" లాంటి పాట గూడా వివిధభారతిలో విన్నాను.

"మూగనోము"లో రెండు కాపీ పాటలున్నాయి "మూగనోము" తమిళ చిత్రంలో గూడా ఎం. ఎస్. విశ్వనాధన్‌గారు కాపీ సంగీతం విని పించారో? లేక తెలుగు సినిమాయే గదా అని గోవర్ధనం ఆ పాటలను కాపీ కొట్టారో ఇవేగాక "అలా వుంటే ఎలా" అనే పాట లాంటిది తమిళంలో సుశీల విశ్వనాధన్ ఆధ్వర్యంలో పాడి నది (అది "నెంజిలకుడియిరుక్కుం" లోదో "పుట్టికరైవాయిష"లోదో కావచ్చు. ఈ రెంటిలో ఏదైనా మూగనోము" కు మూలమా?) లేక విశ్వనాధన్‌గారి ఇంకో చిత్రంలో పాటను "మూగనోములో పెట్టేశారో? ఎందుకంటే "మేజర్ చంద్రకాంత్" లోని "ఆయిరం ముద్దప్పా" పాటను "వేదా"గారు "అనేకళ్ళు"లో పెట్టేశారు ఈ మధ్య "అదృష్ట వంతులు", సినిమా చూశాను. నిజం చెప్పాలంటే "ముద్దంటే చేదా" అనే పాట నచ్చింది. పాట రచన, వరస, "ము ము ము" అనే టప్పుడు సౌండు రికార్డింగ్ బాగున్నాయి. మిగతా పాటలు తీసుకొంటే "పడినముద్ర చెరిగిపోదురోయి" అన్నది "తోడి కోడళ్ళు"లోని "టౌనుపక్క కెళ్ళద్దురా డింగరీ" లాగా (స్లయిట్‌గా) వున్నది. "నేను మారానంటే నమ్మరే" అనే దానిలో చరణం పాడినట్టు లేదు చదివి నటుంది "అయ్యయో బ్రహ్మయ్య" మామూలుగా వుండాల్సిన స్టయిలులో వుంది "చింతచెట్టు చిగురు చూడు" పాతవరసే "మొక్కజొన్న తోటలో", సానంవారి వరసతో చూస్తే ఏం బాగ లేదు. మామూలుగా చూసినా మరి నచ్చలేదు. మిగిలిన నాట్య నాయకుల డ్యూయెటుగూడా మాములుగా వున్నది.

ఇట్లు,
ఎం. లీలానంద్

"లవకుశ" లో సంగీతం "దీపావళి లో సంగీతానికి తీసికట్టని నా నిశ్చితాభిప్రాయం అంతేగాని "లవ కుశ"లో సంగీతం వినరానిదీ విన లేనిదీ అని కాదు. "మల్లేశ్వరి" గణన లోకి రాకపోవటానికి కారణం? అది పౌరాణికం, సాంఘికం, కాకపోవటం వల్లనే కాపీపాటలవిషయంలప్రస్తుతం.

— వి. ఎ. కె. రంగారావు



చిలకచెప్పినకథలు

పార్వతీ పరమేశ్వరులు భూలోకమునందలి వింతలను చూచుచు విహారము చేయుచుండగా ఒక చిన్నవాడు ఒంటి కాలిమీద నిలబడి ఘోరమైన తపస్సుచేయు దృశ్యము ఒక కీకారణ్యములో కనపడగా పార్వతీదేవి "నాథా ఏమి ఈ వింత" అనిఅడిగెను. శివుడు "డౌటు"లో పడెను.

అప్పుడు ఆ పార్వతీ పరమేశ్వరులు ఆకాశ మార్గము నుండి భూమిపై కవతరించి ఆ చిన్నవానిని సమీపించి -

"నాయనా ఏమికోరి ఇట్లు ఘోర తపస్సు చేస్తున్నావు?" అని ప్రేమగా చక్కగా అడిగిరి

అంతట ఆ చిన్నవాడు -

"మీరేమైనా నాగేశ్వర్రావా - ఎన్టీ రామారావా, జగ్గయ్యా - కాంతారావా, కృష్ణా-హరనాథా- రాజబాబా-పద్మనాభమా, యస్వీరంగారావా- గుమ్మడా, జమునా- సావిత్రా, కాంచనా- విజయనిర్మలా- జయలలితా- విజయలలితా, గిరిజా, చంద్రకళా, సూర్యకాంతమా - హేమలతా.

మీరేమైనా, ఆర్చేవారా - తీర్చేవారా? మీ దారిన మీరు పొండు" అని పలికెను.

"ఆర్చేవారము మేమే - తీర్చే వారము మేమే అని పలికి పార్వతీ పరమేశ్వరులు" "నీకేం కావాలో కోరుకో" అని ఆచిన్నవానిని అడిగిరి.

◆ ◆ ◆

మీకు సినిమా తీయదల్చుకోక పోయినా తెలుసుకో దల్చుకుంటే సినీజీవిత వ్యంగ్య వైభవాన్ని స్ఫురింపచేసే 'చిలకచెప్పినకథలు' చదవండి!

పురాణం సుబ్రహ్మణ్యశర్మ చెప్పిన శ్రీ సామర్థ్యమను సినీ శుక సప్తతి కథలు త్వరలో జ్యోతి సచిత్రమాస పత్రికలో ధారావాహికంగా ప్రచురిస్తామని తెలియజేయటానికి సంతోషిస్తున్నాము.

ఎడిటర్.

సమాహారం....

ఒకానొక ప్రభువు మరో యువ ప్రభువూను,
వాళ్ళ చుట్టూతా రాజకీయ వలయం
వాళ్ళకి మాత్రం అది మనోహర విలయం
కథ రాస్తున్న వాడు కథ పేరేమి
కాయాలో తెలీక అంటున్నాను - చిత్తగించండి.

'రాక్షసీ, నీ పేరు
రాజకీయమా? వర్ధిల్లు!'

దైవం (వున్నాడు-వుంటాడు) అనుకూలిస్తే
వచ్చే సంచిక నుంచి మీ కీ కథ చెబుతాను

సెలవామరి

భవదీయుడు

—ఆదివిష్ణు

కాపాకలంలో మచ్చుకో పిల చంద్రిక....

ప్రభుత్వాన్ని గుండేసి కాల్చండి' అని అంటున్న మనిషి
ఇంకా అంటూనే వున్నాడంటే కా' అం ప్రభుత్వం దగ్గర
గుళ్లు లేవనేగా? ఆ గుళ్ళే ప్రభుత్వం దగ్గర వుంటే వుంటే-
ఇంకా అనడ మెక్కడ? అది వినడ మెక్కడ మహాప్రభో!

—ఆదివిష్ణు

సుబ్బారావు అప్పటికి బెరుకుతోనే ఆఫర్ చేసిన సిగరెట్ తీసుకున్నాడు. పాపం పర్మిషన్ కోసం విజయ వైపు చూచినప్పుడు విజయ ధ్యాస యిటు లేక పోవడంతో తీసుకోక తప్పలేదు. ముందు "నో థాంక్స్"తో సరిపుచ్చుదామంటే కుదరలేదు. సిగరెట్ త్రాగే వాళ్ళతో ఇదో బాధ. వాళ్ళు త్రాగటం గాక అవతల త్రాగుతుంటే, ముఖ్యంగా అలవాటులేని వాళ్ళు, త్రాగుతుంటే చూద్దామని సరదా పడతారు. "ఫరవా లేదమ్మా బాబ్జీ..కంపెనీ కోసం ఒక సిగరెట్ కాలిస్తే మీఆవిడ ఏమందుగాని త్రాగమని రంజితం ఊం బలవంతం చేస్తుంటే, జిహ్వా చాపల్యం చంపుకోలేక తీసుకున్నాడు. సుబ్బారావుకు సిగరెట్లు అలవాటులేదని కాదు. ఉండేది. పూర్వాశ్రమంలో "ఆడపిల్లకోసం ఏదయినా త్యాగం చెయ్యొచ్చు" అని చెప్పినవాడు "సిగరెట్లు" తప్ప అని చెప్పటం మరిచిపోవటం వలన సుబ్బారావు ఈనాడు సిగరెట్ల కోసం మొఖంవాచి పోయాడు సుబ్బారావు. విజయను చేసుకున్నందుకు సిగరెట్లు కాల్చేవాళ్ళని ఎవరిని చూసినా తనస్వయంకృతాపరాధానికి ఒక నిమిషం మౌనం పాటిస్తూ లిని నిగ్రహించుకుంటుంటాడు.

ఆ క్రితంరోజు "విజయా. విజయా! రేపు రంజితం వాళ్ళింట్లో పార్టీకి వెళ్ళాలి. నేను సిగరెట్లు తీసుకోనులే!" ఫోంచేసాక నాలుగు స్ట్రాంగ్ పిప్పరమెంట్లు నోట్లో వేసుకుంటూ అన్నాడు సుబ్బారావు.

విజయ పెదిమల చివర చిన్న నవ్వు తిరిగింది. ఆ తరువాత వంటింటి వైపు తిరిగింది. (నవ్వుకాదు విజయని మనవి) మరురోజు సాయంత్రం సుబ్బారావు స్కూటర్ విజయ సహితం రంజితం వాళ్ళింటి వైపు తిరిగింది.

ఇంట్లో తనను చూడగనే "ఒరేయ్ సుబ్బిగా! నీ పెళ్ళి చూడందే యీ ముసలి ప్రాణం పోదురా! త్వరగా ఒహింటి వాడివిగారా!" అని లేని ఓపిక తెచ్చుకుని పోరే నాయనమ్మ పోరు పడలేక పెళ్ళిచూపుల ఉద్యమం ప్రారంభించాడు. చూసి. చూసి ఇంకా చూసి "ఇంక నే చూడను ..చూడలేను. నేను పెళ్ళి చేసుకోను. ఈ ఆంధ్రదేశంలో నాకు తగ్గ అమ్మాయే లేదని" తన అభిప్రాయం నాయనమ్మ ముందు ప్రకాశంగా వెలిబుచ్చే సమయంలో ఎప్పుడో పట్టుకున్న వేలు

మేడ్ ఫర్ ఈచ్ అదర్

(2)

విడిచేసిన మేనమామ అవధానిగారు ఉండటం తటస్థించింది.

వచ్చే అవధాని ఒక్కరూ రాకుండా తన వెంట ఒకమ్మాయి... ఒకందమయిన అమ్మాయి ఫోటో కూడా తెచ్చారు. అది చూసి అంతకు ముందు అలవాటు ప్రకారం పెదిమ విరిచేసుకొని, తన గదిలోకి వెళ్ళి అప్పటిదాకా భద్రంగా ఫొటో ఫ్రేములోవున్న దేవుడి బొమ్మ తీసేసి ఆ పూబంతి ఫోటో పెట్టేదాక సిగిరెట్టు వెలిగించలేదు. ఎదురుగా కుర్చీలో కూర్చుని సిగిరెట్ పొగలోంచి ఆ అమ్మాయి ఫోటోకేసి బడుతున్న సిగిరెట్ పెట్టె తీయబోయి ఎదురుగా మేనమామ ఉన్నాడని గుర్తొచ్చి ఆ ప్రయత్నం మానుకుంటూ ఎదురుగా మరో సోఫాలో కూర్చున్న ఆ అమ్మాయి వైపు చూడటం, ఆ చిన్నదాని కళ్ళలోని "చురుకు" చరుక్కుమని తగలటానికి ఎక్కువసేపు పట్టలేదు.

"అమ్మాయిని ప్రశ్నలడుగుతావా ఏమయినా?" అని కాబోయే మామగారయిన మూర్తిగారి మాటలకు ఈ లోకంలోకి వచ్చిన సుబ్బారావు "ఏమీ

'మజుందార్'

చూచినప్పటినుంచి సుబ్బారావుకు దిగులు పట్టుకుంది. ఆ ఎలాగునైనా వదిలిస్తుందో లేదోనని. పెళ్ళి చూపుల నాడు మొదటిసారిగా చూచినప్పుడు ఆ దిగులు మరీ ఎక్కువయింది. ఎత్తుగా అందంగా యించక్క ధర్మేంధర్‌లా వున్న సుబ్బారావుకు కూడా "కాకి ముక్కుకు దొండపండు" లాటి సామెతలు అప్పుడే గుర్తు రాసాగాయి.

ఆ సజీవ ప్రపంచాన్ని చూస్తూనే తిన్న "షాక్" నుంచి తేరుకోవటానికి "సైట్" ప్యాంటులోంచి పైకి కన లేవన్నట్టు" తల అడ్డంగా ఊపాడు. అసలు సుబ్బారావు మనసూ మెదడూ పనిచేయటం మానేసి చాలా సేపయింది. అలా ఎంతసేపు తల ఊపుతుండేవాడో గాని అవధానిగారు "నీపేరేమిటమ్మా" అనటంతో ఉలిక్కిపడి తల ఊపడం మాని చెవులు రిక్కించాడు.

ఆ అమ్మాయి పేరు "సయిరాబానో" "పెటాఫయా" నో అయి వుంటుందని సుబ్బారావు మొదటినుంచి అనుమానిస్తున్నాడు. కాని ఆ అమ్మాయి మెల్లగా వీణ మీటినట్లు సన్నగా సిగి



రెట్ పెదిమల మధ్య పెట్టుకున్నంత మెత్తగా "జయ" అంది.

అబద్ధం" సుబ్బారావు అనబోయి వూరుకున్నాడు.

"ఏం చదివారు ?"

విజయను చూడటంలోనే ధారీగా నిమగ్నుడయిన సుబ్బారావు ఆ ప్రశ్న ఎవరు ఎవరిని వేసారో తెలియక గభుక్కున "యమ్మేస్సీ" అనేశాడు. తన మాట పూర్తి కాకుండానే విజయ కూడ "బి. ఏ, నండీ!" అనటంతో తనకిప్పుడు యికిలించే తప్ప మరో

మార్గం లేదని నన్నగా ఆ తరువాత అవధానిగారి ఆ స రా తో పెద్దగా హ్హా హ్హా హ్హా .. అన్నాడు.

"ఇంకేమంటార అడగవలసింది వుందా ?"

సుబ్బారావు తల అడ్డంగా .. ఊహూఁ ఊపే ప్రయత్నం విజయ నోటినుంచి "వుంది" అని వచ్చిన మాటతో కుంటు పడ్డది.

విజయ ఆ మాట అనగానే సుబ్బారావు గుమ్మం వైపు. తరువాత రేడియో వైపు ఆ తరువాత గదిలో వాళ్ళవైపు చూసి ఆ మాట అన్న దెవరోగాదు అచ్చంగా విజయేనని తట్టటంలో గత్యంతరం లేక నంబర పడిపోయాడు.

"వారితో ఒక్క అయిదు నిము షాలు విడిగా మాట్లాడాలి" అంది తండ్రి వైపు చూస్తూ. ఆ తండ్రి అవధానిగారి వైపు, అవధానిగారు ఆ తండ్రి వైపు, ఇద్దరు కలిసి సుబ్బారావు వైపు చివరకి సుబ్బారావును గూడ కలుపుకొని విజయవైపు చూసారు.

"ఏమిటమ్మా అభ్యంతరమా ?"

"ఎవరికి ? నాకా ! అభ్యంతరమా. నాకా . ఎందుకు ? నాకెందుకు అభ్యంతరం ? భలేవారే .. ఇందులో అభ్యంతరానికేముంది ? దానికే ముంది . హ్హా హ్హా హ్హా భలేవారుమీరు. అనలభ్యంతరం ..."

తన రికార్డు ఆపి చూసేసరికి గదిలో తనూ విజయా తప్ప మరెవరూ లేరని గుర్తొచ్చింది.

"సుబ్బారావుగారూ ! నేను మీ కు నచ్చానా ?"

ఇలా ఏ కథలోనో చదవడం తప్పితే నిజ జీవితంతో తటస్థపడు తుందని తోచని సుబ్బారావు వెంటనే జవాబివ్వటానికి ఏం తోచలేదు.

"మీకేమిష్టం ?" విజయ ప్రశ్నిం చింది, నన్నగా నవ్వుతూ.

"ఇడ్లీ .... బంగాళాదుంపకూర .... సయిరాబాను సినిమాలు .... డినయిస్ రాబిన్స్ నవలలూ మరేమో...మరేమో .సిగరె ..." మాట పూర్తి చేయ కుండానే అంతవరకు సిగరెట్ వెలి గించి అప్పటికే గంటయిందని గుర్తొ చ్చి గబుక్కున జేబులోంచి "విల్స్" ప్యాకెట్టు తీసి సిగరెట్ పెదాలమధ్య యిరికించి వెలిగించుకునే ముందు "మీ కభ్యంతరం లేకపోతే . " అన్నాడు తనకూ బోలెడు "మానర్స్" తెలునని విజయకు తెలియాలని.

"ఉంది ." తడుముకోని వచ్చిన జవాబుకు ఏం అనాలో తోచక "మీది భలే సెన్సాఫ్ హ్యూమరండీ ?" అన్నాడు.

"కాదు నిజంగానే నాకు సిగరె ట్లంటే అసహ్యం ?" అంది సీరి యస్‌గా. సుబ్బారావుకు మౌనమే శరణ్యమయింది.

"రోజుకు మీరెన్ని కాలుస్తారు ?"

"నాలుగో, అయిదో ?"

"సిగరెట్లేనా ?"

"కాదు పెట్టెలు"

"ఆఁ మీకో విషయం చెబుదామనే మీతో మాట్లాడాలని అన్నాను. మీకీ అలవాటుందని యిందాకే అనుమానించాను. మీకు తెలిసేవుంటుంది ?... టీబీ ..కేన్సర్ లాంటి జబ్బులు సిగరెట్లు త్రాగటంవలనే వస్తాయని తెలీదూ?.."

"అవుననుకోండి. కాని ఎన్నాళ్ళ నుంచో వున్న అలవాటుగదా ?"

"ట్రై చేస్తే పోదంటారా ?"

"పోదు" అనదాయి మానేశాడు.

"ఇంతకీ సిగరెట్లలో ఏం వుంటుందని అంత యిష్టం ?"

"పొగాకు" అనలేదుగాని సుబ్బారావు వుద్దేశంలో మరేదో మధురమైన వస్తువుతో కలిసి పొగాకుంటుందని దృఢవిశ్వాసం.

"అన్ని ప్రశ్నలూ నేనే అడుగుతున్నాను. మీరేమి అడగటంలేదు నాకిష్టమయిన వేమిటో అడగనేలేదు ముఖ్యంగా !" అంది విజయ.

"మరేనండి" అన్నాడు అవేమిటో చెప్పమనే ధోరణిలో.

"నాకు మీకిష్టమయినవన్నీ ఇష్టమే ? సిగరెట్లు తప్ప . అవంటే నాకు ఎలర్జీ"

"అలాగా ? అవునులెండి....మన వైపు ఆడపిల్లలు తాగటం అంత బాగోదుకూడా" అన్నాడు విట్టీ ధోరణిలో. జోకు పేలకయి కూర్చో; పోవటం సుబ్బారావు అదృష్టం. ఒక నిముషం అయ్యాక విజయ అంది మళ్ళీ.

"మీరు నాకు నచ్చారు నేను కూడ మీకు నచ్చానుగదూ ?"

సుబ్బారావు తలూపాడు.

"అయితే సిగరెట్లు తాగనని మాటయిస్తేనే మన పెళ్ళవుతుంది. ఏం మాటివ్వగలరా?" అంది చేయిముందుకు చాపుతూ.

అంత అందంగా మెత్తగా వున్న ఆ అరచేతిలో వెంటనే చేయి వేయాలన్న కోరిక బలవంతంగా చంపుకున్నాడు.

"చూడండి మీలా .. యింత చిన్న విషయానికి అప్సెట్" అన్నాడు నానుస్తూ పట్టు వీడని విక్రమార్కుడిలా.

"ఇందులో బలవంతం ఏంలేదండీ. మీ కిష్టం లేకపోతే ...." సోఫాలోంచి లేవబోతూ అంది విజయ.

"ఆఁ....ఆఁ....లేవకండి—ప్లీజ్" అన్నాడు గాబరాగా ఏదో కొంప మునిగి పోతున్నట్లు.

సుబ్బారావు కళ్ళముందు తెలుగు సినిమాల్లోలా మరో ఇద్దరు సుబ్బారావులు ప్రత్యక్షమయ్యారు.

"వద్దు సుబ్బారావు....ఒకమ్మాయి కోసం ...ఆఫ్టరాల్ ఒకమ్మాయికోసం సిగరెట్....నీ ప్రియమయిన .... సిగ

రెట్ త్యాగం చేస్తావా ?" వద్దు అంది ఒక సుబ్బారావు.

"ముద్దబంతిలాటి ఆడపిల్ల కోసం అప్త్రాల్ సిగరెట్ త్యాగం చేయ లేవా ? ఆలోచించుకో ఏది ముఖ్యమో ?" అంది రెండో సుబ్బారావు.

" సిగరెట్ కోసం .... ఎంత దానా యింత త్యాగమా ? చేతులు కాలాక లాభం లేదు " హెచ్చరించింది మొ. సు.

"అందమైన ఆడపిల్ల నీ జట్టు నుంటానంటే సిగరెట్టేమిటి సుబ్బారావ్ , ప్రాణాలే ఇచ్చేయొచ్చునే!" అంది రెం. సు.

"నీకు మతిమరుపా ? లేక అసలు లేదా ?"స్మోకింగ్ సుబ్బారావ్ స్టయిల్" స్థాపించావే ? అది తాగితే ఎంత చురుకుదనం ? ఎంత ఉషారు? ఎవరికో అయిష్టమని నీ యిష్టానికి నీళ్ళొదులు తుంటావా ? వద్దు .." అంది మొ.సు.

"చూసు సుబ్బారావ్ ? జీవితం నూరేళ్ళపంటట. మొరార్జీలు దేశంలో ఒక్కరేగాదు, చాలామంది వున్నారు. సిగరెట్లలాటి వస్తువుల మీద టాక్సులు ఎక్కువవుతాయేగాని తగ్గవు. పైగా విజయ చెప్పినట్లు రోగాలుకూడ రావొచ్చు. ఏదు మల్లెపూల బరువయిన పడుచు "నీవు నాకు నచ్చావ్" అని చెప్పిన సిగరెట్లకోసం యిదవుతున్నా వంటే . వివేకాన్ని కోల్పోవు. ఊఁ ..ధైర్యంగా చేతిలో చేయి వేసెయ్. తొందరగా.... ఊఁ.." రెం.సు. మాటలు కాకుండనే మొ.సు. రెం. సు.లో కలిసిరెండుకలిసి అసలు సుబ్బారావులో కలిసి పోవటమేమిటి- సుబ్బారావు చేయి గబుక్కున వీలయినంతఆవేశంగా విజయ అరచేతిమీద పడటమేమిటి-అన్నీ సెకన్లమీద జరిగి పోయాయి. అదే "ప్రామిస్" పెళ్ళయ్యాక కూడ పిరియాడికల్‌గా రెన్యూవల్ చేయటం జరిగాయి.

సుబ్బారావు సిగరెట్లు మానినప్పటి నుంచి మనిషి ఎంతో మారిపోయాడు. విజయ సలహా ప్రకారం స్ట్రాంగ్ పిప్పరమెంట్లు అలవాటు చేసుకున్నాడు. కాని "సిగరెట్లు తాగిన నోటికి స్ట్రాంగ్ పిప్పరమెంట్లు సాటా ?" అన్న సామెతలోలా... నరకం ఫీలయాడు. ఉషారు చచ్చి పోయింది. ఏదో పోగొట్టుకున్న వాడిలా అయిపోయిన సుబ్బారావును చూసిన విజయ గుండె ముందు జాలి పడటం ప్రారంభించి, పరిమిలా గట్టి పడటం ప్రారంభించింది. సిగరెట్లను ఎంత దూరంగా వుంచాడో అది మన సుకు అంత దగ్గరయాయి. వచ్చే కల లన్నీ సిగరెట్లు త్రాగుతున్నట్లే వచ్చేవి. సిగరెట్ త్రాగాలనే కోరిక కాల్చి వేస్తున్నది. అందుకే

రంజితం ఆఫర్ చేయగనే కొంత బెట్టుచేసినా, విజయ ప్లస్ తన ప్రామిస్ కళ్ళముందు మెదిలినా, జిహ్వా

బావల్యం చంపుకోలేక....ఆ సిగరెట్ వెలిగించి అలల్లా పొగవదులుతూ విజయ వైపు చూసాడు. ఎవరితోనో మాట్లాడుతున్న విజయ కళ్ళు కూడ సుబ్బారావువైపు తిరగటం .... విజయ కళ్ళు ఎర్రబడటం ... సుబ్బారావు మనసు చల్లబడటం జరిగాయి. గబుక్కున సిగరెట్ తీసి ఆష్ట్రేలో పడేద్దామనుకున్నా. అతాదాన్యం లోంచి బయట పడటం ఇష్టంలేక "అయ్ డోంట్ కేర్" లా నిల్చొని తాగాడు. విజయ కోపంగా చూసినా పెదాల చిర అంటీ అంటనట్టు పుంపికూడా.. చిక్కని చక్కని పొగ వదులుతూ . చాలా స్టయిలిష్‌గా సిగరెట్ తాగుతున్న తన ప్రియ వల్లభుని మనసులో అభినందించకుండా వుండలేకపోయింది. బాగా ? ఈ పనిలో ఇంత చాతుర్యం వుందన్నమాట ? అని అనుకుంటుండగా పోయిన పెన్నిధేదో దొరికనట్లు రేపటి నుంచి గ్యారంటీగా దొరకని వస్తువేదో లభ్యమైనట్లు సిగరెట్‌మీద సిగరెట్ తగలేస్తున్నాడు సుబ్బారావు.

దాని "ఎఫెక్టు" వెంటనే కనపడ్డది. విజయ - సుబ్బారావులు కలసిరానట్లు ఎవరి దోవన వాళ్ళు వెళ్ళిపోయారు. సుబ్బారావును స్కూటర్ వెనుకసీటు వెక్కించింది. పైన ఘటన మొదలు ఇద్దరూ మాటలు తగ్గించారు. అసలు మాట్లాడితే..మాట్లాడుకోవటం మానేశారు. ఎదురుపడితే శత్రువుల్లాగా చూసుకోవటం ... ప్రక్కకు తిరిగిపోవటం ...కలసి భోంచేయకపోవటం వగైరాలన్నీ జరుగుతున్నాయి.

అప్పటికీసుబ్బారావు అహం చంపుకొని ఒకరోజు సాయంత్రం వేళ "పిప్పర్‌మెంట్లు నిండుకున్నాయి లాగుంది!" అని పలకరించాడు. విజయ మారుమాట్లాడకుండా డ్రాయర్ సొరుగుతెరచి "విల్స్" పెట్టె సుబ్బారావు చేతిలో పెట్టి గదిలోకి వెళ్ళిపోయింది. సుబ్బారావు ఆఫీసునుంచి తేరుకోకముందే విజయ సూటు కేసు చేతో పట్టుకుని బయటకు వచ్చింది. "ఇంటి తాళంచెవులు పై సొరుగులో వున్నాయి. మీకు కావలసిన సిగరెట్ పెట్టెలు కూడా క్రింద సొరుగులో వున్నాయి...మనస్ఫూర్తిగా సిగరెట్లు మానేసినరోజే ." మాట పూర్తిచేయకుండా . అప్పగింతలులా చెప్పిబయటకు కదలటం . ఆ కదలటం కదలటం .... గుంటూరులో "బస్"దిగి బ్రాడీపేటలో తమింటికి వెళ్ళేదాకా ఆగలేదు.

•

తమ యింట్లో కూర్చుని సుబ్బారావు చేత సిగరెట్లు ఎలా మాన్పించాలా అని ఆలోచిస్తున్న సమయానికి .... సరిగ్గా సుబ్బారావు హైదరాబాదులో రంజితంతోసహా అతని డిస్పెన్సింగ్ రూంలో కూర్చుని సిగరెట్లు విజయ, విజయ సిగరెట్ల గురించే ఆలోచిస్తున్నాడు.

ఒకానొక సాయంత్రం వేళదగ్గరిలో వెన్నగుడికి వెళ్ళి సుబ్బారావును విడిచి వుండలేని విజయ "ఓ దేవుడా! నా సుబ్బారావుచేత సిగరెట్లు మాన్పించి నా దగ్గరకు పంపవూ!" అని ప్రార్థించి యింటి కొచ్చేసరికి యింటిలో వాతావరణం అంతా బరువుగా కనపడ్డది. ఎవరి ముఖంలోను కళలేదు.

"తొందరగా గుడ్డలు సర్దుకోమ్మా!" అన్నారు విజయవాళ్ళ నాన్నగారు. ఎందుకో అర్థంకాక పోయినా సూటుకేసులో గుడ్డలు సర్దాని" అన్నయ్య వెళ్ళి చూపులురా?" అంది సూటుకేసు రిక్షాలో పెడుతూ. ఎవరూ మాట్లాడలేదు. అందరి ముఖాల్లోనూ విచారం తొంగిచూస్తున్నది.

"నాయనమ్మ బాగుందా?" అడిగింది స్టేషన్ లో. సమాధానంగా విజయ చేతిలో ఓ గులాబి రంగు కాగితం పెట్టారు మూర్తిగారు.

"ఏం బాధపడకమ్మా! దేవుడు చల్లగా చూస్తాడు!" అంటున్న మూర్తిగారివైపుకి అర్థంకానట్లు చూసింది విజయ.

•

గాంధీ హాస్పిటల్లో "ఆర్థోపెడిక్" వార్డులో స్పెషల్ రూంలో ఒంటనిండా బాండేజీ కట్లతో కనపడ్డ సుబ్బారావును చూసాక విజయకు దుఃఖం ఆగింది కాదు. "ఏమండీ!" అంటూ సుబ్బారావుమీద పడబోయి తమాయించుకుంది. సుబ్బారావు రంజితం యిచ్చిన ఇంజక్షన్‌కు లేస్తూ "సినిమాటిక్‌గా" నేనెక్కడున్నాను?" అనలేదుగాని "వచ్చావా విజయా!" అన్నాడు నీరసంగా.

"మీ విజయేనండి! వచ్చానండీ!" అంది కళ్ళు తుడుచుకుంటూ.

"నేను సిగరెట్లు త్రాగటంలేదు విజయా! నిజంగా త్రాగటం లేదు. నన్ను నమ్మవూ!" అంటున్న సుబ్బారావుని చూస్తే గొంతులో గుండె అడ్డంపడి విజయ కళ్ళల్లోంచి నీళ్ళు జలజలా రాలాయి.

"చూడండి విజయగారూ! మరేం బాధపడకండి ... త్వరగానే కోలుకుంటాడు. అదృష్ట వశాత్తు పెద్ద దెబ్బలేం తగలేదు. ఆయనికి విశ్రాంతి చాలా అవసరం.. డిస్టర్బ్ చేయకండి. వాడు మాట్లాడిన వాదోహారకమయిన "కోమా స్టేట్" లో వున్నాడు" అన్నాడు రంజితం.... డాక్టర్ రంజితం.

డాక్టర్‌గారూ! అసలెలా?.... ఏమిటిలా ... ఎందుకిలా?" ఎలా అడగాలో తెలియక సతమవుతున్న మూర్తిగారిని చూస్తూ అన్నాడు రంజితం.

"మొన్నరాత్రి "రహత్"లో ఇంగ్లీష్ పిక్చరేదో చూసి వచ్చాం. నన్ను మా యింటి దగ్గర డ్రాప్ చేసి వెళ్ళటం తెలుసు. ఆ తరువాత హాస్పిటల్లోనే చూడటం యీ స్థితిలో .... లక్కీగా

పెద్ద దెబ్బలేం తగల్లేదు .... ప్రాక్చరయిన చేతులు త్వరగా నయమవుతాయి. ఏం వర్రీగాకండి. కాని"

"ఏమిటి డాక్టర్‌గారూ చెప్పండి.... కాని "

"కాని వాడు మానసికంగా ఏదో వర్రీ అవుతున్నాడని నా ఉద్దేశం. ఏదో అందీ అందని వస్తువుకోసం తాపత్రయపడుతున్నాడని నా ఉద్దేశ్యం. ఒక "సైకియాట్రిక్ స్పెషలిస్ట్" కూడా ఇదే అభిప్రాయం వెలిబుచ్చారు. ఏది కావాలంటే అది ఇస్తూ వాడి మనసు సంతోషంగా వుంచే ప్రయత్నం చేయండి. చాలా సీరియస్ విషయమిది. వాడిప్పటిదాక "మెంటల్ మార్బిడ్" పేషంట్ __ ఆల్ లక్...."

విజయ హైదరాబాదు వచ్చినాలుగు రోజులయింది. ఒక పక్కని సాయంకాలం .వేళ — పేషంట్ల తాలూకు బంధువులు వచ్చి వెళ్ళేవేళ — నర్సులు ఇంచక్కా "పాంట్రీ"లో కాస్తరెస్ట్ తీసుకునేవేళ .. రంజితం సుబ్బారావ్ స్పెషల్ రూంలోకి రాబోయి ఆగిపోయాడు. సుబ్బారావు శేషతల్పశాయిలా పడుకునివుంటే అతని నోట్లోని "విల్స్" దగ్గరకు చిరునగవుతో అగ్గిపుల్లను తీసుకువెళ్ళే దృశ్యం కలర్‌ఫుల్‌గా కంటికింపుగా కనపడి అది వెంటనే చెరిగిపోవటం ఇష్టంలేక ....

సుబ్బారావు రెండు దమ్ములు గట్టిగా లాగేదాకవుండి సన్నగా దగ్గాడు. సుబ్బారావు గుండెలపైన పడుకుని వున్న విజయ ఉలికిపడిలేచింది.

"ఫరవాలేదా?" అన్నాడు వారిద్దరి మధ్యనుంచి చూస్తూ. సుబ్బారావు చిద్విలాసంగా పొగ వదులుతూ కళ్ళలోంచి కృతజ్ఞత కురిపిస్తూ "వెల్" రంజితం! నీ ఋణం వుంచుకోనుగా!" అన్నాడు.

"వెల్ హాస్ కీపిటప్" . వస్తాను నా డ్యూటీ అయిపోయిందిక" అని వెళ్ళిపోయాడు తలుపులు దగ్గరగా వేస్తూ,

"విజయా! మనం ఒకరికోసం ఒకరం సృష్టించబడ్డాం కదూ?" అంటున్న సుబ్బారావు మాటలు వినపడ్డాయి. విజయనుంచి జవాబేం వినపడలేదు గాజులశబ్దంతప్ప. వాళ్ళగురించి తను మనసులో అనుకుంటున్నమాటలు వాళ్ళకెలా తెలిసాయా, అనుకుంటూ ముందుకు నడిచాడు రంజితం .డాక్టర్ రంజితం....సుబ్బారావుకు మరోప్రాణం రంజితం....

•

ఏది ఏమయినా రంజితం పేరు తలుచుకోందే ఇప్పటికీ సిగరెట్ వెలిగించుకోడు సుబ్బారావు.

—"టైటిల్" కర్టసి—'విల్స్'

అంకితం : సిగరెట్‌లో విజయలో తేల్చుకోలేని సుబ్బారావులకు.

షాటోపోష్

"చక్రపొంగలి బాగాకుదిరిందండీ!"

ఆశ్చర్యంగా తినటం ఆపి, 'విజి' మొహంలోకి చూసేను. చిన్నగానవ్వి "యూ .... సిల్లీ! తింటున్నప్పుడు 'జోక్' చెయ్యకు. 'హల్వా' చేసి నాచేత 'చక్రపొంగలి' అనిపించి ఫూల్ చేద్దామని చూస్తున్నావ్ గదూ? నో... నో.. ఆయామ్ నాట్ సో ఇన్నోసెంట్!" అన్నాను మళ్ళీ దవడకి పని కల్పిస్తూ.

'విజి' మొహం ఎఱ్ఱబారింది. "ఏడిపించండి....ఏడిపించండి. బాగా ఏడిపించండి. కట్టుకున్న భార్యని కాబట్టి ఏం చేసినా చెల్లుతుంది, ఏం చెప్పినా చెల్లుతుంది. మీ కెంతో యిష్టమని 'చక్రపొంగలి' చేస్తే దానికి 'హల్వా' అని పేరుపెట్టి నన్ను అవమాన పరుస్తారా? ఇదేమాట ఏ హోటల్లోనన్నా అంటే వెంటనే అలా అన్నందుకు బిల్లులో 'ఫైను' కింద యిరవై పైస లెక్కన వేసేద్దురు."

"నీకు తెలియదేమో! హోటల్లో ఈ లేహ్యంలాంటి పదార్థం యిచ్చి దీనికి 'చక్రపొంగలి' అని పేరెడితే వెంటనే ఆ సర్వరుగాడికి నాలుగు 'కిక్స్' యిచ్చేవాడిని. నా కిష్టమైన 'చక్రపొంగలి'కి అవమానం చేసినందుకుగాను!"

"తంతారు పాపం! మీరు తంతే వాళ్ళేం తాళికట్టించుకున్న పెళ్ళాలేమీ కారు. వాళ్ళకి సంఘం ఉంది. ఆ సంఘం పెద్దలు విచారించి, చెయ్యి తూలిన తప్పిదానికి రెండురోజులు పస్తులు ఉంచగలరు!" ఎకసక్కెంగా అంది.

"నా చేతే?!"


"అవును తమరిచేతే!"

"అంత గుండె లెవరికున్నాయోయ్? ఇదిగో యీ చొక్కా కింద భీముడి గదలా ఉన్న కండవి చూసావా? ఇది కండరం కాదు. ఉక్కు గుండు. ఇదిగో ... యీ పిడికిలి చూసావా? దీనికి 'క్లాసియెస్ క్లే' ముష్టికున్నంత బలం వుంది, ఒక్క గుద్దు ఇచ్చేనంటే అవతలివాడు పచ్చడై పోతాడు! తెల్సిందా?"

"అవును. ఆ కండలు యింకా పటిష్టం కావాలంటే పస్తు ఉండటం చక్కని మార్గం"

"డామ్ యిట్ సిల్లీ! కట్టుకున్న

కొటూరి రవీంద్ర త్రివిక్రమ్



మొగుడు పప్పు రుబ్బటం - వంట చెయ్యటం యివన్నీ వారపత్రికల్లోలాగా వాస్తవంలో జరగాలనుకోకు !"

"ఇంతకూ మన పాయింటు 'చక్రపొంగలి' "

"కరెక్షన్ ! ఇటీజ్ 'హల్వా .' అంతే !"

"కాదు కాదు కాదు చక్ర పొంగలే "

"హల్వా"

"...పొంగలి .."

ఇద్దరూ బిగ్గరగా అరిచి అలిసిపోయాం. మా నినాదాలు ఎలా ఉన్నాయంటే "మీ ఓటు జోడెద్దుల గుర్తుకే"-"మీ ఓటు కంకి కొడవలికే !" అన్నట్లు ! అంతా ఎలక్షన్ల గోల మాదిరి గందరగోళం.

చెమ్చావళ్ళెంలో పారేసి వివాదగ్రస్తమైన ఉత్సాహాన్ని సగంలోనే వదిలేసాను. లాభంలేదు. పెళ్ళాం

ముందు ఓడిపోవటకంంటే ఎలక్షన్లో ఓడిపోవటం బాగు.

సీరియస్‌గా సిగరెట్టు వెలిగించుకుని ఘాటుగా ఓదమ్ములాగేను. ప్రణయంలో కలహం ! మామూలు కలహంకూడా కాదు-ప్రళయంలాంటి కలహం ! !

ఇక మగవాడి ఆయుధాలన్నీ సిద్ధ పరచుకున్నాను. 'హోమ్‌వార్' సి సంసిద్ధంగా ఎదుర్కోవటానికి. మొద టగా మౌనం ! తర్వాత సహాయ నిరాకరణ. ఆటు తర్వాత నిరశన వ్రతం.

ఇలా వరసగా మూడు అంచెలుగా అమలు పర్చటానికి పథకం వేసు కున్నాను.

"ఏమిటి దాన్నిసగంలో వదిలేసారూ ? ఆ కాస్త తినెయ్యండి ప్లేటు తీసు కెళ్తాను" అంది నావాలకం గమనిస్తూ.

పై కప్పుకేసి చూస్తున్నాను పొగ రింగులుగా వదులూ. మొదటిఆయుధం ప్రయోగించేను. పెదవి కదిలిస్తే ఒట్టు !

ఒక్కనిముషం అలాచూసి తనలో ఏమనుకుందో విసురుగా ప్లేటు తీసి కెళ్ళిపోయింది. కాఫీకప్పులోపోసి తీసు కొచ్చి శబ్దమయ్యేలా పెట్టింది. నా కళ్ళు నిశ్చలంగా పైకే చూస్తున్నాయి.

గదంతా అలుముకున్న పొగతో నిశ్శబ్దం కలిసిపోయింది.

"మీరు తాగినాసరే. మానినాసరే - మీ ఎదుట ప్రతిమాలుటూ నే కూర్చో లేను. అవతల బోలెడు పను లున్నాయ్...." అంటూ విస విస వెళ్ళిపోయింది.

గోడలు విన్నాయి. మంచాలు. కుర్చీలు. గచ్చు. కప్పు అన్నీ- విన్నాయి. నా చెవులు విన్పించుకో లేదు. ఆత్మారాముడు "ఏమిటోయ్ నీ బెట్టూ ?" అంటూ గదించాడు చనువు కొద్దీ. దాన్ని పట్టించుకోలేదు !

• • •

మర్నాడు....

జీతాల దిన అశుభదినం !

కాటకంలో చిక్కుకున్న మాన వుని శూంసం పీక్కుతినే రాబందులా అప్పులవాళ్ళు కొంపముందు తిష్టవేసే రోజు ! !

పాలవాడు. పెరుగువాడు. గాజుల వాడు. పేపరువాడు వీళ్ళ దగ్గ డబ్బులూ ఎంచి, "విజ్జీ" చేతిలో ఉంచటం రివాజు. కానీ - యీ మాటు కాస్త గుణపాఠం నేర్పాలి. చలపతి గాడు చేసినట్లు చెయ్యాలి.

"చలపతి" అంటే మా ఆఫీసు లోనే పన్చేసే ఒక గుమాస్తా. అతని అప్పులన్నీ హైక్లాసుగా ఉటాయి. ఆఫీసుకో అరగంట ఆల స్యమైతే ఫర్వాలేదుగానీ. ఫ్రెండ్స్ పేకాట మనానికిమాత్రం మూడు నిము షాలు ముందే ఉంటాడు. అందులో "టంకం' (డబ్బు)తిరగనప్పుడు ప్రక్క నున్న సుబ్బారావ్ నడిగి ఓపది

నోటుచ్చుకుంటాడు. ఆ సుబ్బారావు యిచ్చిన పదీ అయిపోతే, రాజు దగ్గరనుండి మరో పది! అదీ అయిపోతే రామారావు. ఆఖరున - ఆట చూట్టానికి వచ్చే "మూర్తి" దగ్గర! ఎవరి పదిరూపాయల కాయితమో తనకి తప్పక అదృష్టం కలిగిస్తుందని గాఢ విశ్వాసం అతగాడికి.

తర్వాత, ఆటసమయంలో బర్కిలీ, పనామా సిగరెట్లు అందించే కిళ్ళీకొట్టు కుర్రాడు పద్దులో కాతా! మధ్య మధ్య విషా రావటానికి జరదాకిళ్ళీ అదినమలటం అయ్యాంతర్వాత సోడా!

ఇలాంటి "హైక్లాసు" అప్పులన్నీ తీర్చింతర్వాత ఇల్లాలి చేతికి ఇంటి కర్చునిమిత్తం యివ్వడానికి ఒక్కో నెలలో ఏమీ మిగలదు. మిగిలితే పదో- పరకో అంతే!

పాపం - ఆ ఇల్లాలు మహాగుట్టు మనిషి, పతివ్రత. ఎన్నిఇబ్బందులున్నా సర్దుకుపోతుంది. అప్పులవాళ్ళు తనని తిడితే పడుతుంది కానీ, మొగుడ్ని అననీయదు. ఎవరన్నా అన్నారంటే "చూడుపరంధామయ్యా, ఆయనా చాలా అభిమానం గలమనిషి. చెయ్యి మెసలందే ఎవరుమాత్రం ఏంచేస్తారు చెప్పు. నీకు అప్పు తీర్చాలకదా అని నోట్లు ముద్రవేసెయ్యటం బావుంటుందా? కాస్త ముందూ, వెనకా - అంతే!"

ఆ పరంధామయ్య కంగారుపడి "అమ్మమ్మ ...అంత పనొద్దండి. డబ్బుకి యిబ్బంది అయితే ఆలస్యంగా యివ్వండికానీ నోట్లు ముద్దరేసి నా చేతికిచ్చారంటే అన్యాయం అయిపోతా .అసలేపిల్లలుగలోడ్ని" అంటూ జారుకునేవాడు.

ఇంతటి మంచి ఇల్లాలే "చలపతి", గాడికి దొరక్కపోతే వాడి జాతకం ఏంత ఘోరంగా ఏడ్చేదో! అనిపిస్తుంది నాకు.

తేరగా ప్రతినెలా తెచ్చి చేతిలో పోస్తే శ్రీమతి గారికేమీ తెలీటంలా. చూస్తాను. ఈ మాటు నయా పైసా యివ్వకుండా సహాయ నిరాకరణం చేస్తాను.

అప్పులువాళ్ళొచ్చే వేళ తెలుసు కాబట్టి మెల్లగా ఏ "రామ్మోహన లైబ్రరీ"లోనో గడపటానికి నిశ్చయించుకున్నాను. మూడురోజులదాకా బాగానే గడిచిపోయింది.

ఈ మధ్యలో మూడుమాట్లు హోటల్లో భోంచేసి ఇల్లాలి ఎదుట అన్నం అక్కర్లేనన్నట్లు ముసుగుదన్ని పడుకున్నాను, కాఫీ, ఫలహారాలు సగం, సగం ఆరగించటం! మౌన ముద్ర వదలకపోవటం!

ఇవన్నీ కలిసికట్టుగా శ్రీమతి మీద ఆశించిన దానికంటే అధికంగానే ప్రభావం చూపించేయని ఆ ఉదయం కళ్ళు తిరిగి పడేదాకా తెలీలేదు.

ఎంత కాఠిన్యం వహించినా అదంతా పై బూటకమేగా!! తక్షణం శైత్యోపచారాలుచేసి తర్వాత తెలివిలో

జి-11 గల సింథాల్ ఇప్పుడు ఎక్కువ సువాసన సమృద్ధియైన నురుగును యిస్తుంది



మీకు లాభసాటిగా ఉండేలా రెండు సైజులలో లభిస్తోంది



ఈ క్రొత్త, మరింత రకపు సింథాల్
మీరు కొనగలిగే ధరలో లభిస్తోంది.
ఈ సబ్బులో ఒక ధర తప్ప
తక్కినవన్నీ ఎక్కువే.
ఎక్కువ సువాసన—ఆహ్లాద
కరముగా చాలా సేపు నిలిచి
ఉంటుంది

ఎక్కువ నురుగు—మృదువుగా,
సమృద్ధిగా ఉంటుంది.
ఒక్క సింథాల్ లోనే గల,
పేటెంటైన జి-11 మిమ్మల్ని
రోజంతా హాయిగా
ఉంచుతుంది.

CINTHOL

కొచ్చిన శ్రీమతి చదివిన డైలాగులు విని తెల్లబోయాను

"తమాషాకని చక్రపొంగలికి బదులు కాస్త గట్టిగాచేసి లేహ్యంలా అయినతర్వాత మీకు వడ్డించి దాన్నే చక్రపొంగలి అన్పించాలని చేసిం దానికింత కోపగించుకోవాలా మీరు?" "సెన్స్ ఆఫ్ హ్యూమర్" బొత్తిగా లేదు మీకు!

"మీరు భోజనం తినటంలేదని నూ మానేశాను. అందుకే నీరసమనిపించి కాస్త కళ్ళు తూలింది. ఇంతకీ తప్పు నాదేలెండి. అది హల్వానే అని ఒప్పుకుంటాను. సరేనా?" పశ్చాత్తాపడ్డాను. ఆడదాన్ని. అందునా భార్యని నన్ను క్షమించెయ్యి" అనే యుద్ధం చాతకాదీ మనిషికి! అందుకే "అయామ్ వెరీ సారీ" అన్నాను.

"నువ్వు చేసింది చక్రపొంగలేనని ఒప్పుకుంటున్నాను. ఈ మాటునుండీ బాగా చెయ్యి. ఎందుకు? ఈ రోజే చేసెయ్యి." అన్నా మళ్ళీ "విజ్జి" ఫెళ్ళున నవ్వుతూ బెడ్ మీదనుండి లేచి కూర్చుని "ఓడి పోయారు" అంది.

"ఏమిటీ?" అన్నాను తెల్లబోతూ.

"మీరు నన్ను జయిద్దామనుకున్నారు మీ ప్లానంతా గ్రహించేను. అప్పుల వాళ్ళకి "హోమ్ బ్యాంక్" లోంచి యిచ్చేసాను. మీరు బయట భోం చేసి వచ్చినట్లు మీ ముఖ కవళికలతో ముందుగానే గ్రహించి శుభ్రంగా భోం చేసేదాన్ని! చివరికి చిన్న నాటకం ఆడి మీచేత దాన్ని "చక్రపొంగలి" అన్పించాను, ఇంకేం కావాలి?" అంది చిలిపిగా నవ్వుతూ.

"మ్యూ....సలీ....దోన్ట్ [illegible]" అన్నాను జోరుగా నవ్వేస్తూ.

•••

.... ఇంపైన కథలు కావాలా

.... సొంపైన కార్టూన్లు కావాలా

.... సరికొత్త శీర్షికలు కావాలా

.... సరిగంచు వినోదం కావాలా

?

నెల నెలా వెలువడుతోంది

జ్యోతిలా "జ్యోతి"

ఆంధ్ర పాఠకలోకానికి 'విజయబుక్స్' వారి కానుకలు

ట్రెడిషనల్ ఇండియన్ కల్చర్ అండ్ అదర్ ఎస్సేస్ (ఆంగ్లం)
రచన: శ్రీ వి. ఆర్. నార్ల — రు. 20—00
స్టడీస్ ఇన్ ది హిస్టరీ ఆఫ్ తెలుగు జర్నలిజం (ఆంగ్లం) వివిధ ప్రసిద్ధ రచయితల వ్యాసాలు - శ్రీ నార్ల షష్ట్యబ్ది ఉత్సవ సంఘ ప్రచురణ. — రు. 15—00
అల్పజీవి (నవల) శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి — రు. 4—00
ఆరు సారా కథలు శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి — రు. 2—00
ఇల్లాలి ముచ్చట్లు (వ్యాసాలు) శ్రీమతి పురాణం సీత — రు. 4—00
ఆరాధన (నవల) శ్రీమతి కోమలాదేవి — రు. 4—00
సృష్టిలో తీయనిది (కథలు) శ్రీ వాకాటి పాండురంగారావ్ — రు. 3—00
కలకంఠి (ఇతర కథలు) శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి — రు. 2—50

వివరాలకు: "విజయ బుక్స్" మొగల్రాజపురం—విజయవాడ-2కు వ్రాయండి

త్వరలో — త్వరలో

"గులాబి" సచిత్ర మాసపత్రిక

ప్రారంభ సంచికలో శ్రీయుతులు రాచకొండ విశ్వనాథశాస్త్రి, పాలగుమ్మి పద్మరాజు, చాగంటి సోమయాజులు, కాశీపట్నపు రామారావు, అంగర వెంకట కృష్ణారావు, ద్విభాష్యం రాజేశ్వరరావు, దాశరథి, చెరబండరాజు, నిఖిలేశ్వర్, శ్రీమతి కొలిపాక రమామణి ప్రభృతులు రాస్తున్నారు.... ఇంకా ఎన్నో ఆకర్షణలు.... ఎన్నో శీర్షికలు....

పేజీలు 100 — 1/8 డెమ్మీ సైజు — వెల: 8. పై
ఏజంట్లకి 25% కమిషన్

వివరాలకి:

GULABI 14-15, S. R. KOIL St,
VISAKHAPATNAM-1



— సీరియల్ —

రేపటి మనుష్యులు

❀

శ్రీసుధా

దర సాయంకాలం శేషుతో "బావా, నన్నూ రాజునీ సినిమాకు తీసుకు వెళ్ళవా?" అంది గారంగా.

"నాకు నాటకం రిహార్సెల్స్ వున్నాయి" అన్నాడు తప్పించుకుంటూ.

"అక్కడికే వస్తాం .... యేం రాజూ" అంది.

"వద్దు. అంతా మగవాళ్ళు" అంది రాజలక్ష్మి.

"ఆడవాళ్ళకు ఈ వూళ్ళో స్పెషల్ థియేటర్ వుందా-లేకపోతే మరెలా?" అంది.

"వూరుకుందూ" అంది రాజలక్ష్మి.

"మాకు పరీక్షలు దగ్గరకు వస్తున్నాయి" అన్నాడు.

రాజలక్ష్మి చదువుకోవాలిగామరి? "అయినా యింటికిచుట్టాలొచ్చినప్పుడు చదివే వాళ్ళను నేనెక్కడా చూడ లేదు" అంది దుర్గ నవాల్‌గా.

శేషు వాళ్ళిద్దర్నీ సినిమాకు తీసుకు వెళ్ళక తప్పిందికాదు.

వాళ్ళు ముగ్గురూ సినిమాకు వెళ్ళిన తరువాత వెంకాయమ్మగారు తన సహజ ధోరణిలో రాజశేఖరంగారిని వేధించడం మొదలుపెట్టింది.

"బుద్ధిమంతుడు. యెంత మొహమాటం అనుకున్నావయ్యా. దర్గంటే తగని ప్రేమ. విజయవాడ వచ్చిన నాలుగురోజులూ వాళ్ళిద్దరికీ మేం అక్కర లేకపోయాం."

"అలాగా?" అన్నాడాయన.

"నాకు మాత్రం యిది తప్పు మరేవరున్నారు. రామారావు యేం పట్టించుకోడు. అరుంధతి పురిటికి వెళ్ళినప్పుడు భుజంగరావుగారిని కదిపాను.

ఆయన భారమంతా శేషుమీదే పడి లేశారు."

"వుహూ"....

"యీ తలమాసిన దానికి మీలాంటి వాళ్ళు అండలేకపోతే యేం చెయ్య గల్ను చెప్పు. నాకు యెటు చూసినా ఆయన తరపు బంధువు నువ్వొక్క డివే మిగిలావు" అని రాజశేఖరంగారి వైపు చూసింది - ఆయనలో వచ్చే మార్పుల్ని గమనిస్తూ. దానికి తోడు ఆవిడకు రాజశేఖరంగారిమీదా, రాజ లక్ష్మిమీదా చిన్న అనుమానం పుట్టింది. శేషుకు కలిమిలేకపోయినా, చదువు వుంది. బుద్ధిమంతుడు. అటువంటివాణ్ణే, రాజశేఖరం అల్లుడిగా ఆశిస్తున్నాడనీ అందుకే శేషుని నిఘాలో వుంచుకుని యింటిలో స్థానంకూడా యిచ్చాడని పసిగట్టేసింది, ఆవిడ. అందులో రాజ శేఖరం తప్పిదం వుందని ఆవిడ అను కోకపోయినా తనకు అల్లుడి విష యంలో రాజశేఖరాన్ని పోటీగా రాకుండా చేసుకోవాలనుకుంది. అందుకే శేషు చాలా రోజులక్రితమే తన అల్లుడయినట్టు మాటకు ముందు పదిసార్లు ఆయనకు గుర్తుచేస్తూ ఆయన మనసుని శేషువైపునుంచి తిప్పడం కోసం శతవిధాలా ప్రయత్నం చేసింది.

రాజశేఖరంగారు సరిగ్గా ఆవిడ వూహించినట్టే పరిణామాల్ని యెదు ర్కొంటూ "విధి తవమండే గుండెల్లో ఆజ్యం పోస్తోందని" మథన పడ సాగాడు.

అక్కడ సినిమాహాల్లో కూర్చుని రాజలక్ష్మి కూడా చీకట్లో తన బ్రతుకు తెగిన గాలిపటంలా యెగిరిపోతోన్నట్టు- ఆఖరికి దూదిపింజై, ధూళిలో కలు స్తోన్నట్టూ వూహాలు తిరుగాడుతూ వుంటే, మౌనంగానే దుఃఖించసాగింది. ఒక్క కుర్చీ యెడంలో కూర్చున్న శేషు తనకు యోజనాల దూరంలో వున్నట్టుగా, అందనివాడుగా కన్పడ సాగాడు. ఆనాటి ద్రాక్షారామంలో శేషు, మొన్నటి వుదయం తనముందు నుంచున్న శేషు, యీ క్షణంలో వ్యక్తికీ అనేక తేడాలు కన్పిస్తున్నాయి.


దుర్గమాత్రం, శేషుతోనూ రాజ లక్ష్మితోనూ మాట్లాడుతూనే వుంది. శేషు దుర్గతో మాట్లాడుతూ మనస్సు నుంచి రాజలక్ష్మిని చదవాలనుకుంటు న్నాడు. ఆ విధంగానే ముగ్గురు సినిమా చూశారు. తెల్లవారేసరికి దుర్గ స్నానం చేసి తలదువ్వుకుని జడలో గులాబి దండపెట్టుకుంది. మనసెందుకో ఆమెకే తెలియనంత తేలిగ్గావుంది, ఆ రోజు. శేషుకోసం కాఫీ తనే కలిపి తీసుకువెళ్ళి యిచ్చింది. హాల్లోకి తిరిగి వచ్చేసరికి రాజలక్ష్మి వచ్చి అడిగింది.

"ఆయన లేచారా?" అని.

దుర్గ రాజలక్ష్మిని వోసారిచూసి "మా బావేనా" అని "లేచాడు"అంది.

మధ్యాహ్నం దుర్గా, రాజలక్ష్మి

కలిసి భోజనం చేస్తున్నారు. మాటల్లో చదువూ, పెళ్ళిళ్ళూ వాటి పర్యవసానాలూ రేగాయి. అక్కడినుంచి స్వంత బాధలు చెప్పుకున్నారు. రాజలక్ష్మి తన సమస్యల్ని యెవరిగానో చెప్పడం చేసింది. దుర్గమాత్రం చాలామటుకు



ధైర్యంగా తన చరిత్రా, అనుభవాలూ చెప్పి కంచం కెలుకుతూ అంది.

"రాజూ, భగవంతుడనుకుంటాం గానీ ఆయన కున్నంతగా మనుష్యుల పట్ల పక్షపాతం మరెవరికీ వుండదు లేకపోతే యిదేం బ్రతుకు చెప్పు ..."

"తప్పు, అలా అనకూడదు"

"యివాళరోజు ఆయన్ని క్షమించా

నులే. అదైనా మా బావ మొహం చూసి."

"అదేమిటి" అంది భయాన్నీ, సంశయాన్నీ నొక్కి పెట్టుకుంటూ రాజలక్ష్మి.

"శేషు బావ నాకు తారస పడక పోతే ఆ దేవుణ్ణి యేం చేసేదాన్నో?" రాజలక్ష్మికి అన్నం తిన్నట్టేలేదు. తిన్నదికూడా లోపలకువెళ్ళి కెలకడం మొదలుపెట్టింది.

* * *

అటు శేషు ఆలోచించుకుంటూ తనో మనిషిని అనుకోలేకపోతున్నాడు. కేశవమూర్తిలా యెక్కడికయినా దేశాలు పట్టుకుని పోగలిగితే బాగుండు ననుకున్నాడు. యింటికి వెళ్ళాలంటే భయం. తన చందరూ కళ్ళతో చదువు లో వ్రాసుకుంటు మధ్యా బొమ్మలా తిరిగిపోతోన్నట్టుగా వుంది. గోవింద రావు రూముకు వెళ్ళాలనుకున్నాడు - మనశ్శాంతి కోసం.

కానీ వెంకాయమ్మగారు తనని స్టేషన్ వరకూ వచ్చి రైలు యెక్కించమని రాజశేఖరంగారు ముందు అడిగింది. కాదనలేకపోయాడు. రాజశేఖరంగారి మౌనం; దూరంగా తలుపు వారగ నుంచుని గమనించే రాజలక్ష్మి చూపులు; సహజంగా మాట్లాడే మనిషిలో ధైర్యం. తన మాటల్ని ఆపుచేస్తున్నాయి. దుర్గకు తనెందుకు బావ అయ్యాడు? యెలా అయ్యాడు?

తనవెందుకు ఆ అమ్మాయి శత్రువులా తరుముకు వస్తోందో అర్థంకాదు. శేషు స్టేషన్‌కు వెళ్ళక తప్పలేదు.

దుర్గ అంది "అలా నడుద్దాం పద బావా" అని. శేషు పట్టాలవైపు చూస్తున్నాడు. వెంకాయమ్మగారు సిమ్మెంట్ బెంచీమీద కూర్చుంది.

"మేం యీ వూరు వచ్చామని బాధ పడుతున్నావా?"

"లేదు" అన్నాడు.

"అదిగో. నువ్వంటే నాకక్కడే కోపం వస్తుంది. అబద్ధం యెందుకు చెప్తావ్."

నిజం యెలా చెప్పగలడు తను. తనకోపం దుర్గమీదకాదు. తనమీద...

"మాట్లాడవేం?"

"నువ్వు మాట్లాడుతున్నావుగా"

"ఆవేళ మాటుందంటే తిరిగి కన్పిస్తానని రాకుండా పోయావు. నేనే మనుకోవాలి బావా?"

"యేమనుకున్నావు" అప్రయత్నంగా అనేశాడు.

"చాలా అనుకున్నాను. యిన్ని నెలలూ నేను వూహించినవన్నీ చెప్పాలంటే మనం యిలా చాలాదూరం నడచి వెళ్ళాల్సి వుంటుంది. వెళితే యెక్కడకు వెళ్ళామో యిద్దరం కూడా మర్చిపోతాం, చెప్పమంటావా?" అందినిండుగా పూసే మందారచెట్టుని, గాలిలో యెగిరే పక్షుల్నీ చూస్తూ.

శేషు జవాబివ్వలేదు.

"మాట్లాడు బావా" యివాళ అడుగుతున్నాను. నేనంటే నీ కిష్టంలేదా?"

"యిష్టమే"

"మామూలు యిష్టంకాదు. పెళ్ళి చేసుకోగల యిష్టం."

"నీ అంత ధైర్యం నాకులేదు. వున్నా ప్రదర్శించడం బాగుండదేమో" అన్నాడు శేషు, ఆమె మాటల్ని కాకుండామాటతీరుని విమర్శిస్తున్నానను కుని.

"మనకు నచ్చిన పనిచేసే నేర్పు వుండడం ధైర్యం అనిపించు కుంటుంది."

"వెకిలితనం కాకూడదా."

"నా వస్తువుపట్ల నాకు వెకిలితనం వుండదు. అది అమితమైన యిష్టం అంటాను నేను."

"దుర్గా నన్నెందుకు బాధ పెడతావు. నేను అసమర్థుణ్ణి, నీ విషయంలో కాదు, చాలా విషయాల్లో"

"నాకు నీ సమర్థతకాదుకావల్సింది. నువ్వు" అంది సూటిగా అతనివైపు చూస్తూ.

"అమ్మా, నాన్నా వాళ్ళ మాటల్ని యెలా కాదంటాను."

"నోటితో - మనసుతో."

రైలు వస్తోన్నట్లుగా చప్పుడు వినిపించింది. "రైలు వస్తోంది. దుర్గా" అతని ఆఖరిమాట "నక్కినడు" రైలు కూతలో ఆమెకు వినిపించనే లేదు.

"నేను రైలు గురించి కాదు యీపూట వస్తా. నీ గురించి బావా" అంది అతని చెయ్యి హఠాత్తుగా తన చేత్తో పట్టుకుని తిరిగి అంది. "నాకు జవాబు కావాలి."

"నువ్వు చెబితే బాధ పడతావు."

"చెప్పకపోతే బాధ పడతాను."

"అయితే నన్ను మర్చిపో దుర్గా" అన్నాడు క్రిందకు చూస్తూ, అదిరే పట్టాల్ని చూస్తూ.

"బావా" అంది దుర్గ. ఆమె స్వరంలో యెగుడు దిగుళ్ళను. రైలు తన దడ దడలో యిముడ్చుకుంది. ఆమె - గుండె చిన్నదయిపోతూన్నట్టు తను నడిచేచోట యిరుకవుతోన్నట్టు అతనిలోంచి బయటపడి నడవడం చేతకానట్టు విడిపోతోంది.

"పద దుర్గా రైలు యెక్కిస్తాను" అన్నాడు శేషు కొత్త మనిషిలా....

"వద్దు. రైలు నేను యెక్కగలను. నువ్వెళ్ళు" అంది దుర్గ అతని కన్నా ముందు అడుగులు వేస్తూ.

* ఇంగ్లీషుగాల్: సహజ సౌందర్యంతోబాటు. దాన్నెంతో చిత్తగా తీర్చిదిద్దుకునే నైపుణ్యం కూడా గలవారు.

"దుర్గా, ఆగు యేమిటా కంగారు" అన్నాడు శేషు.

దుర్గ కన్నీరు ఆపుకోలేకపోతోంది. కన్నీళ్ళు నంటుకుని రగిలే వేదన భరించలేకపోతోంది. కోపంగానే అంది ....

"నేనేదో అవుతాను. నీకూ, నాకూ సంబంధం యేమిటి?" అంది.

"ఆగు దుర్గా."

"నువ్వు నా కూడా రావద్దు బావా. నేను దుర్గని కాను, ఆ దుర్గని నువ్వు చంపేశావు. వెళ్ళు."


"నా మాట వింటావా?"

"నిజం చెప్తున్నాను బావా . వద్దు. ఫోటే.... వెళ్ళిపో" అంది మరింత త్వరగా అడుగులు వేస్తూ, అటూ యిటూ తిరుగుతున్న జనం మధ్య ఆగే రూపం శేషుకు కన్పించింది. గాలికి ఎగిరిపోయిన రంగు కాగితంలా దూసుకుపోయింది.

* * *

విజయవాడ చేరుకోగానే వెంకాయమ్మగారు రామారావుతో కాకినాడ విశేషాలన్నీ యేకరువు పెట్టింది.

"మంచిరోజు చూసి మరోసారి పిఠాపురం వెళ్ళి రావా."



దుర్గ యింటిలో జరిగే మార్పులన్నీ చూస్తూనేవుంది. చిక్కులు పడిపోయిన దారాల్లాంటి వూహాలుకి యేవిధంగా అందంగా అమురుతాయో తెలిసిరావడం లేదు. అసలు దారపుండ చిక్కుపడితే "యెవరు తీసారమ్మా వదినా చిక్కులన్నీ - తెంపేద్దూ" అనేది. తనకంత విసుగు. అలాంటిది ఈ చిక్కులుపడ్డ బ్రతుకుని తెంపుకోవాలో సరిజేసుకోవాలో.??

చాలా రాత్రుళ్ళు వట్టి కన్నీటి ముద్దగా, అమాయకంగా; ఆవేశంగా ఆఖరికి రాక్షసిగా రకరకాలుగా మార్పులు చెంది ఆలోచించుకుంది దుర్గ.

మంచి జరుగుతే దాన్ని చుట్టూవున్న మనుష్యులందర్నీ మంచివాళ్ళుగా; చెడు జరిగితే తత్ సంబంధంలేని వాళ్ళయినా, చెడ్డవాళ్ళనడం; చాలా మంది చేసేపని.

దుర్గ - అంత బాధలోనూ ఆలోచించి; తర్క వితర్కం చేసుకున్న రోజు ఆ అమ్మాయికి తన బ్రతుకుమీద, ఆ పైన దేవుడనే పదార్థం మీద నమ్మకం-నూనెలేక నన్నగిల్లిన దీపం అయ్యింది.

"నిజంగా దేవుడు లేడేమో. వుంటే యిలా జరగదని "గట్టి నిర్ధారణకు వచ్చేసింది. ఆ తర్వాత కూడా చాలా మంది "అయితే కర్మకుకారకులెవరని" సాధారణంగా ఆలోచిస్తారు. యిక మరోదారిలేక; - ఆ కర్మచుట్టూ తిరుగుతున్న మనుషులపైన పగపడతారు. కానీ దేవుడిమీద నమ్మకం లేనప్పుడు; ద్వేషానికి వో ప్రతినిధి తప్పించుకు పోయినప్పుడు మనుష్యుల్ని కర్మపేర సాధించడం చిన్నతనం అన్పించింది. "మనిషి చెయ్యకూడని పని" అనుకుంది. వారంరోజుల తరువాత తల్లి అన్నగార్ని పిఠాపురం పంపిస్తూంటే అంది.

"వద్దు అన్నయ్యా; నేనిప్పుడు పెళ్ళి చేసుకోను" అని.

"అదేమిటే" అంది తల్లి బుగ్గలు నొక్కుకుంటూ.

"యేంలేదు.

తండ్రి కొడుకుతో : ఒరేయ్ నారాయణా ! మొన్న ఇంగ్లీషు స్లిప్ టెస్ట్‌లో ఎన్నిమార్కు లొచ్చాయిరా ?

నారాయణ : ఒకటి తక్కువ పదినాన్నా !

తండ్రి : అబ్బా ! అయితే తొమ్మిదొచ్చా........

నారాయణ : కాదు నాన్నా ! సున్నా వేసి ఎడంపక్క ఒకటి వెయ్యటం మర్చిపోయారు మా మాష్టారు.


మీ
అందచందాలను
అభివృద్ధి పరచడానికి
Remy®
BORATED
TALCUM
POWDER
రెమీ®
టాల్కం పౌడర్
Remy

"కావుంది. నువ్వొప్పుకునేవరకూ అతగాడు ఆగుతాడేమిటి" అని తిరిగి "ఆ రాజశేఖరం ఆగనిస్తాడా; ఆఖరికి తనే దక్కించుకుంటాడు."

"దక్కించుకోనీ" అంది ముని వంటితో దుఃఖాన్ని అద్దుకుంటూ.

"అవును. రాజలక్ష్మిని శేషుకు యిచ్చి మామయ్య పెళ్ళిచేస్తాడు. వాళ్ళిద్దరూ; వాళ్ళిద్దరూ" అనుకుంది. కళ్ళల్లో కన్నీటి తెరలు జాలువారు తున్నాయి.

"యిదేమిట్రా. దీనికి పిచ్చెక్క లేదుకదా" అంది కొడుకు నుద్దేశించి. అరుంధతికి రామారావుకు కూడా ఈ విషయాలేం అంతు పట్టలేదు. యెగ్జిబిషన్‌లో కళ్ళుతిప్పే బొమ్మల్లా యిద్దరూ తల్లినీ, దుర్గనూ చూస్తున్నారు. దుర్గ గదిలోకి వెళ్ళిపోయింది. వెంకాయమ్మగారు తనని తనే తిట్టు కోవడం మొదలు పెట్టింది. వాళ్ళిద్దరూ కన్పించక పోయేసరికి రామారావు భార్యతో అన్నాడు-"అదింతకీ యేమంటుందిట" అని.

"నాకేం తెలుసు" అంది అమాయకంగా అరుంధతి.

"నీ మొహం; నీకేం తెలియదులే. దాన్ని అడిగిచూడు" అంటూ రామారావు బయటకు వెళ్ళిపోయాడు.

* * *

కొందరు యెంత అమాయకంగా బ్రతుకిడుస్తారో చూస్తే మొదట వాళ్ళ మీద జాలి కలిగినా; ఆ తరువాత కోపం కూడా పుడుతుంది. అరుంధతి; దుర్గ గదిలోకి వెళ్ళి ఎలా వెళ్ళిందో చాలా రకాలుగా ప్రశ్నించి అఖర్నే" మా శేషంటే నీ కిష్టంలేదా దుర్గా" అని అడిగింది... ఆ మాటతో దుర్గ ప్రాణం లేచి వచ్చినట్టయిపోయింది. బేలతనంతో కన్నీరు ఆపుకుంటూ కాకినాడలో జరిగిన సంగతులన్నీ చెప్పింది. "చూశావా—పీడూ; పిడి పొగరూనూ. నేవెళ్ళి అడగనా" అంది శేషు చాలా తప్పు చేశాడన్నట్టు....

"వొద్దు వదినా.... యెవరు మాత్రం యేం చేస్తారు" అంది.

కాకినాడలో జరిగిన విషయాలు యెవరికీ చెప్పకూడదనే అనుకుంది దుర్గ. కానీ, అరుంధతి తన వదినగా కాక; శేషు అక్కయ్య అవడం మూలంగా యివన్నీ రహస్యంగా వుంచుతుందనే చెప్పింది... అరుంధతి మాత్రం దుర్గ చెప్పిన విషయాలన్నీ అక్షరం పొల్లుపోకుండా మొదట భర్తతోనూ; ఆ తరువాత అత్తగారితోనూ చెప్పేసింది.

"ఎంత పని జరిగిందే మా తల్లో" అంటూ వెంకాయమ్మ శోకాలు పెట్టడం మొదలు పెట్టింది—వంటిట్లో కూర్చుని. ఆ విచారం తగ్గిన తరువాత ఆవిడకు కోపం, ఆ కోపాన్ని అనుకోని క్రోధం కూడా పుట్టింది.

"నే ననుకున్నా మాతల్లి .... మొదట మీ నాన్నకు యిష్టం లేదు. ఆ తరువాత

అప్ప, చెల్లెళ్ళకు, ఆఖరికి మీ తమ్ముడికీ అందరికీ పుట్టుకొచ్చింది....

అరుంధతి యిందులో తన ప్రమేయం యేమిటో, తను చేసిన మోసం యేమిటో అర్థం చేసుకోలేకపోయింది. అత్తగారు తిడుతూంటే.

• • •



17

దుర్గ తనసుంచి విముఖంగా వెళ్ళిపోయిన క్షణం శేషు అచేతనంగా వుండిపోయాడు. ప్లాట్‌ఫారం మీద. యేం జరిగిందో వూహించుకుంటే మొదట మెదడు నొప్పిగా, ఆలోచనలు వెగటుగా తోచాయి. యింకా గుర్తుగా, విజయవాడలో, పిఠాపురంలో యిదిగా యీ వూళ్ళో మసిలిన దుర్గ వివిధ రూపాల్లో తనచుట్టూ పరిభ్రమిస్తోనట్టే వుంది. అయితే ఆమె అస్పష్టంగా తను దుర్గని దుర్గలో ఆశల్ని హత్య చేశాడు. అంతశ్శక్తి లేనకుండా అని బాధగానే ప్రశ్నించుకున్నాడు.

అసలు తనకు మనుష్యులతో ఆటలాడ్డం, బాధ పెట్టడం తెలియదు. పుట్టిన తరువాత తనెవర్నీ బాధ పెట్టినట్లు గుర్తులేదు: పైగా పదిమంది బాధల్ని తీర్చి, అందరి కన్నీరూ తుడవాలనే తన కోరిక యెవరికి తెలుస్తుంది.

జీవిక కోసాల యిరుకుల్లోపడ్డ కేశవమూర్తికి-తన ఎంచి ఆశలు పెంచుకొని చూస్తున్న రాజశేఖరంగారూ, రాజలక్ష్మి వీళ్ళకు తనేం చెయ్యలేకపోయినా చాలా చెయ్యాలనే దృక్పథంతోనే బంధుత్వాన్ని మించి దగ్గరయ్యాడు.

తన యిల్లు, తల్లీ, తండ్రీ, అక్కయ్యలు వీళ్ళ గురించిన ఆలోచనలు యెవరితో చెప్పుకోవాలి?? తన చదువు

కోసం తండ్రిపడే యిబ్బందులు తనకు తెలుసు. అటు తండ్రిముందు వోడిపోయి, వోడిపోయినా సంగతికూడా తెలియక చిరునవ్వుతో అమాయకంగా సంసారంచేసే తల్లి. తనకన్నా పెద్దది, చదువుకుని వుద్యోగంచేస్తూ తండ్రికి అండగా నిలబడి - వివాహం, సుఖం అనే పదాల్ని వాయిదా వేసుకున్న తులసి, దూరంగా పిల్లలతో సతమతమయ్యే అరుంధతి, వీళ్ళ గురించి తను అనుభవించేది బాధకాక మరేమిటి??? యిన్నాళ్ళకు దుర్గ విషయంలోనే తన మనసును వ్యతిరేకించలేక పోయాడు. అదే తను చేసిన పని....

శేషు భారంగా వెళ్ళి గది తలుపులు తెరుచుకుని మంచంమీద పడుకున్నాడు. పుదయం తిన్న భోజనం, మంచినీళ్ళు తాగాలనుకున్నా నీళ్లులేని ఖాళీ కూజా. లేవలేని అశక్తతతో ఎవరైనా వచ్చి నీళ్ళు యిస్తే బాగుండు ననుకున్నాడు, అవతలి గదిలోకి వినబడేటట్టుగా దగ్గాడు. యెవరూ రాలేదు. మంచానికి అంటుకు పోతున్నట్టుగా అయిపోయి. పట్టు తప్పుతున్న శరీరాన్ని అదుపులోకి తెచ్చుకోలేక మూలుగుతూ వుండిపోయాడు. అలాగే నిద్ర పట్టింది.... ఉదయం లేచేసరికి నోరంతా చేదుగా వుంది. శక్తి కూడదీ ప్రయత్నించి మంచం మీదనుంచి లేచి తలుపు నానుకుని చూశాడు....కుమారి కన్పిస్తుందనే ఆశతో. తనని గమనించకుండా వాకిట్లోంచి గదిలోకి వెళ్ళింది రాజలక్ష్మి. శక్తి తెచ్చుకుని 'కుమారీ' అని పిల్చాడు.

"వస్తున్నా మామయ్యా" అంటూ కుమారి వచ్చి శేషుని చూసి భయంగా "యేం మామయ్యా" అంది.

"జ్వరం వచ్చింది, మందు తేస్తావా?"

"వో" అంది.

శేషు చీటీ వ్రాసిచ్చి "బిళ్ళ ఇస్తాడు తీసుకురా" అన్నాడు.

"మందివ్వరా మావయ్యా" అంది కుమారి. ఆ అమ్మాయికి గుర్తు, అతను కుమారికి జ్వరం వచ్చినప్పుడు తీపి మందని చెప్పి, చేదుమందు తాగించేవాడు. తనకూ చేదుమందు యివ్వాలనేమో! నీరసంమీద నవ్వొచ్చింది.

పది గంటలకు రాజశేఖరంగారు

---

* హాలీవుడ్‌లో అలవాటు ప్రకారం ఒక జంట (భార్యాభర్తలే లెండి!) దెబ్బలాడుకున్నారు:

భార్య: నేను ఆడదాన్ని అన్న విషయం మర్చిపో. అంది:

భర్త: ఫర్వాలేదు. ఆ ఒక్క రహస్యాన్నిమాత్రం దాస్తానులే!

వచ్చి "జ్వరం వచ్చిందిటగా" అన్నాడు.

"అవునండీ"....

"పిఠాపురం వెడతావా, రేపు"

"తనని వెళ్ళిపొమ్మని చెబుతున్నారు" అనుకున్నాడు శేషు. అయినా ఆయనకు తనతో ఏబాంధవ్యం వుందని అపుతాడు? చాలా రకాల అనుభవాలు. తియ్యదనంతో మొదలయిన రెండేళ్ళ చదువూ చేదుతో అంతమవబోతుంది.

మధ్యాహ్నం రాజలక్ష్మి వచ్చి "జ్వరం వచ్చిందా" అంది నుదుటిమీద చెయ్యివేసి .... హేమంతంలో హిమశిఖరం నుంచి జారిపడ్డ మంచు బిందువులు నుదుట జారిపడ్డట్టుగా వుంది.

"అవును"

"అదేమిటి - ఈ జ్వరానికే అలా వున్నారు...."

"నీకలా కన్పిస్తున్నానేమో మరి" అన్నాడు నవ్వుని తెచ్చుకుని.

"వొకచే తిరుగుతారు, అందుకే జ్వరం." తనని అనుమానిస్తోందని వెంటనే అన్నాడు. "అందుకు కాదు వస్తొ" అని.

"యెందుకు వచ్చిందేమిటి"....

"నామీద నీకు నమ్మకం లేదని, భయంచేత"....

"ఆ భయం ఎందుకు కలగాలి. అదే గిల్టీకాన్షస్ నెస్"....

"అదిగో అనుమానిస్తున్నావు. మీరంతా గిల్టిగా చూస్తే నేనేం చెయ్యను-చావడం తప్పించి" అన్నాడు ఆవేశంగా....

"నాటకాల్లో మాటలు" రాజలక్ష్మి వెళ్ళబోయింది.

"కాదు-కాదు"....

"జెయింట్ వీల్లో" పడి తలతిరిగిపోతుంది. అగ్నిపర్వతం అంచులు శరీరాన్ని దుప్పటిలా కప్పుతోంది. ప్రపంచాన్నే లావాముంచెత్తుతోంది... భయంతో లేచి కూర్చున్నాడు.

ఎవరూ లేరు. అసంపూర్తి కల....

"రాజలక్ష్మి రాలేదు. వచ్చి వుండదు." బాధగా అనుకున్నాడు శేషు. ఆ తరువాత నిద్రపట్టలేదు అతనికి.

* * *

ఆ రోజుతో శేషూ; రాజలక్ష్మి పరీక్షలు పూర్తిచేశాం అనుకోగలారు. కాలేజీ జీవితం ముగియబోతోందనీ; విద్యార్థి దశ మలుపు తిరుగుతోందనీ మూకుమ్మడిగా విచార పడుతున్నారు. కలుసుకొని కొద్దిలో కొద్దిగా గతాన్ని గుర్తు చేసుకుంటున్నారు. మంచీ చెడూ; తప్పులు; కక్షలు; ఆవేశాలు; ప్రేమలు అన్నీ పక్క పక్కన నిలబడి విమర్శించు కుంటున్నాయి.

శేషు "కాకినాడ జీవితం ముగింపు కొచ్చింది" అనుకున్నాడు, యింటికి వెడుతూ. అసలు ఆ వూహే భయంకరంగా వుంది అతనికి. చెయ్యి దాటిపోయిన తర్వాత గతం అంతే

సాధారణంగా మనిషికి అభిలాష పుడుతుందేమో ! ;

కుమారి వచ్చి "మేం హైదరాబాద్ వెడుతున్నాం." అంది.

తృళ్ళిపడ్డాడు, శేషు "యెప్పుడూ?" అన్నాడు,

"రెండు రోజుల తర్వాత"

"యెందుకు ?" అన్నాడు తనని తను ప్రశ్నించుకున్నట్టుగా.

"యెందుకా" అని కుమారి కళ్ళు పెద్దవి చేసి "అక్కయ్యను అడిగి చెప్తాను" అంటూ లోపలి కెళ్ళి పోయింది.

• • •

"వెళ్ళేముందు కన్పించవనుకున్నాను రాజలక్ష్మి."

"మీరు యేం వూహించినా, నిజం వూహించలేరు"....

"అలా అనొద్దు. నా భయాలు పెద్దవి. ఆశల్నికూడా మింగేసేటంత పెద్దవి"....

"మీరు ఆశల్నికాకుండా, భయాల్ని నిజమని రుజువు చేసుకుందుకు ప్రయత్నిస్తారు. అందులోనే వెగ్గుతున్నారు."

"అదేంకాదు. నాకలలుకూడా నిజమవుతాయి. నువ్వే ఒప్పుకుంటావు."

"నమ్మమనికూడా అడగండి. మీకు చేతనయ్యింది అదేగా" అంది.

"నేను నీ దగ్గరనుంచి అడిగేది అవొక్కటే....అది;"

"యెన్నోసార్లు పుచ్చుకున్నారు. అంతకుమించి పోగొట్టుకుంటూనే వస్తున్నారు." శ్వాస, క్షణం ఆడ్డుకుంది మాటను అటునాన్న. యిటు మీరూ - మధ్య నా బ్రతుకు." పెద్ద పిడుగు పక్కల్లు చప్పుడయ్యింది. పగటి నిద్రలోంచి హఠాత్తుగా లేచి కూర్చుంది, రాజలక్ష్మి. చేతికి కాటుకతో తడిసిన కన్నీరు గుర్తుగా అంటుకుంది.

లేచి వీధిలోకి వచ్చి చూస్తే తాళం వేసిన శేషు గది కన్పించింది,

దూరంగా వస్తున్న తండ్రిని చూసి. లోపలకు వెళ్ళిపోయింది రాజలక్ష్మి. రాజశేఖరంగారు వీధిగుమ్మాం మెట్లు యెక్కుతూంటే, పోస్టుమేన్ తీసుకు వచ్చి వుత్తరం యిచ్చాడు. అది వెంకాయమ్మగారు విజయవాడనుంచి వ్రాసిన కార్డు. అది చదివి అర్థం కాక, యెవరో అనుమానిస్తోన్నట్టు వ్యథచెంది వాకిట్లో కూలబడి 'అమ్మా' అని పిల్చాడు. రాజలక్ష్మి వచ్చింది. చేతిలో వుత్తరంతో తండ్రి పసివాడులా కన్పించాడు.

ఆయన "చూడమ్మా, యిది" అన్నాడు మరేమనకుండా.

జుట్టు యెడం చేత్తో పైకి సరిచేసుకుంటూ వుత్తరం చదవడం మొదలు

పెట్టింది. ఆ చెయ్యి నుదిటిమీద, అక్కడనుంచి గుండెలమీదకు మార్చడం తప్పించి యెక్కడ దాచుకోవాలో తెలియలేదు ఆ అమ్మాయికి. "అప్పుడు యిష్టపడ్డవాడు' అంటూ వెంకాయమ్మగారు వ్రాసిన మాటలు తీవ్రంగా తగుల్తున్నాయి. భవిష్యత్‌పట్ల తనలో మిగిలిన ఆఖరి ఆశ, పిడుగుల్లో మెరుపుల్లో పడి విలవిల్లాడుతూ కన్పించింది శశికళ

18

తులసికి పెళ్ళి సంబంధం మాట్లాడి రావాలని భుజంగరావుగారూ, దక్షిణామూర్తిగారూ కలిసి తుని వెళ్ళారు. వాళ్ళు వెళ్లేసరికి పెళ్ళి కొడుకు తండ్రి గౌరవంగా కూర్చోబెట్టి చాలా రకాల ప్రశ్నలువేశాడు. చాలావాటికి దక్షిణామూర్తిగారే సమాధానాలు చెప్పాడు. భుజంగరావుగారు మాత్రం అమ్మాయి చదువుకుందనీ, కాలక్షేపంకోసం వుద్యోగం చేస్తోందనీ చెప్పాడు.

"అమ్మాయి వుద్యోగం చేస్తోందా" అన్నాడు. అయన అసలు ఆడది వుద్యోగం చెయ్యగల్దా అనే ఆశ్చర్యార్థకంతో.

"మీకు యిష్టమయితే పెళ్ళిఅయిన తర్వాత కూడా చేస్తుంది" దక్షిణామూర్తిగారు నవ్వుతూ అన్నాడు.

పెళ్ళివారు ఆ మాటలకు నవ్వలేదు. పెళ్ళి కొడుకుమాత్రం తప్పనిసరి అన్నట్టుగా నవ్వాడు.

"మీరు యెప్పుడు వచ్చేదీ చెబితే" అన్నాడు భుజంగరావు.

"నేను మీకు వుత్తరం వ్రాస్తాను."

భుజంగరావు బయటకు రాగానే "వీళ్ళ వరసచూస్తే నాకు నమ్మకం కలగడంలేదు. తులసి వుద్యోగం చేస్తోందంటేసంశయించారు. చూశారో లేదో"

ఆయనేం మాట్లాడలేదు.

"తొందరపడి వుద్యోగంలో జేర్పించాం. యిదో "డిస్‌క్వాలిఫికేషన్" అవుతుందేమో."

"అదేంలేదు."

యిద్దరూ స్టేషన్‌వైపు నడుస్తూంటే వెనకగా 'భుజంగరావుగారూ' అని పిలుస్తూ దగ్గరకు వచ్చాడు. భుజంగరావు చూశాడు. గోపాలరావు ఆయన హెడ్మాష్టరుగా పనిచేసే రోజుల్లో గోపాలరావు అసిస్టెంట్‌గా వుండేవాడు.

"చాలా కాలానికి మిమ్మల్ని చూశాను - గురువుగారూ కులాసానా" అన్నాడు గోపాలరావు నమస్కరిస్తూ.

భుజంగరావు నవ్వుతూ "యిక్కడ వుంటున్నారా" అన్నాడు.

ఆ తరువాత సంభాషణలో దక్షిణామూర్తిగారిని పరిచయం చేశాడు,

"మరి వెడదామా" అన్నాడు దక్షిణామూర్తి.

"అలాకాదు గురువుగారూ, మీరు మా యింటికి రావాలి" అన్నాడు గోపాలరావు ప్రాధేయంగా.

"తిరిగి వచ్చినప్పుడు వస్తాను.... యిప్పుడు...."

"మిమ్మల్ని చూసి పదేళ్ళయింది. యీ వొక్కరాత్రీ యిక్కడ గడపండి మీ తరపున కుక్కుటేశ్వరస్వామిని నే ప్రార్థిస్తాను. మీరులేని లోటు మీతో పాటు నేనూ వచ్చి తీర్చుకుంటానని. సరే నా" అన్నాడు.

భుజంగరావు కాదనలేకపోయాడు. గోపాలరావు ఆప్యాయత అంతఃకరణా ఆయనకు అవగతమైనవే. అందుకే దక్షిణామూర్తితో అన్నాడు.

"పాత స్నేహం. ఆ బంధం తప్పించుకోవాలన్నా కుదరనిది" దక్షిణామూర్తిగారు నవ్వుతూ వెనక్కి తిరిగారు.

భుజంగరావుగారిని చూడగానే గోపాలరావు భార్య ఇందిరమ్మ-

"అన్నగారూ, క్షేమమేనా" అని మొదలుపెట్టి యింట్లో అందర్నీ పేరు పేరునా అడిగింది.

భోజనాల దగ్గర అందరికీ వడ్డన చేసింది గోపాలరావు పెద్దకూతురు కనకమహాలక్ష్మి.

"కనకం, మామయ్యగారు, గుర్తున్నారే" అంది ఇందిరమ్మ.

"వూ"

"మా పెద్దది. యీ జ్యేష్ఠలో దీని పెళ్ళి కానిచ్చెయ్యాలనుకుంటున్నాం"

"మా పీకలమీద కూర్చుందండీ అన్నగారూ. మీరు కూడా దృష్టిలో వుంచుకోండి" అంది ఇందిరమ్మ ఏదో ఆలోచన తట్టి.

తులసి పెళ్ళి చేశారా."

"లేదండీ."

పక్కనే కూర్చుని అన్నం తింటున్న గోపాలరావు ఆఖరికొడుకు చటుక్కున తుమ్మాడు. భుజంగరావు అదోలా ఆ కుర్రాడివైపు చూశాడు. ఇందిరమ్మ 'వెధవకానా' అని తిట్టి నీళ్ళు వాడినెత్తిన పోసి "యే వూళ్ళో పుట్టావు దేవుడి పేరేమిటి" అని అడిగింది, ఆ అబ్బాయి. 'విశాఖపట్నంలో పుట్టానని' చెప్పి "దేవుడి పేరు మర్చిపోయానమ్మా" అన్నాడు.

దక్షిణామూర్తి యీ తంతు చూసి నవ్వుకున్నాడు. మనిషిలో జన్మస్థలం గురించిన చింత, దైవం గురించి ఆలోచన మాసిపోకుండా యిటువంటి చక్కని చిట్కాలు ప్రవేశపెట్టిన పెద్దల్ని తల్చుకుని భుజంగరావుగారి వైపు చూశాడు.

భోజనాల తర్వాత గోపాలరావు, భుజంగరావుగారూ వుద్యోగంచేసే రోజుల్లోని విశేషాలు గుర్తు చేసుకుంటు న్నారు. దక్షిణామూర్తిగారు ఆకాశం మీద మేఘాలు చేసే అల్లరి గమనిస్తు న్నాడు.

ఉదయం వెళ్ళిపోయేముందు దక్షిణామూర్తి భుజంగరావుగారు గమనించకుండా గోపాలరావుతో రహస్యంగా అన్నాడు.

"భుజంగరావు గారబ్బాయి; యీ యేడాది బి. ఏ. పరీక్షలకు వెళ్ళాడు. మీ కనకానికి యీడేమో ఆలోచించండి" అని ...

గోపాలరావు క్షణం మాట్లాడలేక పోయాడు. తన మనసులో బాధనంతా కొన్ని గంటల పరిచయంతో ఈయ నెలా పసిగట్టగలిగాడా అనే విస్మయంతో కృతజ్ఞతగా ఆయనవైపు చూశాడు.

దక్షిణామూర్తి తిరిగి అన్నాడు.... "ఆయనగారికి కూడా తులసి పెళ్ళి భారంగానే వుంది."

ఆ మాటల్లో అంతరార్థం కొంత అర్థమయ్యింది గోపాలరావుకు. వాళ్ళిద్దర్నీ రైలు యెక్కించి తిరిగి వస్తూ గోపాలరావు తన స్తోమత గురించి ఆలోచించుకుంటున్నాడు. కనకం పెళ్ళి పేర తనెంత ఖర్చు చెయ్యగలడో ఆలోచించుకుంటే ఆయనకు చీకటి; ఆ చీకట్లో భార్య మెళ్ళోని నాలుగు పేటల చంద్రహారం; రెండు జతల వంకీ గాజులు; సంసారం చెద అంటుకుని హరించుకుపోగా మిగిలిన అరెకరం పొలం తళుక్కున మెరిశాయి ..తిరిగి అదే చీకట్లో యెదుగుతున్న కొడుకూ; ఆఖరిపిల్ల ప్రభావతీ నీడలు వంకరగా కన్పించడం మొదలుపెట్టాయి.

కనకం పెళ్ళి గురించి ఆలోచించి విసుగుపుట్టిన వెంటనే ఆ ... ప్రతిసారీ భగవంతుడు జ్ఞాపకం వస్తాడు.



స్టాకిస్టు: సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్, రాంగోపాల్ వీధి, విజయవాడ-1

అలాంటిది ఈ రోజు మాత్రం "యేమైనా సరే కనకాన్ని భుజంగరావు గారి కోడల్ని చెయ్యాలి. అదొక్కటే దారి" అనుకున్నాడు.

రైల్లోంచి కనిపించే చీకటి వెలుగుల మిశ్రమ స్వరూపాన్ని చూస్తూ, దక్షిణామూర్తిగారు అన్నారు....

"గోపాలరావుగారు-వారి కనకాన్ని మీ శేషుకు యివ్వాలనుకుంటున్నారట" అన్నాడు అన్నీ దాచిపెట్టి.

"ఆ" అన్నాడు భుజంగరావు.

"యేం ఆశ్చర్యపోతున్నారు"....

"అదికాదు. మీరు అలా అంటే యెలా? తులసి మాటో మరి" అన్నాడు పేలవంగా.

"అది జరుగుతుంది"...

దక్షిణామూర్తిగారి మాటలు ఆయనకు చాలాసార్లు తికమక పడితేగాని అర్థంకావు ... అందుకే భుజంగరావుగారు ఆలోచిస్తూ వుండిపోయాడు, మౌనంగా....

* * *

పరీక్షలు ముగించుకు వచ్చిన శేషుకి తులసి సంబంధం గురించి చూచాయిగా చెప్పి లలితమ్మగారు అంది...

"యెంత కాలం అని వుద్యోగం చేస్తుంది? అది....దానికి పెళ్ళి అవ్వాలంటే యేదో దారి వెతకాలి కదా"....

"అవును"

తులసి పెళ్ళి సమస్య తండ్రి వెలా కృంగదీస్తోందో అతనికి తెలియనిది కాదు. యీ విషయంలో తను చెయ్యగలిగిందేమిటని ప్రశ్నించుకోలేదు యెప్పుడూ. ప్రశ్నకు యెదురయిన ఈ రోజు, తన ముందున్న భయంకరమైన అనుభవాల తెరవెనుక జీవితం లీలగా తొంగిచూసి సాగింది. యేది యేమైనా తను అక్కయ్యమార్గం సుగమం చెయ్యాలి. ఆ పనిచేసేశక్తి తను సంపాదించాలి!! గోపాలరావుగారి కూతురి ఛాయారూపం, తన భార్యగామారి, తులసిని వోదారుస్తోన్నట్టు వూహించుకుంటే, ఆ వూహ తనకు అందడంలేదు. బాధ్యత పేర వో స్త్రీ గురించి త్యాగం చెయ్యగలదీమా, తుదివరకూ మనస్ఫూర్తిగా నిలబడే ధైర్యం తనలో వున్నాయో లేవో అవగాహన కావడంలేదు. కైలాసరావు ఈ విషయంలో యే సలహా యిస్తాడో తెల్సుకోవాలనిపించింది. మరునాడే తునినుంచి గోపాలరావు వొచ్చి లాంఛనప్రాయంగా శేషుని చూసి భుజంగరావుగారినీ, లలితమ్మగారినీ తుని ఆహ్వానించాడు. తులసి గదిలోంచి బయటకు రావడానికే సిగ్గుపడింది.

"వారి అమ్మాయికి యే సంబంధం స్థిరపడకుండా" దక్షిణామూర్తి మాటని మధ్యలోనే ఆపేశాడు. ఆయనా వూహించలేదు - గోపాలరావు అంత త్వరలోనే వస్తాడని.

"మాటలన్నీ పూర్తయితే మీ యిష్టం వచ్చినంతకాలం ఆగుతాం. నా ఆనందం గురించి రండి, చాలు" అన్నాడు గోపాలరావు.

సాయంకాలం కైలాసరావు ప్రక్కనే పాన్పులో కూర్చుని, ఎక్కడికో ఆలోచిస్తున్నాడు శేషు.

"మీకు పెళ్ళివారొచ్చారట."

"యిలా జరుగుతుందని నేనెప్పుడూ అనుకోలేదు. పైగా అదెంత బాధపడి వుంటుందో?? నాగురించి యేమను కుంటుందో."

"వో విధంగా నిజమే. అయినా ఆడవారివైపునుంచి ప్రారంభిస్తే పూర్తిగాని యీ మహాయజ్ఞానికి, మగవాడే ముందు బలి కావాలేమో...."

"అంటే...."

"ఆడపిల్లలకు కట్నంయివ్వాలి...." అలా యివ్వని రోజు పెళ్ళికాదు. పైగా బ్రహ్మచారిణిగా వుండడం పెద్దనేరం కాబట్టి యీ తంతు అయిందనిపించుకోవాలంటే అన్నగారో, తమ్ముణ్ణో యజ్ఞపశువులుగా ముందు అమ్మకానికిపెట్టి, ఆ క్రయాన్ని ఆడదానిమీద యిన్వెస్ట్ చెయ్యడం...."

"కట్నం తీసుకోవడం తప్పు అని చెప్పి ముందు మనమే చెయ్యిజారితే" కైలాసరావు నవ్వుతూ అన్నాడు.... "మీ అక్కయ్యను కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకునే ఆదర్శ యువకుడు ముందుకు రానంతకాలం నువ్వూ ఆ ఆదర్శాన్ని పాటించనక్కరలేదు.... నీసుఖం తరువాత యెదుటివాడి సుఖం. కాకపోయినా నీ దుఃఖం తీరకుండా వొకరికి నువ్వు ఆనందానిచ్చినా అది నీలో చాలాకాలం నిలబడదు. ఓ రోజు ఆ దుఃఖం నిన్నే ముంచేస్తుంది పైగా మన సంఘంలో, కులాలూ, వర్ణాలూ, శాఖలూ, యిలాంటివి రకరకాలుగా విత్తులు వేసుకుని. వేటికవి మహావృక్షాలుగా యెదిగి పోతున్నాయి. వొకటి మరొకదాన్ని పట్టించుకోదు - పొట్లపాదుకు బొంగు గిట్టనట్టు. అలాంటిది యీ వృక్షాలను, వరకట్నం పుచ్చుకోకూడదనే చిన్న ఆదర్శం పుచ్చుకుని నరకడం మొదలు పెడితే, ఆ యుద్ధం విరిగిపోవటం తటస్థిస్తుంది. లాభంలేదు. మనకు యిప్పట్లో మేలు చెయ్యాలని మాక్కులూ శాసనాలూ చాలా వున్నాయి. మన దేశంలో ప్రస్తుతం. అవి మాట్లాడుకుండకు మాత్రమే వుపయోగపడతాయి."

"నాకిప్పుడు వివాహం యిష్టం లేదనుకోండి. అప్పుడేం చెయ్యాలి?"

"యెందు కిష్టంలేదు."

"వాట్టినే" అన్నాడు. కైలాసరావు తిరిగి ప్రశ్నించలేదు.

తిరిగి శేషు అన్నాడు. "అసల
మీ దగ్గరకు వచ్చిన కారణం వేరు'
అంటూ మొదలుపెట్టి తనకూ రా
శేఖరంగారికి రాజలక్ష్మికి వున్న
చయం, దుర్గ సంగతీ అన్నీ చెప్పి

"కైలాసరావుగారూ, యిప్పు
యెదుర్కొంటున్న సమస్యలు
జీ వి తం ప ట్ల నిర్ణీతాభిప్రాయా
అకలూ వున్నాయి. యిటువంటి
యంలో నేనేం చెయ్యాలి."

"గట్టి చిక్కుల్లోనే వున్నా
యింతకీ ఆ అమ్మాయి మిమ్మల్ని
నమ్మిందా."

"నమ్మించాను."

"వారి నాన్నగారు?"

"కొంత అనుమానం వుండొచ్చు."

"రాజలక్ష్మిని పెళ్ళిచేసుకోగలిగినా,
ప్రేమించిన ఆ మనిషినుంచి డబ్బు
ఆశించి, తులసి పెళ్ళికి సహాయం
చెయ్యగల ధైర్యంవుందా మీలో?
అలాకాకుండా మీ స్వార్థం చూసుకుని
వూరుకుంటారా??"

శేషుకి ఆ విషయం కొత్తదిగా
కనిపించింది.

"నేనెప్పుడూ యీ విధంగా ఆలో
చించలేదు."

"అయితే ఆ లో చిం చం డి"
అన్నాడు కైలాసరావు నవ్వేసి లేస్తూ.
యింటికి వచ్చి ఆలోచిస్తే శేషు
యెదుర్కొంటున్న సమస్య కైలాస
రావుకు వో చిక్కుప్రశ్నలాగే తోచింది.

మని
అన్నీ గు

యీ వూరు
అతని ఆలోచన జయి
ష్యులిద్దరూ ఆడవాళ్ళే. కావేరి,
యిద్దరూ దురదృష్టవంతు
నవ్వుతూ కనిపిస్తారు. తిరుగుతారు.
పరిస్థితుల్ని కొంత వరకూ యెదు
ర్కొంటూనే వున్నారు. కానీ విధి
అనేది వాళ్ళకే యెదురు నిలుస్తోంది.
మధ్యస్తంగా జీవనజ్యోతి అడుగంటిన
కావేరి. యింకా బ్రతుకు మొదటి
పాదంలోనే అవకాశాలు తక్కువయి
ప్రశార్థకంలా, ఖాళీ ప్రమిదలా, బ్రతుకు
తున్న తులసి.


అతనికి తులసిని చూసినప్పుడల్లా
కొత్త కలలు కనడం అలవాటయ్యింది.
మరీ అభిమానిస్తున్న మనుష్యులకు
అదృష్టం కలిసొచ్చి ఆనందాలు పొంది

కట్టి, కంచె వేసి నీరుపోసి పుక్కిలింత లతో పూవులు పూయించగల వ్యక్తి తులసే. 'భగవంతుడు అన్నయ్యను తనదగ్గరకు తీసుకు రాగలిగితే' అనుకున్నాడు. చాలా రోజుల్లాగే; ఆరోజు కూడా వెంటనే లేచి మరో పెద్ద పత్తరం వ్రాశాడు అన్నగారికి ఎంతో ఆశతో.

* * *

పెళ్ళి కూతుర్ని చూసుకుందుకు శేషు తుని వెళతాడేమోనని భయపడింది తులసి. తల్లి తమ్ముణ్ణి ప్రాధేయపడుతూంటే "యిప్పుడు పెళ్ళి యేమిటమ్మా" అని శేషు అంటాడనుకుంది అతను మౌనంగా వినడం ఆమెకు యిష్టంలేదు. ఆ మౌనమే శేషుని తుని తీసుకువెళ్ళి అక్కగారి భవిష్యత్ చూపించి పెళ్ళికి వొప్పుకునేటట్టు చేస్తుందని కంగారు పడసాగింది. అది యింటికి సంతోషదాయకమవొచ్చు. కానీ తనకది భరించలేని బాధే. అదే తులసిని నిన్నటి నుంచీ వేధించుకు తింటూన్న సమస్య శేషుతో సమయం చూసి అనాలనుకుంది.


"నా గురించి నువ్వీ పెళ్ళి చేసుకోనక్కరలేదు. కొంతకాలం నేను యిలాగే వుద్యోగం చేస్తాను; నీ సంగతి నువ్వు చూసుకో" శేషుని మరీ అవకాశం వచ్చినప్పుడు రాజలక్ష్మి గురించి ప్రశ్నించాలని వుంది. కానీ వో అక్క



లిపెన్సా

వాడండి

DZ-1613 CR-TG



య్యాగా తను యెలా తమ్ముణ్ణి ప్రశ్నించాలో ఆమెకు అర్థంకాలేదు.

"యిప్పుడు తనకోసం గోపాలరావు గారమ్మాయిని మెందుకు చూడాలి. తనకిష్టంలేదని నాన్నతో చెప్పెయ్యకూడదూ!" ఆవిధంగా ఆలోచించిన కొద్దీ తులసికి శేషుమీద కోపం రగలడం మొదలుపెట్టింది.

అసలు తనకి వ్యర్థత్యాగాలు చేసే వాళ్ళంటే భయం, అసహ్యం కూడా తమ బ్రతుకుని బాగుచేసుకోవడం తెలియని వాళ్ళు. చూట్టూ యెవరి బతుకూ కూడా బాగుచెయ్యలేరు. అంతిమంగా అది వ్యక్తుల మధ్య అంతర్యుద్ధానికే దారి తీస్తుంది.

శేషు తనతో మాటమాత్రం చెప్పకూడదా ....?? యీ విషయంలో తన అభిప్రాయం అడగడానికి ఎవరూ ముందుకు రారేం?? తను వెళ్ళి చెబితే తనకి శేషు పెళ్ళి జరగడం యిష్టం లేదని - అందుకే చెబుతోందనీ అనుకుంటే. యేం చెయ్యాలో తెలియలేదు, తులసి యెంత ఆలోచించినా.

19

శేషు దుర్గని కాదన్నాడని వెంకాయమ్మగారికి తెలియడం మూలంగా ఆ యింట్లో వచ్చిన మార్పుల్లో మొదటిది- వెంకాయమ్మగారు తన్నో మనిషినని మర్చిపోవడం. రెండోది యెదటి వాళ్ళనికూడా మనుష్యులుగా జమకట్టి

ప్రవర్తించలేక పోవడమూనూ. తీవ్రత అనేది మనిషిలో నిండుగా ప్రవహించడం జరుగుతోన్నప్పుడు ఆ తాకిడికి యెవరో వొకరు బలికాక తప్పదు కాబట్టి, అందుకు అరుంధతినే మొదట శిక్షించడం మొదలు పెట్టింది వెంకాయమ్మగారు.

అరుంధతి యేపనిచేసినా, చేస్తున్నా ఆమెను నానాచివాట్లూ పెడుతూ వుండేది. పుట్టింటి వాళ్ళని రంగంలోకి దింపి, పరోక్షంగా తిట్టిపోసేది.

నిజానికి తమ్ముడు చేసినపనికి అరుంధతే బాధపడింది. సిగ్గుపడింది. ఆ అమాయకత్వంతోనే అత్తగారికి జరిగింది చెప్తా. అయినా ఆమెకు అర్థంకాంది వొకటే - వాడు చేసిన దాంట్లో తన ప్రమేయం యెంతవరకూ అనేది!!!

"నువ్వూ, మీచెల్లెమ్మా కలిసి అతగాణ్ణి మార్చారు. అప్పుడు యిష్టంగానే వుండేవాడు. అయినా ఆ రాజశేఖరం మీకు చుట్టమా. నేనూ నా కూతురూ కాకపోయామా."

అరుంధతి అత్తగారి మాటలు భరించలేక భర్తతో చెప్పుకుని బాధపడేది. చెల్లెలి పెళ్ళి పరిష్కారానికి రాబోతోందని యింతకాలంనుంచీ తల్లితోపాటు అతనూ వూహించుకున్నాడు. కానీ యివాళరోజు యేదో కారణాన్న అది తిరిగి మొదటికే రావటంతో తన బాధ్యత రాక్షసరూపంలో కన్పిస్తూ దానిముందు మంత్రించబడ్డ చిన్నమనిషిలాంటి తనరూపం, పమరతా, దాని ఫలితాలూ కన్పించి "ఛీ, ఛీ, వెధవబ్రతుకు" అనుకున్నాడు.

"అవును దానిపెళ్ళి మాకు మాకు బరువుగానీ, మీకా" అన్నాడు తీవ్రాగ్గా.

"అయితే మాత్రం మేంవాడికి చెప్పి పెడతామా యేమిటి,"

"కాదనమని అనక్ఖరలేదు. ఆయనగారి చేష్టల్ని వెనకేసుకొస్తే సరి" వారంక్రితం అప్యాయంగా అత్తగారు తన ఆరోగ్యం గురించి తండ్రికి వ్రాయించిన వుత్తరం గుర్తొచ్చి అంది.

"ఆపరేషన్ మానుంచేశారు..." అని.

"రామాయణంలో పిడకలవేట యిదొకటి నా ప్రాణానికి."

"అవును. నా ప్రాణం యెవరికి కావాలి. మీరుకూడా నేను పోవాలనే చూస్తున్నారు."

"నన్ను విసిగించకు, వెళ్ళు."

అంత జరిగినా అత్తగారిముందు ఆ విషయాన్ని కదపడం మానలేదు,

"నాకు తెలియదు. మీరిద్దరూ యే గంగలో దిగినాసరే" అంది

అరుంధతి అమాయకంగా చూసింది.

"నలుగురు ఆడపిల్లల్ని కన్నావు తండ్రి రుణం తీర్చుకుందుకు వొక్కడూ

తేజంజాపోయే" భోజనం చేస్తున్న కామారావుకు వినపడాలనే అంది.

"దానిపెళ్ళి మొదటి కొచ్చిందిగా- అది కానిచ్చి తిరిగి యిది యేద్వొచ్చు" తిరిగి ఆవిడే అంది.

దరిద్ర యీ వారంరోజులూ చాలా విషయాల్లో కలుగజేసుకోవడం మానివేసింది. పైగా తన మానసిక పరిస్థితి తనే తెల్పుకోలేనంత డీలా పడిపోయింది.

అరుంధతి విప్పి చెప్పలేకపోతోంది గానీ - పిఠాపురంలో డాక్టరు చెప్పిన తర్వాత, విజయవాడ వచ్చినప్పటి నుంచీ గుండెల్లో బెంగగానేవుంది. రాత్రవుతోంటే చెప్పుకోలేని భయం, భగవంతుణ్ణి తల్చుకుని రామారావు కోర్కెను తీర్చేది. పగలు అత్తగారి ముందు వాపోతూనేవుంది.

తలచిప్పుకోలేని పరిస్థితులు. యీ కల్లోల పెళ్ళిధారం, పగలంతా చీదరగా వుంటే, తండిగ్దావస్థలో తట్టుకోలేక రామారావు యే రాత్రివేళో ఆనందం కోసం అర్రులు చాచేవాడు, దాంతో అరుంధతి పరిస్థితి మరీ వికృతంగా వుండేది.

ఇట్టా ఆనందాలు విస్తృతంగా పరచబడి తీరికలేని కార్యక్రమాలు వుండే శరీరానికి "సెక్సుధ్యాస" పెద్ద యెక్కువగా వుండకపోవచ్చు. యెటు చూసినా చికాకే కనిపిస్తే, పరిస్థితుల్ని తట్టుకోలేకపోతే ఆఖరి హక్కుగా కన్పించి, కనీసపు హక్కుగాతోచే మనిషిలో సెక్సువాంఛ విజృంభించి అదొక్కటే మనిషి ఆంతిమ రిలీఫ్‌గా మిగుల్తుంది.

అందుకేనేమో, కష్టాలు అనుభవిస్తున్న వాళ్ళకూ, లేమితో బాధపడే వారికే యెక్కువ సంతానం కలగడం జరుగుతూ వుంటుంది, దీన్నే రోజూ ప్రపంచచరిత్రకూడా రుజువుచేస్తోంది. తప్పు అమితంగా వున్నవారికీ మరీ తృప్తితో జీవించే వారికి సంతాన యోగం వుండదు. అరుంధతి అత్తగారు యే మాటకు సమాధానం చెప్పక పోతే వోరోజు అంది.

"నేను పిఠాపురం వెడతాను. దాని గురించి వాన్నతో చెప్తాను."


యీవిధంగానైనా తను భర్తకు కొంచెం దూరంగా వుండొచ్చుననే వుద్దేశంతో.

"నువ్వు చెబితే వినేవాళ్ళు ఆక్కడ

---

* ఒక పెద్ద హాలీవుడ్ నటుడు భార్యకావాలని పేపర్లో ప్రకటించాడు : ఓ నాల్రోజుల్లో 1000 అప్లికేషన్లు వచ్చాయి. — "నా భార్యను తీసుకో" అని।

రూ. 10,000 పొదుపు చేసి ఏటేటా రూ. 600 పోగొట్టుకొన్న కృషీవలుని గూర్చి విన్నారా ?



ఆయన డబ్బును స్టేట్ బ్యాంకులో ఉంచి, ప్రతి యేడు దాని మీద వచ్చే వడ్డీతో చేరి ఆ డబ్బు ఎలా వృద్ధియవుతుందో ఆయనకు బోధపరిచి, బ్యాంకులో డబ్బు ఉంచేటట్లు ఆయనను ఒప్పించేటప్పటికి, బ్యాంకు ఉద్యోగి, ఆయన పబ్లిసిటీ బృందంతో నాలుగైదు సార్లు ఆ రైతు చుట్టు తిరగవలసి వచ్చింది.

అయితే, బ్యాంకువారు చెప్పిన పద్ధతి తనకెంతో లాభదాయకమని ఆ కృషీవలుడు నమ్మగానే ఆదున ఆఫీసర్లను తన పొలములోనికి తీసికొనిపోయి, దాచిన చోట గుంట త్రవ్వి రూ. 10,000 బైటికి తీసి, స్టేట్ బ్యాంకులో తన సేవింగ్సు అక్కౌంటు తెరచి, అందులో తన డబ్బును భద్రము చేసెడు.—పి.టి.ఐ.

రైతు లాగే రూ. 10,000 మీద ఏటేటా వచ్చే రూ. 600 వడ్డీ పోగొట్టుకొంటూ ఉన్నట్లైతే... ఆ రూ. 10,000 కూడా పోయేవే. చెదలుకు డబ్బు విలువ ఏం తెలుస్తుంది? రూపాయి కాగితాలు కూడా తినేసేవే. మీరు ఆ రైతు అంత అదృష్టవంతులు కాకపోవచ్చు. మీ ధనము స్టేట్ బ్యాంకులో దాచుకోండి. దేశమంతటా 2,300 ఆఫీసులున్న [illegible] స్టేట్ బ్యాంక్, దాని సబ్సిడియరీలు అందరికి అందుబాటులో ఉంటాయి.

స్టేట్ బ్యాంక్ ఉద్యోగులు దూరంలోనున్న గ్రామాలకు సహితము పోయి, గ్రామ [illegible] నడిపించి, వారికి సేవ చేయుటకు సిద్ధంగా ఉంటారు. స్టేట్ బ్యాంకుతో పొదుపు చేయండి.

[illegible] ; మీ డబ్బును దాచవద్దు. అది పదిలంగా ఉండి వృద్ధి అయ్యేటట్లు స్టేట్ బ్యాంకులో ఉంచండి. మీకు మీరు సాయం చేసికొని, దేశానికి కూడా సహాయం చేయండి.

స్టేట్ బ్యాంక్ సేవ నిమిత్తం

వున్నారని" వేళాకోళంగా అన్నాడు రామారావు.

"కాదు. నన్ను వెళ్ళనివ్వండి."

దుర్గ యీ కబుర్లన్నీ వింటూనే వుంది....కొన్ని విషయాలు వినకూడదనుకున్నా ఆమె చెవిని పడుతూనే వున్నాయి....వదిన బ్రతుకు గురించి, తల్లీ అన్నగారూ కలిసి తేలిగ్గా మాట్లాడ్డంలో అర్థంఆమెకు వెగటుకల్గించేది.

తను శేషు గురించి చెప్పిన విషయాలు, వదిన సరాసరి వెళ్ళి తల్లితో చెప్పిందని తెలియడంతో, ఆమె అమాయకత్వానికి జాలిపుట్టింది.... వదిన్ని తనమూలంగా వాళ్ళు సాధించడంలో అర్థం గోచరించలేదు.... దానికితోడు అన్నగారుకూడా తల్లిమాటకు వత్తాసు పలకడం, ఆవిడ చెప్పిందానికి తలూపడం కోపం కూడా తెప్పించేది-దుర్గకు.

దుర్గ అన్నగారి దగ్గరకు వెళ్ళేసరికి తల్లి అంటున్నమాటలు విన్పించాయి.

"వెళ్ళనీరా, యిదెంత చేసుకువస్తుందో చూద్దాం"

"అన్నయ్యా"....దుర్గవచ్చింది.

"యేమిటే...."

"మీవదిన పిఠాపురం వెడుతుంది" తల్లి చెబుతోంది.

"యెందుకు వెడుతోందో నాకు తెలుసు ..." అంది. ఆ మాటల్లో ఆత్రుతా, ఆశా లేకపోవడంతో రామారావు కనుబొమ్మలు కలిశాయి. ..

"వదిన్ని రాయబారం పంపిస్తున్నానని నువ్వనుకున్నా నిజం నాకుతెలుసు. వచ్చే జవాబూ తెలుసు...."

"యేమిటే నీ మాటలు .... జవాబేమిటి...."

దుర్గ కోపంగానే అంది...."నువ్వు చెబితేభరించలేవు....భరించలేకపోకాబట్టి అమ్మతో చెబుతావు. ఆ పైన ఇద్దరూ కలిసి వదిన్ని నా మూలంగా సాధిస్తారు...."

"నీకుగాని పిచ్చెక్కిందేమిటి;అవ్వ" వెంకాయమ్మగారు నోరునొక్కుకుంటూ లోపలకు వెళ్ళింది....

"అలా జరిగినా బాగుండేది...."

"ఆ, శేషు...."

అన్నగారి మాటల్ని అడ్డుకుంటూ అంది...." అతని విషయంకాదు. ముందు మీ గురించి ఆలోచించుకోండి...."

"అంటే...."

"అన్నయ్యా"అంది వుద్వేగంతో, యెటూ వుత్సాహంలేని కంఠంతో....

రామారావు దుర్గని తేరిపారి చూస్తూనేవున్నా, యెప్పుడు ఆమెకంటి పాపలో కన్నీటి చుక్క జనించిందో, కన్నీటిదీపం వెలిగిందో తెలుసుకోలేకపోయాడు.

"అప్పునన్నయ్యా" అంటూచెప్పడం మొదలు పెట్టింది దుర్గ.

[సశేషం]

ఏందారికి?

ఎమ్. రామకోటి

ఆ అర్ధరాత్రి.

విశ్వసాక్షి తెరచిన వెయ్యికళ్ళలా మూసిపోయే చుక్కలతో, చిల్లులుబడ్డ నల్లని చినీ చాందినీలా వుంది ఆకాశం. మగతగా అరగాక నిద్రలో గురక పెట్టే గుడ్డి రాకాసిలా గుర్రుమంటోంది సముద్రం. పొలికేక పెట్టే తీతిక్రలా కొండ గుండెల్లో దూరిన యీదురుగాలి వుండుండి కీచు గొంతు పిశాచిలా వెకిలి నవ్వు నవ్వుతోంది. వికటాట్టహాసం చేస్తోంది.

భారతికి పొద్దులు.

ఆ క్షణం వెయ్యికళ్ళ విశ్వసాక్షి రెప్పలార్చడం మరిచి తెల్లబోయేడు. చిక్కచచ్చి చుక్కలు మిణుకుమిణుకు మంటున్నాయి. ఆకలి చిచ్చుకి బెక్కి బెక్కి యేడ్చే అన్నార్తిలా, యీనిన పులిలా గురగురలాడుతోంది సముద్రం. దుర్వాశం పట్టు బిర్ర బిగుసుకుపోయిందిగాలి. నల్లమందు మేసిన ఏనుగుల మందలా, కాటుకరాసుల్లా తంగపడిపోయేయి కొండకోనలు.

కాలం ఎనుబోతు మెడలో కంచుగంటలు పన్నెండుమార్లు [illegible]న్నాయి. పగిలే అగ్ని పర్వతాల్లా కోటి శతఘ్నులు పటాల్ పటాల్మన్నాయి. మత్తువదిలిన జీవితం జూలు దులిపింది. ఆవులించి ఆశ రంకె వేసింది. నేం దద్దరిల్లింది. వింగివంగి వాలిపోయింది.

పసిడి పొలాలమీద పైమరచి దిబ్బున్న శాశ్వత కమతాలు మిడతల దండు తుళ్ళపడి పడమటి దిక్కుపట్టి యెగిరిపోయింది.

భారతిగుండె జల్లుమంది.

ఉషాబాల పందెపు గుర్రాల్లా రెపరెపలాడుతూ పావురాలు కిటికీకిటికీలో వెలుగులు చిలుకుతూ విచిత్ర విన్యాసాలు జరిపేయి. స్వస్తి స్వస్తిఅంటూ కువకువలాడి శాంతిలాస్యాలు చేసేయి.

భారతి కడుపు చించుకుంది. కాళ్ళ మీదపడిన పురిటి కందుని చూసి గుండె బండయిపోయి నిర్ఘాంతపోయింది.

భారతిమీద కాలం ముద్ర వెయ్యలేకపోయింది. ఒకనాటి చక్కదనాల ఛాయలింకా ఆమెలో పీతలైపోలేదు.

తీయనులో పరువం గరువం యింకా వాడిపోలేదు. కరిగే ఆ కళ్ళలో జీవనదులు పొంగుతాయి. అవి గంగా గర్భాలు, కాళిందీ సైకతాలు. ఆమె వడిచే వింధ్యాద్రి, మేరుధీర హిమవన్నగం చెక్కు చెదరని గుండె. విందుకుండ, మంచుకొండ. అందరికీ ధైర్యం. కొంగు బంగారం.

పరచుకున్న నిరాశలా, బట్టబయలు శరీరంలా, పులి చీల్చిన పాడియావు ఎర్రని మాంసం దొక్కలా. మిడతలు మెక్కి చవిటిపర్రలైన మాగాణీలు కనుచూపుమేర. గుండె దొలిచే భయం కరపిశాచపిండం కంటి ముందు. కొండంత భారతి కుంగిపోయింది. కొంగు బంగారం మగ్గిపోయింది, వాడి వడిలి వేలాడే ఒకనాటి పచ్చని ముంత తోరణంలా దిక్కు మాలి దీనంగా గుమ్మంలో వూగాడుతూ వెలితి చూపులు చూస్తోంది. అకస్మాత్తుగా జుత్తు నెరిసింది. పీచుకడుతోంది దీనుగై మూగచూపులు చూస్తోంది భారతి.

కళల వెలవగు మోము కలతెందుకు వహిందో! వెలలు నిండి తేలికపడ్డ తల్లి ఎందుకు వెలవెల బోతోందో!

ఆ మూగబాధ చూసి భరించలేక ఇరుగుపొరుగు వాళ్ళు నొక్కించేరు. వద్దంటున్నా భారతిని పక్కకి తొలగించి పురిటిలో ప్రవేశించేరు. మంచం మీద ప్రకృతి వైపరీత్యం చూసి స్తంభించిపోయేరు.

చేప మొప్పల చేతులు, మరుగుజ్జు కురచకాళ్ళు, వుందా లేదా అన్న మెడ. దానిమీద తలలేదు. పెద్దనోరు నేలా నింగీ తాకుతూ తెరచి యీసుకుంటున్న నోరు చంద్రుణ్ణి మింగబోయే రాహూలాగ, లోకాన్ని చప్పరించేందుకు మెలికలు తిరిగి యెగబాకే నాలుక. చెవులూ కళ్ళూ, ముక్కూ అన్నీ చిన్న చిన్న నోళ్ళు. విడ్డవీ విడతుబోన్నవీ అన్నీ నోళ్ళు. నోళ్ళు నోళ్ళు. ఒళ్ళంతా నోళ్ళమయం. నోటికి కోటి గొంతుకలు, కోటానకోట్ల నలభై యాభై కోట్ల గొంతుకలు. అలవోకగా జేసే అట్టహాసానికి లోకం గంగిళ్ళెత్తిపోతోంది. గుండ్రంగా, వుండ్రం ముక్కలా బలిసిన మువ్వన్నెల సముద్రపు చేపలా, ఆవులించేవృతాసుడిలా వుందా పురిటి పిండం, కుక్కలు మూలిగినట్టు, నక్కలు నవ్వినట్టు, తోడేళ్ళు యికిలించినట్టు కోటి గొంతుకలు విచ్చి చేసిన చప్పుళ్ళ గందరగోళం పిశాచగణ సమవాకారం, రాకాసిమూకల హాహాకారం. ఆ ఆవురు బావురు అరుపుల అర్థం అన్నీ భాషలలోనూ ఒకటే ఆకలి, అంతూ పొంతూలేని ఆకలి.

ఏవగించుకున్నారు. అసహ్యించుకున్నారు, చీదరించుకున్నారు, కంగారుపడి బెదిరిపోయేరు. అందరికళ్ళూ భారతి మీద పడ్డాయి. తలెత్తుకోలేక సిగ్గుపడి మొహం చాటేసుకుంది భారతి.

భారతిబిడ్డ - పిశాచపిండం దాను

రాన్ను ఎదగడం ఆరంభించింది. కరుకు మీసాలు పెంచింది. బెరకు వజ్రాల గోళ్ళ పంజా విప్పింది. విచ్చుకత్తు లాగ తళతళలాడే కోరలు తిప్పింది. అందినంతా కబళించేస్తోంది. భారతి యిల్లు గుల్లెయింది. ఒళ్ళుదొల్లయింది. రెక్కలు ముక్కలు చేసుకున్నా, కన్న బిడ్డకొక్క కబళంపెట్ట లేకపోతోంది. కడుపు చిచ్చు భరించలేక బిడ్డ బావురు మంది. ఊరు కంపించింది, గడగడ లాడిపోయింది. గాదులుతెరిచి రాకాసి నోరు మూయబోయేరు, గాదులు కరిగి పోయినా, ధాన్యరాసులు ఒక్కబుగ్గకి రాలేదు. ఒక్కపంటికిందకి చాల్లేదు. దిగులుపడిపోయింది వూరు, దిక్కు మాలిపోయింది. పంట పొలాలు బీడు వారిపోయేయి. పొయ్యిల్లో పిల్లులు పడుకున్నాయి. కుంభకర్ణుడిలా లేచి ఆ పిశాచం అందర్నీ ఫలహారం చేసే స్తుందేమోనని వణికిపోయేరు.

పెద్దరికం పుచ్చుకున్న పండితుడు పులులతో ఆడుకున్నాడు, అయినా పావురాలెగరేస్తున్నాడు. వెక్కిరించే పొలాల్ని చూసేడు, బక్కచిక్కిన పాలేర్లని చూసేడు, పగిలిపోయిన కుండల్ని చూసేడు, మాడిపోయిన మల్లె చెండుల్ని చూసేడు. అనాధల అసహాయపు చూపులు చూసేడు. పొగలూసెగలూ కక్కే మహమ్మారి రక్కసి పిండాన్ని చూసేడు.

"ఈ బకాసురుణ్ణి తరిమెయ్యాలి. యీ మహమ్మారిని మచ్చికచేసి భూ మట్టం చెయ్యాలి. దీని అంతుచూడాలి. ఎలాగ ఎలాగ?" అని ఘోరుమన్నాడు

"ఏం దారి మొర్రో" అని వెర్రి నోరూ బాదుకున్నాడు.

"ఇబ్బందుల్లోనే నిబ్బరంవుండాల .... ఆపదల్లోనే ధయిర్యంవుండాల."

తలెత్తి చూసేడు పండితుడు.

ఉగ్గాలవడికాసులు, తాతాజాలయ్య (అసలు పేరు జలగయ్య; అనోటా అనోటా అరిగిపో జలయ్య అయి పోయింది) చేతులు కట్టుకుని సుభా షితం వల్లిస్తున్నారు.

"సిత్తం సిత్తం ..దిగులడిపోతే ఏటీ సెయ్యనేం. ఏల్నోరు తల్చుకుంటే యిదెంత బాబూ" అన్నాడు దాలిమయ్య.

పద్దెనిమిదివున్న కుటుంబాలూ జమా జెట్టీలాగ పారాహుషార్ అని పండి తుడి చుట్టూ చేరేరు. ఆశ్చర్యపోయేడు పండితుడు "కాలికింద నేల కోసుకు పోతోంది. వూబిలో దిగిపోతున్నాం. ముందీ మహమ్మారి నోట్లోంచి బయట పడాలి. ఏం చెయ్యాలి?" అన్నాడు.

"పంట పెంచాలి. ఆదాయం పెర గాలి. అన్నంరాసులుపోగేసి అందరికీ బువ్వ పెట్టాలి" అన్నారందరు షావుకార్లూ.

"పెదబాబు సలవుండాలకాని తలో సెయ్యేస్తే. దాని సిగతరగా అదేటి సెయ్యగల్దు" అన్నాడు వడ్డికాసులు ముందుకొచ్చి.

"ఈ మహమ్మారికి వుపారంపెట్టి



చల్లాల్చాలి మీ యిష్టం. ఏం చేదాం చెప్పండి?"

"సిత్తం సిత్తం. అదే మనివిసేసు కుంటున్నాం. సవందరం పాలమ్యే సెలమేళ్ళు ఆకుమళ్ళకి మాల్లాల, ఒర కట్లు కట్టి గంగమ్మని అదుపులో పెట్టాల. కండయి కరిగి బంగారం కురవాల. ఆదే దారి దాంతోఅన్నీ సద్దుకుంటయి" అన్నాడు జాలయ్య.

"ఇంతమంది మనం రావఁదండులా వున్నాం....ఆమాత్రంచెయ్యలేఁవా?.... ఏంచేసినా మానినా ముందామహమ్మారి

గొంతుపిసకాలి" అన్నాడు పండితుడు కళ్ళొత్తుకుంటూ, కలిసొచ్చిన కల వాళ్ళని కౌగలించుకుంటూ.

"బారతమ్మబిడ్డనే!" అన్నాడు వడ్డి కాసులు.

"ఎంతమాటన్నావు కాసులూ .... అమ్మ సంతతినా?.... నేనన్నదది కాదయ్యాబాబూ .... అ బిడ్డనోటి అడుగున అవురావురుమనే రాకాసిని, మహమ్మారిని. మరిడమ్మని .... అ కంఠం కర్ణకఠోరం .... అన్నంతిని, మెత్తబడి శ్రావ్యంగా మంగళ గీతాలు పాడాలి....పీడ వదిలి భారతిబిడ్డ కళ కళ లాడాలి" అన్నాడావేశంలో పండితుడు గొంతు చించుకుంటూ.

పండితుడు గాడిలోపడ్డాడు. కాసులు మూటగట్టిన వడ్డికాసులూ, బాలయ్యా వగైరాలు సమయంచూసి వెనక్కి తగ్గేరు.

"ఏం మాట్లాడరేం?" అని లేచి నిల్చున్నాడు పండితుడు. అందరివేపూ చూసేడు.

"ఎలాగ? ఏడనించి తెచ్చెడతాం?" అని నసిగేరు షావుకార్లు.

"అదేనయ్యా....ఆలోచించండి... ఏదోదారి తియ్యండి....యింత అంగ బలం వుండీ ఏవీ(చెయ్యకపోవడం సిగ్గు చేటు"

"అంగబలం కండబలం చాల్తుందా బాబూ....అన్నిటికీ మూలం అర్థబలం వుండాలి" అంటూ ముందుకొచ్చేడు కలవాళ్ళ పురోహితుడు.

"అదీ వరస" అన్నారందరూ.

"అందరికోసం కొందరు ... వున్నంతలో చిన్నవెత్తు దాచకుండా మన బంగారం గుమ్మరిద్దాం .... బతుకులు బాగుచేసుకుందాం" అన్నాడు పండితుడు.

"అందరిదీ కలబోసినా ... మన దెంత....ఏ మూల్కి సరిపోద్ది ..పవంచరంలో కాకిరెట్ట" అని చుట్టకొరికి తుబుక్కున వుమ్మేడు వడ్డికాసులు.

"మరేందారి?"

"పొరుగోల్ల బంగారం మన పొలాలకి ఎరువెయ్యాల....అల్లదే మనపెట్టుబడి కలగా పులగం అయిపోవాల.. యీ లోగా ఏన్నిల్లకి సన్నిల్లలాగ తిండి దిగుబడవ్వాల".

"వాళ్ళని కూడగట్టుకోడం ఎలాగ? వాళ్ళు మనవేషు మొగ్గుతారా?"

"బేసుగ్గా మొగ్గుతారు"

"ఏం?"

"మన జట్టు పెద్దది మనం వెపరితో కలిస్తే ఆడు పెపంచకం పేలేస్తాడు....ఎవడితో కలిసిపోతావం అని యెయ్యి కల్లెట్టుకు సూస్తన్నరు..ఆం.. ఏటనుకుంటన్నరో యేటో"

చాకులాంటివాడు పండితుడు. చిన్న నవ్వు నవ్వేడు. అదాసంగతి అన్నట్టు, కాసులుగలవాళ్ళ మొహాల్లోకిచూసేడు. అందరివేపూ మొగ్గు తేసరే అను కున్నాడు.

"సరేవాళ్ళకి మన పరిస్తితి తెలియజెప్పడం వెలాగ?" అన్నాడు.

"ఆ బిడ్డని చూపిస్తేసరి"

"ఎందుకూ?!"

"జాలి తరంచూసి మూగుతారు.... జాలిపడి డబ్బులు రాలుస్తారు .... బిడ్డ కడుపేనా నిండుద్ది" అన్నాడు పెద్ది కాసులు.

"ఆ...బిడ్డని ఎరబెట్టి, యాచించమంటావా?....లేమిచూపి చెయ్యిజాపమంటావా!" అని కళ్ళెర్రజేసేడు పండితుడు.

షావుకార్ల పురోహితుడివేపు చూసేడు.

"బుద్ధుడు భిక్షాటనం చెయ్యలేదా బాబూ?" అన్నాడు పురోహితుడు మళ్ళీ ముందుకొస్తూ.

"మీరనేదీ....?" అని తెల్లబోయినాన్నేడు పండితుడు.

"పేదరికం, ఆకలిలేని దెక్కడ బాబూ? ...పెద్దవాడ్ని చెబుతున్నాను.... లోకంలో వున్నదేలేమి .అదొక్కటే నిజం .... లేమినిచూసి సిగ్గుపడక్కర్లేదు ..నిజం తెలుసుకుని కుమిలిపోరు పండితులు"

"అంటే?"

"మరేంలేదుబాబూ....మనకి తలవంపులేదు నాయనా .... ఈశ్వరుడు కపాలంచేత బట్టుకుని అమ్మా అన్నం అని వీధిన బడలేదూ?.... అదనే చేయగలేంది మనం చేస్తే తప్పా. బాబూ?

"మీరు చెప్పబోయేదేవిటో సూటిగా సెలవియ్యండి"

"తనకి గడవదనా బాబూ అతగాడు బిచ్చమెత్తుకున్నాడు? కుబేరుడు స్నేహితుడు....లక్ష్మీపతి అర్చకుడు.... మేసేకామధేనువు కల్పలత చిగురించే మేరువువిల్లు .... ఏంలోటని ఆ తాత్రయం చెప్పుమరి .... ఎవరికోసం వంటావు?" అని నవ్వేడు పురోహితుడు.

"చెప్పండి" అన్నాడు పండితుడు.

"వినుమరి....తనేదిక్కని నమ్ముకున్న దిక్కుమాలిన దీనులకోసం దరిద్ర దామోదరులకోసం ... గర్భదరిద్రుల ప్రతినిధి యాచకుడు కాక మరేమవుతాడో? నువ్వేచెప్పు ...బుద్ధిమంతుడివి ఆలోచించుబాబూ"

"యాచనా....బిచ్చమా? మ్మ"

"యాచనేమరి....వున్నవాళ్ళ దగ్గర మిగులూ తగులూ జోలిపట్టి లేనివాళ్ళకి సద్దుబాటు చేయిస్తాడు."

"ముష్టికెళితే ఛీ ఛీ అనరూ...అవమానమవో?"

"అదేవిషం.... ఆ గరళాన్ని దిగమింగి....సేకరించిన అమృతాన్ని.... దిక్కుమాలినవాళ్ళనోట చిలుకుతాడు" అని చమత్కరించేడు కలవారి పురోహితుడు.

"ఇదంతా తమరెందుకు సెలవిచ్చినట్టు?" అన్నాడు పండితుడు సందేహిస్తూ.

"భిక్షాటనంలో నా మోషిలేదని చెప్ప టానికి"

"జోలెవరు పట్టుకుంటారుమరి ?" అని వెర్రి నవ్వు నవ్వేడు పండితుడు.

-"ఈశ్వరుడు"

"ఎవరూ ? ఈశ్వరుడా ! ఆయ నెక్కడ దొరుకుతాడు మనకి ? మన తరంవా ?"

"దొరకడం .... వెదకడం .... హయ్యోరామ ! యిక్కడేవుంటే"

"ఏడీ ? !" అని కళ్ళప్పగించి చూసేడు పండితుడు.

"ఇదుగో ...." పండితుడి వేపు చూపుడువేలు సూటిగా చాచేడు పురో హితుడు.

"నేనా !"

"నువ్వే .... నలభైకోట్ల దిక్కు మాలిన ఆకలి నోళ్ళకి నువ్వేపెద్దవి ... మహమ్మారి పిశాచపిండానికి నువ్వే పూజారివి .... అందరికీ నువ్వే ప్రతినిధివి భారతమ్మ గారాల బిడ్డవి .... పండితుడివి, సమదర్శను డివి....నువ్వు కొంగుపడితే కాసులు ఘల్లన రాల్తాయి... ."

"నేనా !"

"నువ్వే....తల్లి ఋణం తీర్చుకో"

"నేనా ... ఈశ్వరుణ్ణా !" అని కంగారుపడ్డాడు పండితుడు.

"ఆఁ ...నువ్వే.... యీ పంగణాకి రాజువి.... కోటికిపడగెత్తిన మహారాజు బిడ్డవి .... నా విష్ణుపృథ్వీపతిః అన్నారు. నువ్వు కాన్దేవిఁటి ?.... ఈశ్వ డివి నువ్వే విష్ణువ్వి నువ్వే .... అన్నీ నువ్వే, అందరూ నువ్వే .... నువ్వే నువ్వే....లే బయల్దేరు .... ఉత్తిష్ఠ ధనంజయ !— అని గుక్కతిప్పుకో కుండా సార్వభౌమత్వం ఆపాదిస్తూ పండితుణ్ని వుత్తేజపరిచేడు షావుకార్ల పురోహితుడు.

వుక్కిరి బిక్కిరైపోయేడు పండి తుడు, వుప్పొంగిపోయేడు "సరే మీ యిష్టం" అన్నాడు హుందాగా పావు రాన్ని దువ్వుతూ.

పద్దెనిమిదిషావుకార్ల కుటుంబాలూ సమావేశమై ఆసాయింత్రమే కుటుంబ పురోహితుడికి ఘనసత్కారం చేసేరు, దండిగా సంభావన లిచ్చేరు, తాంబూ లాలు సమర్పించేరు.

రచ్చబండ దగ్గర రగడలురేగేయి, తీర్మానాలు సాగేయి, ఎన్నికలు జరిగేయి. పంచాయితీ యేర్పడింది. అంతా షావుకార్ల తైనాతీలు నిండి పోయేరు. ఊరి వ్యవహారాలు చక్క బెడతారని ప్రమాణాలు చేసేరు. ముతకబట్టలు కట్టుకున్నారు, నూలు వడుకుతూ ధర్మపన్నాలు పల్కిం చేరు. ప్రణాళికలు రచించేరు, పథకాలు వేసేరు. దేశదేశాలూ తిరిగి భిక్షామృతం జడివాన కురిపించేడు. పండితుడు వున్నవాళ్ళే జాగ్రత్త పెడతారని పద్దెని మిది కుటుంబాలనూ సంపదకి ధర్మ కర్తలు చేసేడు, వాళ్ళే అందరి సౌఖ్యానికి వ్యవహర్తలు.

ఉర్లా, తాతావంశాల బంధువర్గం

పొలిమేరలదాకా తామర తంపరలా అల్లుకుపోయింది, దేశ దేశాల షావుకార్లు తరలి వచ్చేరు. బాగుపడదామని సంకల్పించేడు మనిషి. మనసును నియమించేడు, యంత్రాలు సంధించేడు, కొండలు దొలచేడు, కోనలు కాల్చేడు, లోహాలవారులు వేసేడు, లక్ష్మికి పూలరహదారులు పరిచేడు. నదుల గతులుమార్చి కుదుటపెట్టి పొలాలకి మళ్ళించేడు. నింగినుండిదూకే కొండవాగుల జలపాతాల్లో తళతళ్ళుమనే విద్యుత్తును పుడికిపుచ్చి గుప్పిట బంధించేడు. కోటి దీపాలు గుప్పుమన్నాయి. గుడిసె గుడిసెలో గోరంత దీపం చిమ్మిపెడదామని మురిసిపోయేడు జోలిపట్టిన పండితుడు, కోటిపద్మాలు కురిపిస్తారని సంబరపడ్డాడు. చీకటి గుడిసెల్లో ఒక్కదివ్వే. ఒక్కప్రమిద వెలగలేదు. మచ్చుకి ఒక్కతామర మొగ్గ తొడగలేదు.

అన్నాన్ని పండించిన మనిషి ఆకలిని పండేడు, వెలుగురగిల్చిన మనిషి చీకటిని పులిమేడు.

ఊళ్లో సంపదం ధర్మం కాతాలోంచి డబ్బు కేటాయించింది, రాకాసిబిడ్డ చుట్టూ బంగారంతాపి పాలరాతి గోపురాలు కట్టేరు. బృందావనాలు నాటేరు. స్వాములొచ్చేరు. బిషప్పు లొచ్చేరు. మౌల్వీలొచ్చేరు. తెల్లవాళ్లు, నల్లవాళ్ళు, ఎర్రవాళ్ళు, పచ్చవాళ్ళు రకరకాల వాళ్ళందరూ వస్తూనే వున్నారు, ధర్మం విరివిగా తరలిస్తూనే వున్నారు. ధర్మకర్తలు జమా ఖర్చులు వేస్తూనే వున్నారు. తిండిగింజలూ, పాలడబ్బాలూ సవ్యంగా సరఫరా చేసేందుకు కట్టుదిట్టాలు చేస్తూనేవున్నారు. టిన్నుకో చుక్క, టన్నుకో గింజ భారతి బిడ్డ నోటికందుతున్నాయి. ఇరవై యేళ్ళు పైబడ్డాయి. కోరికలు చచ్చిపోతున్నాయి, ఆకలి దహించేస్తోంది,

"నన్నెవరూ చూడరేం? ...నాకేవీం పెట్టరేం .... మింగేస్తాను ... మింగేస్తాను .. హాం" అంటూ ఆకాశాన్ని అప్పళిస్తూ ఒళ్ళు విరుచుకు నూతిమీద పడబోయింది రాకాసిబిడ్డ.

నివ్వెరబోయేడు పండితుడు.

"పంట పెరిగింది .... లాభాలొస్తున్నాయి. సంపద హెచ్చింది .... ఏదీ అదంతా? ఏమైంది? మహమ్మారి మళ్ళీ లేచిందేం?.... మాట్లాడరేం?" అని గాండ్రుమని గర్జించేడు పండితుడు.

"పెడుతున్నాంగా మహమ్మారికి వుపారం పెడుతున్నాంవే" అన్నారు ధర్మకర్తల తైనాతీలు పంచాయితీలో.

"పెడుతున్నారు గింజా అరా.... ఏం పెడుతున్నారు? శార్ధం" అని విసుక్కున్నాడు పండితుడు.

"వడ్డీలూ, వాశీలూ, పన్నులూ పంపిణీలు అధికారుల ఫలహారాలు అన్నీ చూసి మిగిలిందంతా దానెదాన్నే కొడుతున్నాం .... రోజు రోజుకీ పెరిగిపోతుంటే ..మేమేం చెయ్యగలం?"

"అంటే?"

"వున్న నోళ్ళే నింపలేకచస్తున్నాం.... కొత్తనోళ్ళుతెస్తుంటే ఎవరితరం?" అన్నారు. నోళ్ళలెక్కల బేరీజులు చూపిస్తూనై నాతీలు.

"ఆకలి నోళ్ళు మూయించటం ఎవరితరం? విడితేవిడతాయి, సంపదంతా ఏమైపోయింది.

పంటంతా ఏమైపోయింది?" అని రెట్టించేడు పండితుడు.

"నిక్షేపంలావుంది. నోళ్ళు పెరిగిపోతుంటే ఎవరేం చెయ్యగలం?"

"మీ వుద్దేశ్యం?"

"ఏంలేదు, సంపద పల్చబడకుండా వుండాలంటే కొత్త నోళ్ళు తెరవకూడదు."

"అంటే బిడ్డని నోరు మూసి చంపాలంటారా?"

"రామ! రామ! అంత మాటంటారా?"

"మరైతే ఆ బిడ్డకి కడుపునిండా

ఉదరాంతకి

చంటి పిలల సమస్త ఆనాసలు, లివర్ అండ్ స్ప్లీన్ను వ్యాధులు నివారించి ఆరోగ్యవంతులుగా చేయును

అమృత సంజీవిని మాత్రలు

గర్భిణీ స్త్రీలకు కలుగు సమస్త వ్యాధులుపోగొట్టి తల్లికి గర్భస్థ శిశువునకు బలముకలిగించి సుఖ ప్రసవము సత్సంతానము కలుగజేయును

శ్రీ భుజంగరాయ వైద్యశాల

ప్రొప్రయిటర్సు: "భిషక్ శిరోమణి" పొన్నాడ పేరయ్య అండ్ సన్స్

తాళ్ళరేవు, తూర్పుగోదావరి జిల్లా.

"అన్నం పెట్టండి" అని హుకుం జారీ చేసేడు పండితుడు.

"బిడ్డమీద మమకారంతో.. యిసం పెడతావా? ....తిన్నంతా ఎడితే అజీర్తి తీసేసి సచ్చూరుకుంటది."

"పీడాపోయిరి" అని విసుక్కున్నాడు పండితుడు తర్కాన్ని పని అసహ్యించుకుంటూ

చివుక్కుమంది భారతి మనసు. వడుకుతున్న నూలుకండి చెయ్యిజారి పోయింది. దారపుండ వేరే లేదు. రక్తం అప్పుకుపోయిన గుండెలోంచి యెండిపోయిన నరాలూ నాడులూ వడుకుతోంది. శాప తిన్న అహల్యలా సొమ్మసిలి నేలకూలి పోయింది.

"సస్తే ఏటుంది బూడిద. ఆ బిడ్డ వుండాల" అన్నాడు జాలయ్య.

"ఆకలి కడుపున్నా ఒక్కటే చచ్చినా ఒక్కటే" ఛీదరించుకున్నాడు పండితుడు.

"ఊపిరి వచ్చుగుండాలంటే. ఆ బిడ్డ బతికుండాల."

"బతికేంలాభం? చల్లగా వుండాలి."

"సచ్చాకూడదు. సల్లగుండాకోడదు. పొట్ట గోల్లసొత్తుదిగు మతవ్వాలంటే" అన్నాడు దొంగ దగ్గు దగ్గుతూ వడ్డి కాసులు.

"ఎంత తెచ్చినా ఏంలాభం. మింగ డానికే చాల్టంలేదు. మన్నుతిన్న పాములాగ ముందుకి జరగడంలేదు మనం. ఇంటి దొంగని యీశ్వరుడేపట్టలేడు. యింక చాలు బుద్ధొచ్చింది" అంటూ వుగ్రుడై పోయేడు పండితుడు.

"దొంగ వెధవల్లారా! దౌర్భాగ్యుల్లారా! యిదా మీ పన్నాగం? జమా ఖర్చులు చెప్పండి. పొలాలు కాజే చెయ్యండి. కార్ఖానాలు స్వాధీనం చెయ్యండి. యిదంతా ఎవరి సొమ్మను కుని భోంచేసేరినాళ్ళూ? తాతగారిదా బాబుగారిదా?" అనిధూంధాం అన్నాడు.

ఒగ్గిమంటే అంతసులబమేటి? ఆదరాబాదరాగా యిడిసి పొమ్మంటే ఎలా సస్తాం? ఎట్టిన పెట్టుబడికి వడ్డీయేనా కిట్టుబాటవనేదు" అన్నాడు వడ్డి కాసులు.

"ఏడిసేవు. పెట్టుబడిట పెట్టుబడి. ఎక్కడినుండి తెచ్చేరూ బేంకుల్లో అప్పు లేగదూ? అంతా యిరవుల్లో సొదెట్టింది. కుప్పిగెంతులుమాని మర్యాదగా అప్పు జెప్పండి"

"అప్పజెప్పకపోతే?" అని గుడ్లురిమేయి తాతా, ఉగ్రాంశాలు.


"చూస్తాను" అని పంజావిప్పేడు పండితుడు.

కళ్ళలు నదుకుని వసుగులెత్తేరు వడ్డికాసులూ, జాలయ్యా, ఊరవతల అందరూ గుట్టుగాకూడ బలుక్కు-

[illegible]

న్నారు. వారం తిరగలేదు. వాళ్ళ తైనా తీలు ఎదురు తిరిగేరు. అల్లరి లేప దీసేరు. ఉత్తరాది పొలిమేర దాటి చెదపుట్టల్లాగ వచ్చిని దోపిడీముఠా వూరిమీద విరుచుకుపడింది. మిడతలు పోయాయనుకుంటే చెదలు దాపురించేయి. తెల్లబోయేడు పండితుడు. మీసాలెగదువ్వేరు జాలయ్య, వడ్డి కాసులూ.

దొంగదెబ్బకి పండితుడి గుండె



DOL 327/1 TO

చిదిగిపోయింది. పోటెక్కి పగిలిపోయింది. "అమ్మాయి భారతీ! ... దగాపడ్డానమ్మా ...మన్నించు తల్లీ" అని కన్ను మూసేడు.

ఊరంతా కుంగిపోయింది. బిడ్డ భారం ధర్మకర్తలు నెత్తిన వేసుకున్నారు. పండితుణ్ణి పదే పదే (వి) స్మరిస్తూ వ్యవహారాలు చక్కబెడుతున్నారు.

సంపద పెరుగుతూనే వుంది, లాభాలు బేంకుల్లోకి వెళుతూనే వున్నాయి. ప్రతినిధులు దేశదేశాలు వెళ్తూనేవున్నారు. నోరూవాయూ లేని అమాయకులు కటకటాల వెనక్కి వెళ్తూనేవున్నారు. ఆహారం పండుతూనే వుంది. దిగుమతి అవుతూనే వుంది. మహమ్మారి చల్లారలేదు. ఆ గోడు వింటే గుండె చెరువై పోతుంది.

"ఎలాగ? ఏం దారి?" ఏభై కోట్ల గొంతుకలు ఏకశ్రుతిలో నినాదం చేస్తున్నాయి.

"ఎలాగ?.. ఎలాగ?" చేతుల్లు నులుపుకుంటూ ఆ గొంతుకల్ని మూగ చేస్తూ మరీ బిగ్గరగా గగ్గోలుపెడుతున్నారు ధర్మకర్తలు. ధర్మకర్తల గొంతుకే వినబడుతోంది.

ఎలాగ?

ఏమిటి మహమ్మారి? ఏం దారి?

***

మరుపురాని క్షణాలు

అడిస్ అబాబాలో ఒక స్నేహితు నింట దిగాము. రాత్రిభోజనాలయ్యాక సినిమా ప్రోగ్రామ్ పెట్టారు. స్నేహితుని భార్య జాయిదా సినిమాకు రావటానికి ఇష్టపడలేదు.

"రోజూ టి. వి. లో చూస్తూనే ఉన్నాం. యింకా దేనికి ?"

"ఇది జేమ్సుబాండ్ "థండర్ బాల్!" యెంత మంచి పిక్చరని" అని ఆమె భర్త అదిల్ అన్నాడు.

"మంచి పిక్చరయితేమీరేవెళ్ళండి, బాబూ"

"ఆంటీ రారాదూ .... ఢన్ ఢన్. ఢిషిమ్, ఢిషిమ్ ...యెంతబావుంటుందని సినిమా." వాడికి తెలిసింది అంతే కాబట్టి, మావాడు అడిగాడు.

"ఒరేయ్ నువ్వుచూచి రేపు నాకు చెబుదువుగానిరా." జాయిదా మొండి కేసింది. నాకు పెద్ద యింటరెస్టులేదు. మావాడు, ఆదిల్, మా వాడిని తీసుకుని అదిల్ కార్లో వెళ్లారు. నేను, జాయిదా టి. వి. దగ్గర కూర్చున్నాం.

"టి. వి. చూస్తూ హాయిగా అల్లుకోవచ్చు" అన్నది. చెరో అల్లిక పని పట్టుకుని కూర్చున్నాం. మొదట ఏవో స్పోర్ట్స్, తరువాత "బివిబిడ్" సినిమా చూపారు. పదిన్నరకు వార్తలు ముగిశాయి. టి.వి. ఆపిలేశాం.

"నిద్రొస్తుందా ?" జాయిదా అడిగింది. లేదన్నాను.

"ఒకాట ఆడుదామా ?" పేక తెచ్చింది. ఇద్దరం కూర్చున్నాం. ఆట జోరుగా సాగుతుంది. పన్నెండు గంటలకు ఆవులింతలు రాసాగేయి.

"ఒక పని చేద్దామా ?" అన్నది ఉత్సాహంగా.

"ఏమిటి అమ్మా ఈ అర్ధరాత్రి!" ఏ కేకు పిండో కలుపుతుందేమోనని నా భయం. తనే పిండివంట చేయాలన్నా వాతావరణము ప్రశాంతంగా ఉండాలంటుంది.

"భయపడకు. పిండివంట కాదు. మనము కారు తీసుకుని వెళ్ళి వారిని రిసీవ్ చేద్దాము. మళ్ళి చూచి పోతు ఉంగయి పోవాలి."

"అలాగే." నాకుఉత్సాహంవేసింది. బడినుంచి యింటికి, ఇంటినుంచి బడికేగా కారు నడపటం. కాస్తదూరం వెళ్ళాలంటే మొగవారే కూర్చుంటారు డ్రైవింగ్ సీట్లో.

"జాయిదా ? వెళ్లేటప్పుడు నేను, వచ్చేటప్పుడు నీవు, నడుపుదాం."

"ఓ. కే. ఆదిల్ అంటాడు ఆడ వారి ధైర్యం యెంతని." ఇద్దరము కోట్లు వేసుకుని బయలు దేరాం. నేను కారు బయటకి తీశాను. జాయిదా గేటు బాక్ చేసింది. ఇసపురఘూ ధైర్యంగా ముందుకుసాగేం. ఆఫ్రికా హాల్ ముందు విపరీతమైన యెత్తుంది. అది యెక్కుతు న్నాను యెలాగో ఊపిరి బిగపట్టి. ఇంతలో యెదురుగా పోలీస్ కనిపిం చాడు. గుండెలు దాదుమన్నాయి. నాకు తెలియకుండానే హాండ్ బ్రేక్ ఫుట్ బ్రేక్ వేశాను.

మాదిరెడ్డి సులోచన

వాడు డ్రైవింగ్ లైసె న్స్ అడిగితే?

"వాడిదే వస్తున్నాడు. ఏదిదాని? నువ్వూరుకో నేను జవాబు చెబుతాను." అన్నది జాయిదా. డోరు తీసుకుని దిగింది.

"మిండినో? (ఏమిటది)" అన్నాడు.

"బెంజీన్ ఎల్లమ్ (పెట్రోలు లేదు" ధైర్యంగా చెప్పింది.

"ఇజషల్ క్రిట్ నో (షెల్ చాలా దగ్గర]." అని వాడు మా కారును ముందుకుతొయ్యబోయాడు. కదలందే. తొందరలో జాయిదా ఏమో అంది.

"హాండ్ బ్రేక్ రలీజ్ చెయ్యి" అది రిలీజ్ చేస్తే కారు వెనక్కుపోతుందని తెలుసు. ఆ క్షణంలో బుర్రపని చేయ లేదు. వెంటనే హాండ్ బ్రేక్ రిలీజ్ చేశాను. అంతే. యెత్తునుండి కారు వెనక్కు జారనారంభించింది. జాయిదా, పోలీస్ అసహాయంగా చూడసాగేరు. నా పని ఆఖరని తలిచాను. ఒక అమెరి కన్ యువకుడు లాండ్ డొలవరుతో ఫుల్ స్పీడ్‌లో వస్తున్నాడు. నా కారు వెళ్ళి ఆ కారుని కాస్త ఢీకొట్టి ఆగి పోయింది. ఆ కారు అడ్డు లేకుంటే పల్టీలుకొట్టేదే. అతను బ్రేకువేసి దిగాడు. నేను దిగాను.

"వాట్ ఈజ్ దిస్?" కోపంగా అడగబోయి మృదువుగా అడిగాడు.

"జస్ట్ కన్ఫ్యూజ్డ్" అన్నాను. అంత చలిలోను చెమటపట్టింది. ఇండికేటింగ్ లైట్స్ పాడయ్యాయి. అతని కారుకు పెద్ద డామేజ్ కాలేదు.

"సారీ!" అంది జాయిదా వస్తూ,

"పరవా" లేదు. మీ అడ్రసు ఇవ్వండి. అయిదు డాలర్లలో నా డామేజ్ రిపేర్ అయితే పరవాలేదు. అంతకు ఏక్కువైతే బిల్ పంపుతాను." అన్నాడా యువకుడు. బ్రతుకు జీవుడా అని, అతనికి థాంక్స్‌చెప్పి, కారు ప్రక్కకుతీసి స్టార్ట్ చేశాం. ఈ లోపల పోలీస్ పెట్రోల్ చూచాడు.

"బెంజీన్ మూలు ఆబ్లే (పెట్రోలు నిండుగా ఉంది) అన్నాడు. అప్పుడు



తై పెన్స్ అడిగాడు. ఇంట్లో ఉందన్నాం "ఉషల్ నో. (అబద్ధం). నగే అందయ్యా పుపజో బేత్ హిడు" (రేపు కోర్టుకు వెళ్ళండి) ఏమో రాయబోయాడు.

"ఇకర్ర (క్షమించు) యెంతో ప్రీతి మాలినాక, హార్నింగ్ ఇచ్చి పదిలాడు. ఈ సారి అడగకుండానే డ్రైవింగ్ సీటు జాయిదా కిచ్చేశాను,

"మేన్ రోడ్లపై తెల్లవార్లూ జవాన్లుంటారు. టర్నింగ్ దగ్గర రిస్కు అవుతుందేమో, ఇండికేటర్స్ పాడయ్యాయి, సందులు చూసుకోవాలి." జాయి ప్రక్క లేన్లోకి తిప్పింది కారును.

"ఇటునుండి దారి ఉందా?" అన్నాను. చిక్కగా వున్న చీకటిలోకి చూస్తూ, నిజంగా యిండ్లముందుకూడా లైట్లు లేవు.

"దారి ఉందికాని యెటునుండి వెడితే తొందరగా వెళ్తామో తెలియదు" అన్నది. కారు కదలి పదిహేను నిమిషాలు అయినట్లు అనిపించింది. దారి తగలటంలేదు. ధియేటరు రావటం లేదు, యెన్నడూ చూడని కొత్త వంతులు చూస్తూన్నాము.

"దారి తప్పామా జాయిదా?"

"అవును. జిమ్నా రోడుకు వచ్చి

నట్టున్నాము.' అంటూనే సడన్ బ్రేకులో కాపాపింది. ఏమిటన్నట్టు ముందుకు చూచాను. కారకు మీటరు దూరంలో ఒక మనిషి అడ్డంగా పడ్డాడు. నిర్మానుష్యంగా ఉన్న రోడ్డులో మనిషా!

"జాయిదా! కారు కార్పుకోడు వరకు రివర్స్ తీసి. అటునుండి స్పీడు పెంచు. ఇదేమిటో పన్నాగంలావుంది." అన్నాను. జాయిదా రివర్స్ గేరు వేస్తుండగానే దారికి అడ్డంగా ఉన్న మనిషి మెరుపులా దూకి, కిటికీలోంచి జాయిదా చెయ్యి పట్టుకున్నాడు. అతని చెయ్యి దులిపేసి ఒంటిచేత్తో స్టీరింగు తిప్పొచ్చు. కాని ఆ క్షణంలో బుర్ర మొద్దుబారిపోయింది. కడుపులో దేవి నట్టు అయింది. నరాలన్నీ పట్టు తప్పాయి. చెమటలుపోశాయి. జాయిదా పరిస్థితి అలాగే అయింది. వాడు ఈల వేశాడు. మరో యిద్దరు పరుగెత్తుకు వచ్చారు. మేము అరిచినా చుట్టు పక్కల జనములేరు. ముగ్గురూ నల్లగా పొట్టి జుట్టుతో దృఢకాయుల్లా ఉన్నారు.

"ఊఁ తియ్యండి" ఒక డింగ్లీషుతో అన్నాడు. జాయిదా వాచీవంక చూస్తూ ఆ క్షణంలో..వర్ణింపరాలవిగాని ఫీలింగ్...వెంటనే రెండు వాచీలు,తన చేతికున్న ఆరు బంగారు గాజులు, నా చేతికున్న రెండు తీసి యిచ్చాం.

"ఆవికూడా ..మెడవంక చూపాడు. జాయిదా చైను హుక్కు రావటం లేదు. వాళ్లల్లో ఒకడు జాయిదా వంక క్రూరమృగంలా చూచాడు. "కొంజో సేతియో" (అందమైన స్త్రీ) గుటకలు మింగాడు. భగవంతుడా! నీవు నిజంగా కళ్ళు విప్పి ఈ అన్యాయాన్ని చూస్తుంటే కాపాడు. మాశీలం కాపాడు దేవా!" అనుకున్నాను మనసుల్లో. అప్రయత్నంగా.

"మనీ! (డబ్బు)" అధికారయుతంగా అడిగాడు.

"లేదు" అన్నది జాయిదా.

"ఆ వేషాలేం నా దగ్గర సాగవు. యెలాలేదు ఇంతబంగారం ఉండి, కార్లో ప్రయాణం చేయువారివద్ద డబ్బు లేదంటే నమ్మాలనేనా?" తీవ్రంగా అడిగాడు. నిజంగా ఆ క్షణంలో నాకు కోపం వచ్చింది. ఈ దేశంలో అతిథి కార్లకుగాని గాజులు చిన్ని చిన్ని ఆభరణాలు ఉంటాయి. మనము మొగవారిని పీడించు పుట్టింటివారిని వేధించు కొంటుంటాము. పెళ్ళిడుకు వచ్చిన బిడ్డమెడలో సన్నని తాడన్నాలేదు" అంటారు. ఆ బంగారు తాడే యమపాశం అవుతుందని వారికేం తెలుసు?

"ఊఁ! తియ్యండి. వెనుక సీట్లో ఏమేమి ఉన్నాయో!" ఏముంటాయి. తిరిగి చూచాను. సాయంత్రము బజారు వెళ్ళినప్పుడు కొన్న సాక్స్ పొట్లాలు ఉన్నాయి. అవి కార్లోనే మరచిపోయాం.


"త్వరగా." వాడు జేబులోనుండి చిన్న కత్తి తీసి జాయిదా గుండెలదగ్గర పెట్టాడు? గుడ్డి వెన్నెలలో కత్తి తళ, తళ మెరుస్తుంది.

"తీస్తున్నాను ..." ఒణికే కంఠముతో వెనక్కు తిరిగి సాక్స్, బ్రెడ్డు పొట్లం తీశాను. నా ఆలోచనలు గిర్రున తిరిగాయి. దాంతో తృప్తిపడక అవమానిస్తారా? కాదు పార్ట్స్ తీస్తారా? మాగతేమిటి?"

ఆ కత్తి తీయి ముందు" అన్నాను. సాక్స్ మూట అందిస్తూ. వాడు కత్తి తీసి విజయసూచకంగా చిరునవ్వు నవ్వాడు. ఇంకేం ఉన్నాయోనని వెనక్కి తడుము తున్నాను.

"అన్నీ యిచ్చినామనల్ని వదలరు. కారుభాగాలన్నీ లాక్కుపోతారు. ఎంత దుష్ట ఘడియన బయలుదేరేమో ..." జాయిదా గుణుగుతుంది. వాళ్ళేదో అంటున్నారు. నా చేతికి దొరికిన వస్తువును చూడగానే యెక్కడలేని ధైర్యం వచ్చింది. వెంటనే దాన్ని బయటకు తీసి వానికి గురిపెట్టాను. క్షణంలో రోడ్డుదాటి ఒకటే పరుగు అచేతనంగా ఉన్న జాయిదా ఏమిటన్నట్టు చూచింది. నా చేతిలో సాయంత్రం పదిహేను డాలర్లు పెట్టి బాబు కొన్న టాయ్‌గన్ చూచి ఆశ్చర్యపోయింది.

"రివర్స్ తీయి అలస్యం వద్దు" అంతేకారు బంతిలా వెనక్కు దొర్లింది. క్రాసు రోడ్డునుంచి థర్డ్ గేరులోవేసి ఆక్సిలరేటర్ నొక్కింది. ఇద్దరం



"అదేమిటోయ్ రంగనాథం- అరగంటనుంచీ చెవి దగ్గర ఫోను పెట్టుకుని నిలబడ్డావ్ మాటా మంతీ లేకుండా ..."

"ష్....అరె కష్యా బాబూ ... అవతల మావిడ మాటాడుతోంది...."

గుండెలనిండా గాలి పీల్చుకున్నాం. మా తొందరలో మా కారు రాంగ్ సైడున వెళ్తుందన్న సంగతే తెలియదు. యెదురుగా ఓ వ్యాన్ వస్తుంది.

"జాయిదా! ఓహ్! ఈ ప్రక్కకు తీసి బ్రేకు వెయ్యి" గట్టిగా అరిచాను. బ్రేకు నొక్కబోయి ఆక్సిలరేటరనే నొక్కింది. యెదురుగా హారన్‌తో భూతంలా వచ్చే వ్యాన్ కనిపించింది. భయంతో కళ్ళు మూసుకున్నాను.

మర్నాడు కళ్ళు విప్పేసరికి, హెల్సిలాసిఒకహాస్పటల్ బెడ్డుపై ఉన్నాను, చుట్టు కలయ చూచాను. దూరంగా

'జ్యోతి' ఉగాది పాటల పోటీ విజేతలు

కుమారి ఎస్. వసుంధర
కేరాఫ్. కె. యస్. కృష్ణమూర్తి
డోర్ నెం. 2-134 (న్యూ) 2 రోడ్
అనంతపూర్

ఒ. ప్రల్లా రెడ్డి
నం. 33-2 యస్. సి. హాస్టల్స్
బెంగుళూరు—12

శ్రీమతి ఎ. సత్యవతి
కేరాఫ్, శ్రీ నరహరి రామయ్య
స్వామీంపాకులవారివీధి
కావలి

వడలి వెంకటఅనంతరామ్
వడలివారిల్లు
లక్కవందిరిపీధి
విజయనగరం

పై పాఠకులు "స్వర్గసీమ" "కథానాయకుడు" చిత్రాల పాటల గురించి వ్రాసి గెలుపొందినవారు. "మహాబలుడు" "అసులు-అంతస్తులు" చిత్రాల పోటీ అవి విడుదలయిన నెలలో నిర్వహించబడుతుంది.

కొందరు పాఠకులు గెలుపొందే అవకాశాన్ని అనవసరంగా చిన్న చిన్న నియమాలను పాటించక కోల్పోయారు. ఈ సారి మరింత ఉత్సాహంతో పాఠకులందరూ, అన్ని నియమాలను తు. చ. తప్పకుండా పాటిస్తూ పాల్గొంటారని ఆశిస్తున్నాము. 15 పంక్తులకు మించగూడదంటే మించగూడదనే అన్నమాట. అలాగే కాగితానికి ఒకే ప్రక్క వ్రాయాలంటే నచ్చని పాట వ్రాయక పోయినను ఆ పత్రం చెల్లనేరదు.

ఇంతకు ముందు యీ పోటీలో పాల్గొన్నవారికి యికముందు పాల్గొనబోయేవారికి జ్యోతి శుభాకాంక్షలు.

నర్సు ఏదో చేసుకుంటుంది. లేవ బోయాను. ఒల్లంతా నొప్పులే. నుదుట బాండేజి కట్టి ఉంది. లీలగా రాత్రి జరిగిన విషయము గుర్తుకు వచ్చింది. జాయిదా ...జాయిదా, ఏది ? లేవ బోయాను.

"నో....నో..." నర్సు వచ్చి ఆపింది.

"నర్స్ మంచి స్త్రీ ." యెలా అడగాలో తెలియలేదు.

"కాస్త దెబ్బలు యెక్కువే తాకాయి. కాని ప్రమాదంలేదు" అన్నది. అమ్మయ్య అనుకున్నాను. ఆదిల్ మావారు గదిలోకి వచ్చారు. కళ్ళు మూసుకున్నాను.

"భాయిసాబ్ ! నేను యిలాంటిది శంకించే యెప్పుడూ ఒంటరిగా పంపను. యెందుకు వెళ్ళినట్లో."

"యెందుకు వెళ్ళితే ఏం ? పెద్ద గండం గడిచింది." ఒక గండమేనా? అన్నీ చెబితే యెంత కంగారో మనము ఏర్పరుచుకున్న నమ్మకాలు ఉట్టివేనా? ఆ సమయములో పురుషులయినా ఏం చేస్తారు !

"సమయానికి మనము పోలీస్ స్టేషన్లో ఉండటము మంచిదయింది;" మేము యింటికి రాకపోతే వెతకటానికి బయలుదేరాడన్నమాట. అవును. తము బయలుదేరి అక్కడక్కడ బాగానే తిరిగారు, కళ్ళు విప్పటానికి ధైర్యం చాలదు.

మూడురోజుల తరువాత ఇంటికి వచ్చాము. ఆ రోజు సంగతులు తలుచుకుని నేను, జాయిదా, భయంతో వణికించుకుంటున్నాం.

"గుడ్‌మార్నింగ్ బ్రేవ్ వుమెన్" బిల బిలమంటూ, పదిమంది భారతీయులు వచ్చారు.

"మీ అడ్వెంచర్స్ చెప్పండి." అందరూ వేళాకోళం చేశారు. ఏది ఏమైనా ఈ విషయము యెన్నడూ మరచిపోలేను. ఎర్రరైనుతో మార్క్ చేయవల్సిన రోజు.

**

★ తక్షణ కర్తవ్యం :

రాత్రి నిద్రలోనే తనభార్య చనిపోయినట్లు ప్రొద్దున లేవ గానే స్పాట్ చూశాడు. వెంటనే వంటవాడిని పెద్ద కేకలేసి పిల్చాడు. "ఒరేయ్, ఈ రోజు బ్రేక్‌ఫాస్టుకి ఒక గుడ్డే ఉడకపెట్టు సుమా !" అన్నాడు.

ఎవరి వీ వాక్యాలు

['వేదనాభరిత గద్యకావ్యాలు' అన్నారు ఆయన రచనలని. 'మామూలు' విషయాలే వస్తువులుగా స్వీకరించి, మామూలు మాటల్లోనే తాను చెప్పగలిగినది చెప్పి, మామూలు మనుష్యులందరినీ తన రచనలతో ఆకర్షించే మామూలు రచయిత' అన్నారు శ్రీ శ్రీ ఈ రచయిత గురించి. మరి ఎవరివీ వాక్యాలు ?]

★ ఆకులన్నీ ప్రజలవి.
ఆపిల్ పళ్ళన్నీ అధికార్లవి.

★ లోకంలో ఉన్న దౌర్భాగ్యులందరికీ ఏడవడానికి తప్ప మరో హక్కేంటూలేదు. అన్నీ తీసేసినా ఆ హక్కు తీసేయడానికి మాత్రం భగవంతునికి కూడా హక్కులేదు.

★ స్వర్గాన్ని చూసినంత మాత్రాన అమరత్వం సిద్ధించదు.

★ లంచాలు జేబుల్లోకి వెళ్తున్నాయి. లాభాలు బ్యాంకుల్లోకి వెళ్తున్నాయి. రాజకీయ వేత్తలు ఖద్దరు బట్టలు తొడుగుకొని పార్లమెంటుకి వెళ్తున్నారు. దేశంలో అందర్నీ ఉద్ధరించడానికి ఆర్థికమంత్రులు కోట్లమీద అప్పుకోసం ప్రతి దేశానికి వెళ్తున్నారు. దేవుడు చెప్పిన న్యాయాన్ని నిలబెట్టేందుకు స్వాములూ, మౌల్వీలూ, బిషప్పులూ రోజూ ఉపన్యాసాలకి వెళ్తున్నారు.

★ ఆగకుండా యెక్కడికో వెళ్ళిపోతోన్న కాలంలోంచి లాగి నిలవేసి బంధించి ఆగిపోయిన ఒక్క అరక్షణమే ఫొటో.

సేకరణ : తాజీప్రసాద్

పై వాక్యాలు ??? — పేజీ 112

సతీసావిత్రి కథ

"సావిత్రీ! ఏమ్ సావిత్రీ. నివ్వె యెక్కడున్నావ్?"

"అబ్బబ్బ. ఏమిటండీ ఆ కేకలు. ఇదిగో వచ్చేస్తున్నా. ఒక్కక్షణం"

"ఛ, ఛ! పిల్చిన వెంటనే వచ్చే అలవాటు వుండేదుస్తేకదా!"

అసహనంగా భర్త చిరాకు పడటంతో తడిచేయి కొంగుకు తుడుచుకుంటూ వచ్చింది సావిత్రి. "ఊఁ వచ్చేను. ఏం కావాలి?" అంది.

"పిల్చిన గంటకి రావడం" నా పెన్నెక్కడా కన్పించదేం? ఎక్కడ వుంది?" కోపంగా భార్యమీద విరుచుకు పడ్డాడు శంకరం.

"నాకేం తెల్సు? యెక్కడపెట్టుకున్నారో యేమో"?

"ఓహో. అ నమాధానం చెబుతావనా నిన్ను పిల్చి అడిగింది. ఎక్కడ వుందో చూసివ్వలేవూ! అలా తేభ్యమొహమల్లే చూడకపోతేను."

సావిత్రికి వెంటనే ముఖంలో ప్రసన్నత మాయమయిపోయింది. దాని స్థానే నీలినీడలాక్రమించుకున్నాయి. తన ముఖం గురించి మాట్లాడితే యెంత సంతోషంగా వున్నదైనా తనకి బాధ వచ్చేస్తుంది. భర్త నిజంగానే కోపంగా వున్నాడు. మారు మాట్లాడక పెన్నువెతకసాగింది. డ్రాయర్ సొరుగు..... అలమారులో, పుస్తకాల షెల్ఫులో .... ఊఁ హూ. యెక్కడా కనబడందే....

"ఏం? ఎక్కడా? కనబడలేదూ! అవతల నా ఆఫీసుకు "టైం" అవుతోంది. తొందరగా వెతికియ్యి. ఛీ. ఛీ. ఏం కొంపో. ఒక్క వస్తువు పెట్టినచోట పెట్టినట్లుంది చావదు. ఇల్లంతా రాజ్యం చేస్తూంటాయి. సమ

అయ్యగారి వెంకట సత్యవతి

యానికి ఒక్కటీ కనిపించేద్వదు." అని చిందులు త్రొక్కుతూ హాలులో పచార్లు చేయసాగేడు శంకరం. సావిత్రి మెల్లగా భర్త దగ్గరకివచ్చి భయం భయంగా "అంతా వెతికేను, ఎక్కడా దొరకలేదు. మీరు కూడ కొద్దిగా వెతకండి" అంది

దాంతో శంకరం కోపం తారస్థాయి నందుకొంది." నీ కెందుకు కనిపిస్తుంది? సరిగ్గాచూస్తేగా. ఒయ్యారం వొలకబోసేసరికి అవుతుంది "టైం" అంటాను. ఆ మొహం చూడరాదూ? దరిద్రం ఓడుతూ! వెళ్ళవతలకి. ఇంకా యిక్కడే నిలబడ్డావేం?" భర్త కసరడంతో పస్తున్న యేడ్పును దిగమింగుతూ లోపలికివెళ్ళి తిరిగి వెదక సాగింది, ఆఖరికెలాగై యితే నేం పడగదిలో శంకరం కోటుకి తగల్చబడి వున్న పెన్నుచూసి గబగబా తీసి భర్తతో "ఇదిగో మీ పెన్ను మీకోటు జేబుకుంది" అని యిచ్చేసి అక్కడ ఒక్కక్షణం నిలువక లోపలికి వెళ్ళి పోయింది.

భర్త సైకిల్ తీసుకుని ఆఫీసుకి వెళ్ళిపోయినట్లు గ్రహించి హాలులో కొంకసారి తొంగిచూసింది తలుపులు బార్లా తీసి వున్నాయి. శంకరం వెళ్ళిపోయాడు. వీధి తలుపు వేసి వంటింట్లో అన్నీ సదరించసాగింది. రోజూలా తన కివాళ వెంటనే భోజనం చేయ బుద్ధికాలేదు. దుంఖం కంఠంలో పూడుకు పోసాగింది. వంటింటితలుపు వేసి పడగ్గదిలో మంచంమీద వాలి పోయి తనివి తీరా యేడ్చింది. అప్పటికి మనస్సు కొంత తెరిపిన పడడంతో భర్త ప్రవర్తన గురించి ఆలోచించ సాగింది.

శంకరం తనపెండ్లయిన క్రొత్తలో యెంతో, ప్రేమగా, అనురాగంతో చూచేవారు. తను అప్సరస గాకపోయినా అందంగా వుంటుందనే అనేవారు అందరూ. తల్లీదండ్రులు కరువయినప్పటికీ పెద్దన్నయ్య వదినల ఆదరణలో తనకాలోటే కన్పించలేదు. అవి తను ఎస్. ఎల్. సి. చదువుతున్న రోజులు. చిన్నన్నయ్యతో తరచూ శంకరం అనే స్నేహితుడు వస్తూండేవాడు. ఎందుకో సావిత్రికి అతన్ని చూసినప్పుడల్లా ఒక విధమైన సిగ్గు, సంతోషం పరుగులెత్తేవి. ఎవరైనా "శంకరం" అన్న పేరెత్తితే చాలు తన గుండె వేగంగా కొట్టుకునేది. ఆరోజు తనకింకా జ్ఞాపకం మూడేళ్ళయింది యిప్పటికి. ఆఖరి పరీక్ష వ్రాసి యింటికొస్తోంది తను. దారిలో అతను యెదురయి "యెలా వ్రాశారు? ఎగ్జామ్స్" అని చిరునవ్వుతో పలకరించటంతో తనకి అడుగులు తడబడి మాటరాలేదు. "మిమ్మల్నే" తిరిగి ప్రశ్నించడంతో బలవంతాన నోరు పెగల్చుకుని "బాగానే వ్రాశాను" అని యెలాగో అనేసింది. సైకిల్ నడిపించుకుంటూ

తన ప్రక్కగా నడుస్తూ వస్తున్న అతన్ని చూసేసరికి గుండెదడదడ కొట్టుకోసాగింది. అది సంతోషమో, భయమో తనకే తెలీదు. సరాసరి యింటికి వచ్చి "ప్రభాకర్" అని పిల్చాడు. గదిలోంచే "రారా, శంకరం" అన్న చిన్నన్నయ్య కేకకి లోపలికి వచ్చి "మీ చెల్లెలు యెగ్జామ్స్ అయిపోయినట్లున్నాయ్. నెంబరెంతరా? నోట్ చేసుకోవచ్చా" అడుగుతున్న అతని కంఠం వినేసరికి లోపలికి పారిపోయింది తను. పెద్ద ఆస్తిపాస్తులేం లేవు తమకి. ఏదో అన్నగార్ల రెక్కలపై ఆధారపడివుంది, కుటుంబమంతా. తనే ఆడపిల్లల్లో కల్లా పెద్దది. తన తర్వాత చెల్లెలు విశాల ఫోర్త్‌ఫారం చదువుతోంది. తనకంటే విశాల కొద్దిగా ఛాయతక్కువయినా కళగల మొహమే, విశాల తర్వాత రాజేశ్వరరావు. సెకండ్ ఫారం చదువుతున్నాడు సంసారం యింకా ఓకొలిక్కి రాకుండానే బాధ్యతంతా పెద్దన్నయ్య మధుసూధనం నెత్తినపెట్టి తల్లీ, దండ్రులు యీ లోకాన్నే వదిలిపోయారు. "సావిత్రీ! ఇలారా!" చిన్నన్నయ్య పిలుపుకి భయం భయంగా గదిలోకి అడుగుపెట్టింది తను. "ఇవాల్టి పేపర్ యిలా పట్రా: శంకరం చూస్తాడుట." ప్రభాకర్ అనడంతో తెచ్చి యిచ్చింది. వెళ్ళిపోబోతున్న చెల్లెల్ని వుద్దేశించి "కూర్చో వెళ్ళిపోతావేం" అన్నాడు ప్రభాకర్. సిగ్గుతో ముడుచుకుపోయి అక్కడున్న యింకో కుర్చీలో



కూర్చుంది తను. అంతవరకూ శంకరం తననే చూస్తున్నాడని ఓరకంట గమనిస్తూనేవుంది.

"చదువుకుంటున్న మీకింత సిగ్గయితే యెలా?" అతని ప్రశ్నతో మొట్టమొదటిసారిగ బెదురుతూ అతన్ని చూసింది. నవ్వుతూ తన కళ్ళలోకే చూస్తున్న అతన్ని చూసేసరికి చటుక్కున తలదించేసుకుంది తను. "మీకింకా చదువుకోవాలని వుందా? తర్వాత యేమి చేద్దామనుకుంటున్నారు??" అని అతనే ప్రశ్నించడంతో "యితని కెందుకూ మధ్య. తనేంచేస్తే యితని కేం?" అని మనసులో అనుకుంటూ అన్నగారి కేసి చిరుకోపంతో చూసింది. తనకేమి పట్టనట్లు మామూలుగా

ఫ్రెండ్ కేసి చూస్తున్న అన్నగార్ని చూడడ తో యిక తప్పదనుకొని "ఇంకా చదవాలనే వుంది కాని ఇంక చదువదల్చుకోలేదండి. వదినకి సాయం చేస్తూ యింట్లోనే వుంటాను" అనడంతో అన్నయ్య ముఖం వికసించడం అతను కూడ తృప్తిగా చూడటం గమనించింది తను. "సరే. లోపలికి వెళితే వెళ్ళవే" అన్నయ్య మాటలతో యిక తల కొట్టేసి 'హమ్మయ్య' అని మనస్సులో అనుకుంటూ స్వేచ్ఛగా వూపిరి పీల్చుకుంది. ఆ తర్వాత నాల్గు రోజులు పోయాక అనుకుంట. తను సన్నజాజిపూలు ముందేసుకుని మాల కడుతోంది. పెద్దన్నయ్య పిలవడంతో కడుతున్న మాల అక్కడే పడేసి ఛెంగున అన్నగారి దగ్గరికి వెళ్ళింది. అక్కడ యింకా చిన్నన్నయ్య, వదిన కూడ వుండి తన రాక కోసమే నిరీక్షిస్తున్నట్లు అన్పించి చూచేసరికి "యేమిటో విశేషం" అంటూ తను వారి పక్కగా వెళ్ళి కూర్చొంది. ఆ గదిలోనే బొమ్మలాటా ఆడుకుంటున్న లత, రమేష్లను "మీరు బయటకు పోయి ఆడుకోండర్రా. ఇంట్లో యేమిటి ఆటలు" అని వదిన కసరడంతో బయటకి గెంతేసేరు వాళ్ళు యెప్పుడు బయటకి పొమ్మంటారా పోదామా అని యెదురు చూస్తున్నట్లు.

"సావిత్రీ నీ చదువింక యింతటితో ముగిసినట్లేనమ్మా! చదువుకి కొలబద్దంటూ లేదు. నిన్ను కాలేజీలో చేర్పించే టంత స్తోమత నాకు లేదమ్మా! మన ఆర్థిక పరిస్థితంతా నీకు తెల్సున్న సంగతే....

ఇంకా యేమో చెప్పబోతున్న అన్నగారి మాటలకి మధ్యలోనే అడ్డొచ్చి "లేదు అన్నయ్యా! ఇంత వరకు చదివింది చాలు. యింకా పై చదువులు చదవాలని నేననుకోడం లేదు. నాకుకూడ పెద్ద ఆశలేం లేవు అన్నయ్యా!" అంది ప్రేమతో, చెల్లెలి మాటలకి మధుసూదనం యెంతో సంతోషించి "నాకు తెలుసు తల్లీ! నీవెంతో మంచిదానివని, పరిస్థితుల సర్దుం చేసుకోగలవని. ఇంత చిన్న వయస్సులోనే కష్ట సుఖాలని యెవరు గుర్తిస్తారమ్మా. సరే ఇంకో ముఖ్య విషయం నిన్నడగాలి తల్లీ. ఆడపిల్లలకి ముఖ్యంగా నిర్వర్తించాల్సిన కర్తవ్యం వివాహం. దాన్ని అమ్మా, నాన్న నాపై వదిలేసి వారి దారి వారు చూసుకున్నారు తల్లీ. ఇప్పుడు నీకెంత త్వరలో పెండ్లి చేస్తే అంత మంచిదని, ఒక బాధ్యత తీరుతుందని అనుకుంటున్నాను. కనుక అసలు విషయం విను తల్లీ! నీకు శంకరం ఎలా వుంటాడు? నచ్చాడా! సిగ్గుపడక చెప్పమ్మా!" అన్నగారు యెత్తిన యీ హఠాత్సంభాషణకి తబ్బిబ్బయి, మాట్లాడలేక తలవొంచుకుంది సిగ్గుతో. ముఖం చూస్తే తెలియడం లేదూ! వేరే అడగాలా....! చూడండి

ఎంత కందగడ్డయి పోయిందో ఆ ముఖం. నేను మొదట్నించీ చూస్తూనే వున్నాను. శంకరం పేరెత్తితే చాలు యెన్ని మెలికలు తిరిగిపోతుందో ఒయ్యారి. మా శంకరం తమ్ముడ్ని యీవిడ సొంతం చేసుకోవాలని చూస్తోందని నాకెప్పుడో తెల్సు" అని వదిన వేళాకోళం చేయడంతో "పో వదినా! నీ వెప్పుడూ ఇంతే" అంటూ సిగ్గుతో నవ్వుకుంటూ అక్కడ్నించి పారిపోయింది తను. ఫలితం ఆ వేసంగి శలవులలోనే తను శంకరం భార్యగా అయిపోయింది. రెండు సంవత్సరాలు రెండు క్షణాల్లా గడిచిపోయాయి.

అత్తమామలు కూడ తనని యెంతో మెచ్చుకున్నారు. "పని పాట్లు తెలుసున్న పిల్లమ్మా మా కోడలు. ఏమో అనుకున్నాంగాని మొత్తానికి మంచి పిల్లనే వెతుక్కున్నాడు మా శంకరుడు" అని ప్రక్కింటావిడతో ముచ్చటిస్తున్న అత్తగారికి సమాధానంగా "యింకా నెమ్మదిగా అంటావే మమ్మా వదినా! ఒక్కగా నొక్క కొడుకుని గన్న నీకు నచ్చిన కోడలు. బంగారుబొమ్మ రావడం యెంత అదృష్టం చేసుకుంటేనూ....!" సాగదీసింది ప్రక్కింటావిడ. "లేకపోతే...., అబ్బాయి చెప్పిన వెంటనే ఒప్పేసుకున్న దెందుకనుకున్నారూ....! పిల్ల లక్ష్మిలా వుందనేగా!" తిరిగి అత్తగారు తనఅందాన్ని పొగుడ్తుండడంతో తను సిగ్గు దొంతరే అయి లోపలికి వెళ్ళిపోయింది. "ఏయ్ పిల్లా! వున్న మాటంటే అంత వులుకెందుకూ...! యిలా పరిగెత్తు కొచ్చావు" అని జడ పట్టుకు లాగి తనని కౌగిలిలో బంధించేసి పెదవులపై చుంబిస్తున్న భర్త కౌగిలిని అతికష్టంపై విడిపించుకుని "బాగుంది వరుస. ఎవరైనా చూస్తే" అని మెల్లగా అంది తను. ఆతను తిరిగి పైటకొంగు పట్టుకులాగి చెవిలో రహస్యంగా "యెవరూ చూడకపోతే ఫరవాలేదన్న మాట" అని గుసగుసలాడడంతో విదిల్చుకొని వెక్కిరిస్తూ వంటింట్లోకి వెళ్ళిపోయింది తను. అలా భర్త ప్రేమానురాగాలతో రోజులు క్షణాల్లా గడిచిపోయాయి. ఉద్యోగరీత్యా వేరేవూరులో వేరింటి కాపురం పెట్టవల్సొచ్చింది. ఎప్పుడూ తన కొంగు పట్టుకొని వెనకే తిరుగుతూ, తన పనులకడ్డంవస్తూ చిన్నపిల్లాడిలా మారాంచేస్తున్నభర్తనిచూసి మురిసిపోయిందితనంతటిఅదృష్టవంతురాలు లేదని భావిస్తూ. కాని .... కాని కాలం యెప్పుడూ ఒక్క మాదిరిగా వుండదు. ఆర్నెల్లక్రితం ఒకరోజు తనకి విపరీతంగా నాల్గురోజులు జ్వరం రావడం, అది తీవ్రరూపం దాల్చి చివరికి మసూచిలోకి దింపడం జరగడంతో భర్తకంగారుపడిపోయి అత్తగార్ని పిలిపించారు. ఆ మసూచి నుండి తిరిగి బయటపడేసరికి యిరవై రోజులు పట్టింది. ఆ యిరవై రోజులూ


Pond's
Dreamflower talc
Dreamflower talc

భర్త తనని అనుక్షణం కంటికి రెప్పలా చూస్తూ సేవచేయడంతో తన మనస్సు కృతజ్ఞతతోనిండి మూగ బోయింది. తనూ, అత్తగారు యెంత చెప్పినా వినక ఆ యిరవై రోజులు భర్త ఆఫీసుకు శలవు పెట్టేయడంతో తన కళ్లు చెమర్చాయి తనపైగల అతని ప్రేమకి. మంచంనుండి బయట పడి నెమ్మదిగా కోలుకుంటున్న తను యిల్లంతా తిరగసాగింది. అలా తిరుగుతూ నిలువుటద్దంలో తన ప్రతిబింబం చూసుకున్న వెంటనే దిమ్మెర పోయింది. అద్దంలో కనిపించే ప్రతిబింబం తనదా! తనముఖం అంత అసహ్యంగా నల్లని మచ్చలతో వికృతంగా మారిపోయిందా! మరి శరీరంలో యెక్కడా అటువంటి మచ్చలు రాలేదేం? రాక రాక ముఖం మీదే రావాలా యింకెక్కడా స్థలం లేదన్నట్లు? తనకి ఒక్కసారిగా యేడ్పు వచ్చేసి దోసిట్లో ముఖం కప్పుకొని అక్కడే చతికిలబడి యేడ్వసాగింది నిశ్శబ్దంగా. ఎక్కువ కష్టానికి అత్తగారూ, భర్త వచ్చి విషయం గ్రహించి తనని యెంతో ఓదార్చేరు. జబ్బుపడి లేచినవాళ్లు నలుగురూ చూడటానికి వచ్చిన అన్నయ్యలు, వదిన కూడ తనకెంతో నచ్చచెప్పారు బాధపడొద్దని. ఇవాళ వుండి రేపుపోయే అందం శాశ్వతంకాదు సావిత్రి! మనస్సు ప్రధానం. అంతః సౌందర్యాన్ని మించిన అందం మరొకటిలేదు. ఏ...దీ హాయిగా ఒక్కసారి నవ్వు....!" అని భర్త బుజ్జగించి ప్రేమతో ఒళ్ళోకి లాక్కుంటూంటే తన మనస్సు తేలిపోసాగింది. ఎంత విశాలహృదయం తన భర్తది. ఏనాడో నోచుకున్న నోములపంట తన భర్త, ఎంతటి అదృష్టం చేసుకోబట్టి యిటువంటి వార్ని పొందగలిగింది. ఆ రాత్రంతా సంతోషంతో కృతజ్ఞతతో నిద్రే పట్టలేదు తనకు. భర్త చూపిస్తున్న ఆదరణలో తనముఖం సంగతే పట్టించుకోక ఋణంమరిచిపోయింది. కాని ఈ మధ్య తన భర్త ప్రవర్తనేమిటి యిలా మారిపోతోంది. రోజు రోజుకీ తనంటే అతనికి బొత్తిగా కిట్టడంలేదేం? తన పొడంటేనే యెందుకంత అసహ్యించుకుంటున్నాడు?? తనేం మాట్లాడబోయినా విసుగుదలతో అనవసరంగా తిడుతూ తన ముఖాన్ని వేలెత్తి చూపిస్తున్నాడేం??? భగవంతుడా.....! ఆయనలో నిజంగానే మార్పు వస్తోందా! తనంటే రోత కలుగుతోందా ఆయనకి. తను బాధపడుతున్నప్పుడు లాలించి ఓదార్చిన భర్తేనా అకారణంగా తనని చీదరించుకుంటు

న్నది. ఇదీ యెప్పటికీ యిలాగే సాగుతూవుంటే తను భరించగలదా! ఆయన ప్రేమలేని జీవితం తన కెందుకు? అతని ప్రేమే కరువయిన పక్షంలో తనకింక యీ జీవితంతో పని లేదు. ఇది నిజం. ఆలోచన బరువులలో తల వేడెక్కిపోగా బాధతో కణతలు నొక్కుకో సాగింది. ఇంతలో

"అమ్మగారూ! గిన్నెలెయ్యండి" అన్న పనిమనిషి పిలుపుకి వులిక్కిపడి దిగ్గున మంచంమీంచిలేచి గబ గబ కళ్ళు ఒత్తుకుని, ముఖం కడుక్కొని అద్దంలో తననోసారి చూసుకుంది. రేగిన జుట్టు, యేడ్చేడ్చి యెరుపెక్కిన కళ్ళు, వుబ్బెత్తుగా వాచినకనురెప్పలు, యెర్రగా కందిపోయిన ముక్కు, సన్నగా వణికే పెదాలతో తన రూపం తనకే వెగటు కల్గించింది.

"బేగెయ్యండమ్మా! యెండకి కాళ్లు కాలిపోతున్నాయ్"

"అబ్బ. వస్తున్నానే. అరవకు." అని వంటింట్లో అంట్ల గిన్నెలు నీడ పట్టున బయటపడేసింది. ఒక గిన్నెలో అన్నం కూర, పులుసు యిస్తూ....

"వెంకమ్మా! యీ అన్నం ఇక్కడే తినేస్తావా? ఇంటికి పట్టుకుపోతావా??" అంది.

"ఈడే తినేత్తానమ్మా! ఇంటికాడకి సందేలకిగాని పోను"

"సర్లే, ఇక్కడ పెడుతున్నా. చూసుకో. కాకులు వస్తాయిమళ్లా" అని ఒక వారగా పెట్టడంతో అంట్లగిన్నెలు తోమబోతున్న వెంకమ్మ యెక్కువగా మిగిలిపోయిన అన్నం, కూర, పులుసులకేసి ఆశ్చర్యంగా చూసి సావిత్రికేసి మార్చి మార్చి చూసింది.

"ఏటమ్మా అలాగున్నారియాల. ఒంటో బాగోనేదా?" అని అడిగేసింది వుండబట్టలెక.

"ఆ....కొద్దిగా తలపోటుగా వుంది లేవే!" అని సాధ్యమయినంతవరకు తన యేడ్చిన ముఖం దానికంట పడకూడదన్న భావంతో యింట్లో కొచ్చేసి పడుకొంది. కొద్దిసేపయింతర్వాత "గిన్నెలన్నీ లోన పెడ్తున్నానమ్మా! నే పోతున్నా! తలుపు యేసుకోండి" అంటున్న వెంకమ్మ కేకలకి లేచి వెళ్ళి తలుపేసి తిరిగి వచ్చిపడుకుంది. ఓ మూల ఆకలి దహించేస్తోంది. భర్త చీత్కారం గుర్తుకొచ్చి మాటి మాటికీ కళ్ళల్లో నీరు రాసాగింది. నీరసంతో యెప్పుడు నిద్రపట్టేసిందో సావిత్రికే తెలియదు. తలుపు ధన్ ధన్ మని చప్పుడవడంతో గాభరాగాలేచి తలుపుతీసిచూస్తే యెదురు గుండా కోపంగా నిల్చుని వున్న భర్త.

"ఏం? అంతఒళ్ళుఎరుగని నిద్రా. పాడు నిద్ర. సాయంత్రం అయిదు గంటలయినా, తలుపులో మూల బిర్రలవుతున్నా తెలియకుండా." అని విసురుగా తనని తోసుకుంటూ లోపలికి

వచ్చేకాదు. ఏం మాటాడగలదు తను. మౌనంగా లోపలికి వెళ్ళి గబగబ ఉప్మా తయారు చేసి, కాఫీ కలిపి తీసుకు వచ్చింది. పేపరు చదువుకుంటున్న భర్తతో.... "తీసుకోండి. చల్లారి పోతుంది." అని ఉప్మాప్లేట్, కాఫీ గ్లాసు టీపాయ్ మీద పెట్టింది. ఒక్కసారి పేపర్లోంచి తలెత్తి సావిత్రి వంక చూసి టీపాయ్‌పై దృష్టి సారించాడు శంకరం. పొగలు గ్రక్కుతున్న కాఫీ, జీడి పప్పు పలుకు లక్కడక్కడ కనిపిస్తున్న ఉప్మా చూసేసరికల్లా జిహ్వాలే చొచ్చినట్లయి పేపర్ మడిచి ప్రక్కకి పడేసి టిఫిన్‌ప్లేట్ అందుకుని తినసాగేడు. భర్త నీడంటేనే భయపడుతున్న సావిత్రి అక్కడ్నించి వెళ్ళబోయేసరికి "నీకేది? నువ్వుకూడ యిక్కడికే తెచ్చుకో" అన్న భర్త అనునయానికి కట్టలు తెంచుకొస్తున్న దుఃఖాన్ని మునిపంటితో ఆపి, తనూ టిఫిన్, కాఫీ తెచ్చుకొని భర్తకి కొంచెం దూరంలో కూర్చుంది. దుఃఖంతో పూడుకుపోయిన గొంతుక లోనికి వుప్మా దిగక నానా అవస్థాపడసాగింది. క్రీగంట సావిత్రి అవస్థ గ్రహించిన శంకరం "సావిత్రీ! ఎందుకంతలా యేడ్చేవు? నేనేదో మనస్సు బాగోక యేదో తిట్టేసే అనుకో.... అంతలా బాధపడాలా .. చెప్పు. ఆఫీసులో పనిచేసిన చికాకుతో యింటికొచ్చిన నాకు తలుపెంతకీ తీయకపోవడంతో కోపం వచ్చిందే



ఒకానొక విందు సందర్భంలో వెంకట్రావ్‌కి ఓ అందమైన నర్స్‌తో పరిచయ భాగ్యం కల్గింది. మాటల సందర్భంలో హుషారులో వున్న సదరు వెంకట్రావ్ అన్నాడు కదా.

"ఈసారెప్పుడైనా ఆస్పత్రికెళ్ళే అవసరం వచ్చినప్పుడు తప్పకుండా మీరున్న ఆస్పత్రికి వస్తా"

దానికా చిన్నది నవ్వునాపుకుంటూ "మీరా మాట వెంతకావచ్చు. ఎందుకంటే నేనుంటున్నది పశువుల హాస్పటల్లో" అచ్చెప్పింది. ...

బిత్తరపోయిన వెంకట్రావ్ క్వశ్చన్‌మార్క్ ముఖం పెట్టాడు_

తప్పు నిన్ను బాధ పెట్టడం నాకు సరదా ..నా! ఇలా చూడు. కళ్ళెంత వాచిపోయాయో తెలుసా! లే తొందరగా ముఖం కడుక్కొని తయారవు. సినిమాకు పోదాం. చాలా కాలమైంది చూసి" అన్నాడు.

"మరి ప్రసం..ట యింకా కాలేదు" తడబడుతూ అంది.

"ఫర్వాలేదు. ఈ ఒక్కరోజుకీ హోటల్లో చేద్దాం. మరి తొందరగా తినేసెయ్. క్విక్" అని ఉత్సాహంగా చటంతో ఉద్వేగంతో తడిసిపోయి గబ గబ వెళ్ళడం చూసి లోపలికి వెళ్ళి అయిదు నిమిషాలలో ముస్తాబయింది. శంకరానికి యిష్టమయిన పసుపుపచ్చని బార్డరు గల గులాబిరంగు చీర, అదే రంగు చోళీ వేసుకుని జళ్లో గులాబీలు పెట్టుకుని వచ్చింది. ఆ విధంగా సావిత్రిని చూడటంతో కొద్దిగా ఉల్లాసం తెచ్చిపెట్టుకున్న శంకరం మనస్సు చిటుక్కుమంది. వెంటనే "ఎక్కడకీ వెళ్ళొద్దు అందాముకున్నావాళ్లా చిన్నబుచ్చుకుంటుందని అ ప్రియత్నం మానుకున్నాడు. మూడు మాసాల క్రితం సావిత్రిని యీ విధంగా చూచినప్పుడు తన కళ్ళకి రతీదేవిలా కన్పించి ముద్దుల వర్షం కురిపించేవాడు. కాని యిప్పుడూ....ఆగంటు....గంటుముఖం కొట్టొచ్చినట్లు కనబడి తనని అపహాస్యం చేస్తోంది. సినిమా చూస్తున్నాడన్నమాటేగాని ధ్యాసంతా యెప్పుడింటికి వెళ్ళిపోదామా అనే. ప్రక్కకి తిరిగి భార్య ముఖంలోకి చూశాడు. సావిత్రి సినిమా చూడటంలో లీనమయిపోయింది. సినిమా నచ్చలేక" యెలా వుంది. ?' అని అడిగాడు శంకరం యేం మాట్లాడకపోతే బాగుండదని.

"బాగానే వుంది. మరి మీకో" బొరుసుచేసి అడిగింది సావిత్రి.

"ఏమో" భర్తనుంచి ఆ సమాధానం రావడంతో తెల్లబోయింది.

ఈయన సినిమా చూడలేదా! లేక యెలావుందో తనకి చెప్పడం యిష్టం లేకా! అనుకొని పైకే అనేసింది. మీ అసలుసినిమా చూశారా లేదా?" అంది.


ఆ ప్రశ్నకి శంకరం కొద్దిగా కలవరబడి దాన్ని కప్పిపుచ్చుతూ "చూస్తేనేం, ఏమిటో అంత నచ్చలేదు" అన్నాడు. సావిత్రికి ఆ సమాధానం తృప్తి కల్గించలేదని గ్రహించి మౌనంగా హోటల్ కేసి దారితీశాడు. ఆ రాత్రి సావిత్రి మనస్సంతా ఫుల్లా సంతోషంగా, తను పొరబడింది. తన భర్తకి తనపై ప్రేమ తగ్గలేదు. ఏదో చికాకువల్ల తిడితే తనే అనవసరంగా బాధపడి అతన్ని అపార్థం చేసుకుంది. ఇలా ఆలోచించుకుంటూ నిశ్చింతగా నిద్రపోయింది. కలతచెందిన మనస్సుతో నిద్రరాక అవస్థ పడుతున్న భర్తని ఆమె గమనించలేదు. ఆ తర్వాత నాల్గు

రోజులనరకు శంకరం ముభావంగానే వున్నాడు. సావిత్రిని పల్లెత్తు మాటనక జాగ్రత్త పడ్డాడు. అలాగని ఆప్యాయతగా మాత్రం మాట్లాడలేదు. అయిదో రోజున యింక తన మనస్సంఘర్షణతో పోటీపడలేక తిరిగి బయటపడి పోయాడు. భోజన సమయంలో చారు రుచికరంగా లేకపోవడంతో "ఇది చారా! చింతపండు నీళ్ళా! ఛ... పెద్ద వ్వంటలు. రుచీ పచీ లేక తినాలా.... పారేయాలనా? ఏకంగా గిన్నెడు చారు పెట్టేవు. కడుపా కాటకనా?" .. నువ్వో తాత్రిగి అఘోరించు. పాడుకొంప. సుఖంలేదు ప్రాణానికి" అని గట్టిగా అరుస్తూ తింటున్న కంచాన్ని విసిరికొట్టి అక్కడ్నించి లేచి వెళ్ళిపోయాడు. అనుకోని యీ హఠాత్పరిణామానికి బిత్తరపోయి ప్రాణాలరచేత పట్టుకొని భయం భయంగా భర్తకేసి చూసింది. అదే క్షణంలో భర్త తనకేసి చూసిన నిరసన చూపుకి తన ప్రాణం యింకా యెందుకు పోలేదా భగవాన్! అని మెల్లగా యేడ్వసాగింది. "నీకంత యేడ్వాలని మనస్సుగా వుంటే యెక్కడికైనా పోయి తీరుబడిగా యేడ్వు. అంతేగాని నా యింట్లో యీ యేడ్పులు, పెడబొబ్బలు పనికిరావు. చాలక పోతే ఏడ్పొకటి వచ్చు సిగ్గులేకపోతేసరి మొహానికి" అని ఎంత హడావిడిగా వచ్చాడో అంత హడావిడిగా దూసుకుపోయాడు

సావిత్రి మనస్సు మొద్దుబారిపోయింది. అవును. ఆయన పూర్తిగా మారిపోయారు. ఇందులో సందేహంలేదు. తనేమి పొరపాటు పడలేదు. దీనికంతటికీ కారణం అతను మాటిమాటికీ గుర్తు చేసే తన ముఖమే. అతని యెదుటగా తను తిరిగినన్నాళ్ళు తనకీ తిట్లు తప్పవు. భగవంతుడిచ్చిన శాపమేగాక భర్తనుండి తనకీ దీవెనలు కూడానా! ఎందుకు తనకీ శిక్ష? తనేం పాపం చేసిందని?? ఆ పైన వెఖరి విషమించి యింకా దారుణంగా ప్రవర్తించకుండానే తనీ లోకంనుండి నిష్క్రమించాలి. అదే తనకు శరణ్యం. అలా నిశ్చయించుకొని భర్త అఫీసుకు వెళ్ళాక అతని పెట్టెలు, బీరువా, డ్రాయరు సొరుగు అన్నీ వెతకసాగింది. తనకు కావల్సిన పుస్తకం కోసం. అది దొరకడంతో గుప్పున వేసేసి దడదడ కొట్టుకుంటున్న హృదయంతో అతని డైరీలోని పేజీలు త్రిప్పసాగింది. హఠాత్తుగా ఒక పేజీ దగ్గర ఆగిపోయింది. అందులో "సావిత్రి - ఏరికోరి చేసుకున్న అందమైన పిల్ల. కాని విధి వక్రించింది, దురదృష్టం తనని వెక్కిరించింది. ఫలితం తన భాగ్యస్వామిని సావిత్రి అందవిహీనురాలు అయిపోయింది. అయినా

యెలాగో సర్దుకుపోగల్గుతున్నాను. ఆమెని చూస్తోంటే జాలేస్తోంది" కన్నీరు తిరిగింది సావిత్రికి. ఇంకా పేజీలు తిప్పిచూసింది. ఒక పేజీలోని విషయాలు చదివిన సావిత్రికి కాళ్ళ క్రింద భూమి తిరుగుతున్నట్లు భావించి కుప్ప కూలిపోయింది. "సావిత్రింటే నాకసహ్యం పుడుతోందెందుకు? దానిని కప్పిపుచ్చి ప్రేమగా వుండాలని కనీసం నటించాలన్న తన తాపత్రయం అంతా వృధా అవుతోంది. ఆమెని మనసారా ప్రేమించలేక పోతున్నాను. ఆ ముఖాన్ని రెండు చేతులతో దగ్గరికి తీసుకొని ప్రేమతో ఆవేశంగా ముద్దు పెట్టుకోలేకపోతున్నాను. అలా వూహించుకుంటేనే యేదో కంపరం పుట్టుకొచ్చి వికారం కల్గజేస్తోంది. ఇదంతా తన బలహీనతవల్లనే కదా. ఆమె ఎదురుగుండా లేనప్పుడు యేవేవో వూహించుకొని, ఆమెని సంతోష పెట్టాలన్న ఆలోచనలతో యెంతో ఆవేశం రావడం, తీరా అమెని చూసిన వెంటనే చప్పగా చల్లారిపోతున్నాను. తనపిల్ల కావటం లేదు ప్రేమగా వుండడం భగవంతుడా! ఎందుకు నాకీ నరకం సృష్టించావు? నాలో యెందుకీ బలహీనత జనిస్తోంది?? మనిషికి బాహ్య అందమేనా ప్రధానం??? ఎన్నో కబుర్లు చెప్పిన తనేనా నిజమైన పరిస్థితి వచ్చినప్పుడు జారుకుంటున్నది. ఆమెతో నే నీ జన్మకి తృప్తిగా మాట్లాడగలనా? చివరికి మా సంసారం యేగతి పడ్తుంది? ఇన్నీ చెలరేగుతున్న నా భావాలని యేమాత్రం పసిగట్టినా ఆ సున్నిత హృదయం తట్టుకోగల్గుతుందా? పాపం! ఆమె మాత్రం యేమి చేయగలదు? తనసుండి ఒక్క మధుర వాక్కును వింటేనే ఎగిరి గంతేస్తుంది. పిచ్చిపిల్ల. అటువంటి ఆమెకి తనెలా ద్రోహం చేయగలను? అలాగని .. ఆమెతో మునుపటిలా .తనుండలేడు. దీన్నంతకీ అంతమెప్పుడు ముక్తి? ఈ జన్మలో తను తిరిగి సంతోషంగా గడిపే దినాలున్నా. యా ప్రభూ!".

చప్పున డైరీ మూసేసి. ఒక దృఢ నిశ్చయానికి వచ్చేసింది సావిత్రి. బాహ్య సౌందర్యానికి ప్రాధాన్యత యిచ్చే ఈ లోకంలో తన కిక పని తీరిపోయింది. శంకరంతో తన కాపురం అధ్యాయం ముగిసిపోయింది. తను చచ్చిపోతే తిరిగి శంకరం ఓ చక్కని చుక్కకి భర్తయిపోతాడు త్వరలో. అప్పుడు - అప్పుడు యెంతో సంతోషంగా కాలం గడుపుతాడు. పోనీ అతనైనా సుఖంగా వుండడమే తనకి కావల్సింది. అతన్ని కష్టపెడుతూ తను వెలిగించే రాచకార్యమేముంది గనక? భగవంతుడు తన నోవిధంగా మంచి చూపే చూశాడు. ఇంకా పిల్లల్ని ప్రసాదించలేదు. లేకుంటే అదో సమస్య యెదురై కూర్చునేది అనుకొని తలుపులు తీసేసి యివతలకి వచ్చేసింది. ఇదే తన తీసి



తంలో చిట్టచివరిరోజు. సాయంత్రం ఒక్కసారంటే ఒక్కేసారి ఆయన్ని చూసేస్తే యింక ఈ జన్మకి చాలు. తిరిగి తనకి జన్మంటూ ప్రసాదించకు ప్రభూ! చివరిసారిగా తన చేతివంట టిఫిన్‌చేసి మరీ యీ లోకాన్ని విడిచి పోతాను. తన అత్తగారు వచ్చినప్పుడు ఆమెకి నిద్రరాకపోతే తెప్పించిన నిద్రమాత్రలు యింట్లో వుండనే వున్నాయి. ఇలా ఆలోచించుకుని పను లన్నీ ముగించేసి పతిదేవుని రాకకై యెదురుచూస్తూ కూర్చుంది సావిత్రి. తలలో సన్నజాజిపూలు పెట్టుకొని, తనకు నచ్చిన నైలెక్సు ఆకుపచ్చ బార్డరుతో వున్న తెల్లనిచీర, ఆకుపచ్చ రంగు బ్లవుజూ వేసుకొంది. క్షణాలు నిమిషాలుగాను, నిముషాలు గంటలు గాను మారిపోతోంది గని ఎక్కడా శంకరం వచ్చినజాడలేదు. గడియారం ఏడు గంటలు సమయం సూచిస్తోంది. ఎన్నడూ యింత ఆలస్యంగా రాలేదు. ఈరోజు యింత లేటయిందేమిటి చెప్మా! అనుకుంటూ కుర్చీలో వాలి కళ్ళుమూసుకుంది. అలా యెంతసేపు గడిచిందో తనకే తెలియదు. తన భుజాల్నెవరో పట్టి కుదుపుతున్నట్లయి కలవరపాటుతో కళ్లు తెరచింది. తన కనులని తనే నమ్మలేకపోతోంది.

"సావిత్రీ! మనం అదృష్టవం

తులం సావిత్రీ. లేలే, నీకో శుభవార్త చెప్తాను'' అని సంతోషంతో వెలిగి పోతున్న భర్త కన్నులలోకి ''ఏమిటి'' అన్నట్లు నిర్లిప్తంగా చూసింది.

''నీకో మందు పట్టుకొచ్చాను. అదేమిటో తెలుసా? చెప్పుకో చూద్దాం!'' ఉత్సాహంగా మాట్లాడుతున్న భర్త వైఖరికి అయోమయంగా ''నాకెలా తెలుస్తుందండీ? నాకు మందేమిటి?'' అంది అర్థంగాక. ''దీని కోసం ఎన్ని పాట్లు పడాననుకున్నావ్? ఎంతమంది డాక్టర్లతో చర్చలు చేశాననుకున్నావ్? చివరికెలాగైతేనేం సాధించాను. చూడు సావిత్రీ! యీ క్రీమ్ పడుకో బోయేముందు ముఖానికి రాసుకుంటే నెల్లాళ్ళలో మామూలుగా అయిపోతుందట! నల్లని మచ్చలన్నీ మచ్చుకైనా కనబడవుట! కొద్దిగా చిన్న చిన్న గుంటలున్నా అవేమంత యెబ్బెట్టుగా కనిపించవు. నా సావిత్రీ! నా హృదయేశ్వరీ! నిన్ను తిరిగి మామూలుగా చేసుకొంటున్నాను. అదే నా కా[illegible]సింది. నా సావిత్రి తిరిగి బంగారు బొమ్మలా వుంటుంది!'' అంటూ సావిత్రిని కౌగలించుకొని వూపిరి సలపనంతగా వుక్కిరి బిక్కిరి చేసేసి ముద్దులతో నింపేస్తున్న భర్తకేసి చూస్తూ — ''యిది కలా నిజమా? అని నిర్ఘాంత పోయింది. ఆ వెంటనే భరించరాని సంతోషంతో వెక్కి వెక్కి ఏడ్వసాగింది. శంకరం చలించి పోయి సావిత్రీ! ఏడుస్తున్నావా? నిన్ను నేను చాల కష్టపెట్టాను కదూ? నా మాటలతో నా చేతలతో నిన్ను హింసించాను. నేను అతిదుర్మార్గుణ్ణి సావిత్రీ! దుర్మార్గుణ్ణి! నన్ను క్షమించవూ?'' అని కంటినీరు తుడుస్తూ యింకా దగ్గరగా లాక్కుంటూ కళ్ళలోకి ప్రేమగా చూస్తున్న భర్తని యింక వుండబట్టలేక అడిగేసింది సావిత్రి — ''ఏమండీ! నేను అందంగా వుంటేనే మీ ప్రేమకి అర్హురాలినా? లేకుంటే కానన్నమాటేనా? ఎన్నటికీ మాసిపోక శాశ్వతంగా నిల్చే అంతఃసౌందర్యమే గొప్ప అన్న మీరే నన్ను అసహ్యించుకున్నారా? నిజం చెప్పండి. నన్నింత ప్రేమగా దగ్గరకి తీసుకున్న క్షణం జబ్బుచేసిం తర్వాత యెప్పుడయినా వుందా? మీ ప్రేమ కరువైతే నేనింక జీవించలేను. నన్ను దయచేసి అసహ్యించుకోకండి'' దుఃఖంతో మరి మాట్లాడలేకపోయింది. ''లేదు సావిత్రీ! లేదు. నిన్నింకెప్పుడూ కష్టపెట్టను. నిన్ను అనవసరంగా ఇకమీదట తిట్టను. నేను చాల మూర్ఖుణ్ణి. ఎప్పటిమాదిరిగా నిన్ను ప్రేమతో చూసుకుంటాను. ఒకవేళ నీ ముఖం మామూలుగా కాకపోయినప్పటికీ నీ మీద ప్రేమ సన్నగిలదు. మన జీవితంలో వసంతాలు తిరిగి తొంగి చూస్తాయి. ఇది ముమ్మాటికీ నిజం. నమ్ము నమ్ము సావిత్రీ! నమ్మి నన్ను క్షమించలేవా?'' అని దీనంగా అడుగుతున్న భర్తకేసి ఆనందపారవశ్యంతో చూస్తూ తన సున్నితమయిన వ్రేళ్ళతో అతని పెదాలు మూసి భర్త కౌగిట్లోకి మరింత ఒదిగిపోయింది సావిత్రి.

•••

ఎగరేసిన ఎర్రని జెండా...

"ఏంటే గంగీ ఆ ఓటలుకాడ ఆ నైట్లేటే - కళ్లు మెర్సిపోతున్నాయి. ఏటే యిశేషం?"

ఆ ప్రశ్న వేసింది - ఎర్రన్న. యాచకుడు. ఆ వృత్తి తప్ప మరో గత్యంతరం లేనివాడు. ఏ బీసీ నాటిదో ఓ గుడ్డ మొలకి చుట్టుకున్నాడు, ఏ రెయిల్వే వాడిచ్చేడో ఓ కోటు [చిణిదే] కప్పుకున్నాడు. గాజుగోళా లాంటి కళ్ళున్నవాడు. ముఖంలో నిరాశా - దైన్యమూ అనంతంగా వున్నవాడు. ఇల్లులేనివాడు. పైసా వెదిలించే మహాప్రభావుల జాలి తప్ప - మేళ్ళూ - కాళ్లూ - డార్లింగులూ - మోసాలూ - కృత్రిమాలూ ఏవీ అక్కర్లేనివాడు వృద్ధుడు.

"ఏవో - సీమ దొరవొచ్చినారు కావాల ఎల్దాం పదబాబా. మెతుకులయినా ఆడేస్తారేమోరే?"

ఆ మాటలన్నది గంగి. పధ్నాలుగేళ్ళ బాలిక. చింపిరిజుత్తూ - చారెడేసి కళ్ళూ వున్న పిల్ల. బాగా మాసిన జాకెట్టూ - బాగా చిరుగులుపడి మాసిన పరికిణీ కట్టుకుంది. ఆమె గుండెల దగ్గర అటూ - ఇటూ రెండు ఇడ్లీలు పెట్టినట్టు ఎత్తుగా వుంది. ఆమెలో యౌవ్వన ప్రాదుర్భావం ఎప్పుడా ఎప్పుడా అన్నట్టుంది. గంగి ఎర్రన్నకూతురు కాదు. ఎవరో మహాతల్లి కని పారేసిన రక్తపిండం: ఎవరికీ అక్కర్లేక పోయిన మాంసఖండం. దాన్ని పెంచి గంగిగా పెద్దదాన్ని చేసేడు ఎర్రన్న.

"ఇంత అద్దరాత్రేల బిచ్చమెవరిస్తారే గంగీ? దేశం సచ్చిపోయింది. ఏం దేశవో ఏవో!" అన్నాడు ఎర్రన్న.

ఆదేశం ఎక్కడో లేదు. ఈ భూమండలంలోనే - భరతఖండంలోనే వుంది. ఆ దేశంలో అన్నీ వున్నాయి. అక్కడ కులాలున్నాయి. మతాలున్నాయి. దేవాలయాలున్నాయి. చర్చిలున్నాయి. మసీదులున్నాయి. అమెరికా అప్పులున్నాయి. అమెరికానుంచి దిగుమతైన సినిమాలున్నాయి. సొంత "కల్చర్" వుంది. దిగుమతిచేసుకొన్న కల్చరూ వుంది. సొంత సాహిత్యం వుంది. దిగుమతి చేసుకున్న సాహిత్యమూ వుంది. అక్కడ ప్రజా

రామవరపు వేణుగోపాలరావు

స్వామ్యం వుంది. పత్రికలున్నాయి. పెట్టుబడిదారీ వ్యవస్థవుంది. పెత్తందారీ వుంది. ప్రకృతి సంపదా డబ్బూ కలిగి సుఖంగా జీవిస్తున్న "కొందరు" వున్నారు. ఏమీ లేకుండా దారిద్ర్యం అనుభవిస్తున్న "ఎందరో" వున్నారు. ఒంటిని దాచుకోడానికి చీరముక్కయినా లేదని - వున్నా - అన్నీ చిరుగులేననీ వేదన పడేఆడవాళ్ళున్నారు. ఎన్నో చీరలున్నా ఒళ్ళు సరిగ్గా కప్పుకోని ఆడవాళ్ళు వున్నారు. నైట్ క్లబ్బులున్నాయి. గూఢచారి సినిమాలు . జేమ్స్‌బాండ్ పిక్చర్లూ వున్నాయి. విస్కీ, బ్రాందీ, రమ్, జిన్ మొదలైన విదేశీ సరుకుతోబాటు స్వదేశీ సరుకు సారా కూడా వుంది. ప్రొహిబిషన్ కొన్నిచోట్లలోనేవున్నా సారా అమ్మకం అన్నిచోట్లా వుంది. నరమాంసం రుచి చూపించే వ్యభిచార గృహాలున్నాయి. పావలాకీ అర్ధకీ అమ్ముడుపోయే ఆడదాని మానాలున్నాయి. అయిదుకీ పదికీ ఆత్మని అమ్ముకునే అధమాధములూ వున్నారు .... డాక్టర్లున్నారు .... ఇంజనీర్లున్నారు. ఏక్టర్లున్నారు. రాజకీయ నాయకులున్నారు. భూస్వాములున్నారు . . కార్మికులూ, కర్షకులూ, విద్యార్థులూ వున్నారు. అందులో అన్యాయానికి బలైపోతూ - నోరు పెగల్చని వాళ్ళున్నారు. కడుపే కైలాసం అనుకునే వాళ్ళూ వున్నారు. తడిగుడ్డతో గొంతులు కోసేవాళ్ళూ వున్నారు. వీటన్నిటినీ మౌనంగా చూస్తూ — కిమ్మనకుండా నిశ్చలంగా వుండే మేధావులూ వున్నారు. ఆ దేశంలో కాపిటలిజం- సోషలిజం - కమ్యూనిజం -క్ధోనిజం- గుండాయిజం అంటే అర్థాలు తెల్సిన వాళ్ళూ వున్నారు.

ఆ దేశంలోని ఓ నగరంలో ఓ కూడలి స్థలంలో ఒక పెద్ద హోటలుంది. అది ఆరంతస్థుల భవనం. ఆ రోజు నక్షత్రాలన్నీ ఆకాశంనుంచి రాలిపడి ఆ భవనానికి అంటుకుపోయేయా అన్నట్టుంది. రాత్రి పట్ట పగల్లావుంది. హోటల్లోపల జనం ఎంతో సందడి చేస్తున్నారు. అందులో క్రిస్టియన్స్ వున్నారు. హిందువులున్నారు. ముసల్మాన్లూ వున్నారు. అందరూ చాలా



ఆనందంగా త్రుళ్ళుతూ - పేల్తూ వున్నారు. సీసాల్లోని రంగురంగుల ద్రవాల్ని గాసుల్లోకి ఒంపుకొని తాగి మత్తెక్కుతున్నారు. ఆ మత్తులో ఆ నిషాలో ఇంద్ర ధనుస్సు అగ్నిపర్వతం మీదపడిముక్కలైనట్టు నవ్వుతున్నారు. తుళ్ళుతున్నారు.

ఇంత కోలాహలానికీ గోలకీ కారణం ఆవేళ డిసెంబర్ 31. రాత్రి పన్నెండుదాటగానే కొత్త సంవత్సరం, కొత్త నెల, కొత్త తేదీ వస్తాయి. అందుకే ఇంత సంరంభం. కొత్త సంవత్సరానికి ఆహ్వానం అది! పాత జీవితానికి స్వస్తి వాచకమది!

పన్నెండు దాటింది. జీరో అవర్ ప్రారంభం అయింది. గోల ..గోల. నిషా ఎక్కిన కళ్ళు. కైపెక్కిన ఒళ్ళు. తడబడే కాళ్ళు. హోరుమని ప్రభంజనంలా రోడ్డుమీదికి దూసుకొచ్చేరు. కేకలు ..పిచ్చికేకలు ఈలలు..వెర్రి ఈలలు. పాటలు .. పద్యాలు. .. నాట్యాలు అంతానడిరోడ్డుమీదే!

ఇది ఏసంస్కృతికి ప్రతిబింబమో!
ఏ నాగరికతకు రూపకల్పనో!!

పందుల్లా- రాబందుల్లా- డేగల్లా కట్టుతప్పి పిచ్చెక్కిన గుర్రాల్లా రోడ్ల మీద దౌడు తీస్తున్నారు. ఎక్కడేనా ఆడదంటూ కన్పిస్తేచాలు- దాని రొమ్ములు పిడికిట్లో యిముడ్చుకుంటున్నారు. ఇమడకపోతే కసిదీరా గాట్లు నాటిస్తున్నారు. జాకెట్లు చింపుతున్నారు. చీరలు వూడపీకుతున్నారు. బలవంతాన బుగ్గల్ని ముద్దులాడుతున్నారు. పదేనేళ్ళ బాలనుండి- అరవైయేళ్ళ వృద్ధురాలి దాకా అందరూ వాళ్ళ కళ్ళకి భువన మోహనంగా కన్పిస్తున్నారు. ఎందుకు? ఎందుకు? ఎందుకు? ఎందుకో ఎవరికీ తెలీదు- ఎందుకలా చేస్తున్నారో- ఏం చేస్తున్నారో తెలీని మదాంధత వాళ్ళని ఆవరించి-వూపిరి సలపకుండా చేస్తోన్నది.

కాకి చొరవీల్లేని కీకారణ్యం తగులడ్తూ కరకర మంటున్న ధ్వని. పక్షులూ మృగాలూ మంటలకి వెరచి పారిపోతున్న రెక్కలల్లార్పులూ- పద ఘట్టనలూ...సింహాలగర్జన్లూ-ఏనుగుల ఘీంకారాలూ ఖడ్గమృగ ప్రచండ విరావాలు—

అంతలో- ఆ అరగడియలో ఓ లేడికూన కేక.

"బాబా! బాబా!"

సింహనాదాల మధ్య- ఏనుగుల ఘీంకారాలమధ్య ఆ పిలుపెవరికీ వినపళ్ళేదు!

మళ్ళీ....

"బాబా! బాబా!...."

పులిపంజా విప్పచ్చిన రక్తపు మడుగు పారే చప్పుడులో- ఏనుగు కాలికింద పడి నచ్చుతి చప్పుడి అస్యే శబ్దంలో - ఆ పిలుపెవరికీ వినబడనే లేదు!!!

పదేనేళ్ళ నిండని సంగి శరీరం

ఇద్దరు గూండాల మధ్య చిక్కి-పోయింది. పిన్నీసులతో - పీటముడులతో నిండిన జాకెట్టుని చించి పీలికలు చేస్తున్నాడొకడు. మాసిందే అయినా తెలుపురంగు లంగాని ఊడలాగుతున్నాడొకడు.

'చెనకి' చూడ్డానికి ఆమెది 'పగడాలమోవి' కాదు. కేవలం పాచికంపు కొట్టే పదేనేళ్ళ బాలిక నోరు!

'ముద్దులుంచ' డానికి - 'జిగిగోటి కత్తుల తీరు' దానికి ఆమెవి 'కుదు చెక్కులు' కావు - దైన్యంతో - దరిద్రంతో - వైరాగ్యంతో నీడలు నింపుకున్న తోలు తెరలు.

'వగవగ బిగిపట్టు' పట్టడానికి 'పుడుకుటకూ ఆమెవి 'గబ్బిగుబ్బలు' కావు. స్త్రీత్వం తెలిజేసే రొమ్ముల మొగ్గలు మాత్రమే!

'రతికేళి' 'దుమసు' గా సలపడానికి ఆమె ప్రౌఢ-వికసిత పుష్పం-కానే కాదు.

అయినా-ఎందుకిలా జరుగుతోంది?

ఏమైందసలు??

ఏ పెద్దల అండదండలతో వీళ్ళీ పని చేస్తున్నారు? ఏ ప్రజాస్వామ్యం-ఏ స్వాతంత్ర్యం వీళ్ళకీ హక్కిచ్చింది? యూనిఫారాలు చీకట్లో గుసగుసలాడూ ఈ మానభంగానికి ప్రత్యక్ష సాక్షు లౌతూకూడా ఎందుకే మౌనవ్రతం పూనేరు? ఏ నాగరికత, ఏ సంస్కృతి ఏ స్వాతంత్ర్యం-ఏ ప్రజాస్వామ్యం-అర్ధ నాగరికత-ఏ విదేశీ నాగరికత-అసలు ఏ మానవత వీళ్ళనిలా చెయ్యమని లైసెన్సిచ్చింది..?

సమాధానం దొరికేలోగా - జరగాల్సిన భీభత్సకాండ జరిగిపోయింది. పదేనేళ్ళ బాలిక శరీరం - మానం హూనం నుగ్గు నూచం అయింది. రక్తంతో తడిసిన పరికిణీని కర్రతో అందుకున్నాడొకడు. గాల్లోకి ఎగరేసేడు. రక్తంలో మునిగిన ఒకప్పటి ఆ తెల్లని గుడ్డ ఎర్రగా మారింది. జెండాలా ఎగరేస్తూ ముందుకి తుళ్ళుతూ పేలుతూ సాగిపోయేడతను!

సర్వం అపహరించబడ్డ ఆ బాలిక నిశ్చైతన్య అయి నేలమీద పడుంది. ఆ కట్టెలో ప్రాణం వుందో లేదో పోల్చలేనంత వికృతంగా వుంది. అలా అర్ధనగ్నంగా పడివున్న ఆ బాలిక శరీరం ఓ వ్యవస్థకి-ఓ నాగరికతకి - ప్రముఖకి ముమ్మూర్తులా ప్రతిబింబం!

అలా-గతంలో ఎన్ని ఎన్నో ఎర్ర జెండాలో ఎగిరేయి. వర్తమానంలో ఎగురుతున్నాయి. భవిష్యత్తులోనూ ఎగుర్తాయి. ఇది సత్యం.

మరి అంతం ఎప్పుడు? ఎక్కడ? ఎలా???

ఆ ఎర్రని జెండా ఇంకా ఎగుర్తూనే వుంది!

***



సేకరణ :

"మోహీ"

"కారు" చిచ్చు

★ టర్కీలో తయారైన మొట్టమొదటి కార్లో ఝామ్మని రొదచేస్కుంటూ అంకారా పార్లమెంట్ నించి పోతున్నప్పుడు టర్కీ ప్రెసిడెంట్ కెమాల్ గర్సెల్ "ప్రౌఢ" దేవరాయల్లా ముసిముసి నవ్వులొలకబోసేడు.

నూరు గజాలు పోయిందోలేదో కారు ఇంజను సకిలించి, దగ్గి నానా కారు కూతలూ కూసి- మరి కదలనని శపించి కూచుంది. దాంతో- ప్రెసిడెంట్ ముసిముసి నవ్వులు గడ్డకట్టుకుపోయేయి. అప్పుడు డ్రైవర్నిలా మెత్తగా మందలించేడు-


"ఏంవోయ్ చక్రపాణీ, మనవీ కారునైతే ఫారిన్ బుర్రతో తయార్చేసేంగానీ- మన ఓరియెంటల్ బుర్రతో కార్లో "కారు" చిచ్చు [పెట్రోల్]పొయ్యడం మరిచిపోయేం! ఏమంటావ్ ?!"

ఇక్కడా అంతేనమ్మా !

★ అమెరికా లేబర్ సెక్రటరీ విలార్డ్ విజ్ పదకొండేళ్ళ మేరీగ్రేస్ దగ్గర్నుంచీ ఓ ఉత్తరాన్నందుకున్నాడు దాన్లో ఆమె, తన క్లాసుకి "లేబర్ సెక్రటరి"గా ఎన్నికైనట్టు, తన విధులు ; "నల్లబల్ల తుడవడం, సుద్ద ముక్కలు దాచడం, శుక్రవారం పూట క్లాసు గదిని శుభ్రంగా తుడవడం, ఎక్కడ వస్తువులక్కడ వుండేట్టు జాగ్రత్త తీసుకోవడమున్నూ. దయచేసి మరి మీ "డ్యూటీ" లేమిటో కాస్త రాస్తారా ?!"

దానికి ఎలార్డ్ విజ్ సరళమైన జవాబు:.

"ఇక్కడా అంతేనమ్మా !"



(గత సంచిక తరువాయి)

క్రారు ఆగీ ఆగకముందే ఆసుసుగా తలుపు తెరచుకొని ఇంటిలోకి అడుగు తీసింది గోమతి. ముందు గది తలుపులు దగ్గరగా వేసి ఉన్నాయి.

"గోవిందూ!" హృదయమంతా బ్రద్దలయి బయటికి వచ్చిన ధ్వనిలా ఉంది పిలుపు.

గోమతి పిలుపుకి జవాబు రాలేదు. ఆమె మనసు కీడుని శంకించింది. ఆత్రంగా తలుపు తోసుకుంటూ లోపలికి వెళ్ళింది. ఎదురుగా మంచంమీద మడతగా పెట్టిన కాగితంమీదగోపాలం ప్రెజెంటు చేసిన పార్కరు పెన్ను ఒత్తుపెట్టి ఉంది.

వణుకుతున్న చేతులతో కాగితం మడత విప్పింది గోమతి.

"నా ప్రియమైన గోమతీ! ఇలా సంబోధించి పిలిచేందుకు ఇంకా సమయం దాటిపోలేదను కొంటాను. అందుకే కడసారిగా నోరారా పిలుస్తూ చేత్తో రాస్తున్నాను. ఈ ఉత్తరం నువ్వు చూసేసరికి నేను చాలా దూరంలో ఉంటాను గోమతీ! ఇలా ఎందుకు చేస్తున్నానో నీకు కొంత వరకు తెలిసే ఉంటుంది. నీ మంచి కోసం నా మంచికోసం ఇది తప్పని సరి అయింది.

"ఈ రోజు నువ్వు వెళ్ళిపోయేక నీ డైరీ తీసి చూసేను. అది తప్పు అని, సభ్యత, సంస్కారం ఉన్న

మనిషి చేయరాని పని అవి, నా... తెలుసు గోమతీ! అయినా నాట్లు రోజులుగా నువ్వు అంతు తేల్చుకో లేని ఆలోచనతో నలిగి పోతూంటే నేను చూస్తూ సహించలేక పోయేను. అవకాశం అయితే నీకేమైనా సహాయం చేయాలనుకొన్నాను. సలహా ఇయ్యా లనుకున్నాను.

"అంతా నాకు తెలుసు గోమతీ! అన్నిటినీ, కళ్ళతో చూసినకన్న బాగా ఊహించి తెలుసుకొన్నాను. గోపాలం మీ ఇంటకాలు పెట్టిననాటినుండి మొద ...నాటకానికి ఇంక భరత వాక్యం పలకవలసిన సమయం ...తెలుసుకొన్నాను. ఇంకా ...మషం లెక్కిస్తూ కూర్చుంటే మా ఇద్దరిమధ్య పడి నీ జీవితం ఛిన్నాభిన్నం తప్పదు గోమతీ! అందుకే నేను తప్పుకొంటున్నాను. ఓటమిని అంగీకరించి వెళ్ళిపోతున్నాను. గోపా లాన్ని కలసినప్పుడు నా మాటగా చెప్పు; తాత్కాలిక విజయాన్ని సాధిం చినా శాశ్వత విజయం తనకే దక్కిం దని అన్నానని చెప్పు.

"ఏమిటి గోవిందు ఇలా రాస్తు న్నాడు. మతిపోయి రాస్తున్నాడా అని అనుకోకు గోమతీ! నా అసలు రూపు తెలియని నువ్వు నన్ను అమాయకుడిగా భావించినా, నన్ను నేను మోసం చేసు కోలేను. నాకోసం నేను వేసిన ఎత్తులు, ఆడిన నాటకాలు నీకు అర్థం కావు గోమతీ!

"ఆరోజు నీకు గుర్తుందా గోమతీ! నీ పుట్టినరోజు నాటి సాయంకాలం మీ డాబామీద ఆ అవకాశాన్ని నేను ఎంతో చక్కగా ఉపయోగించు కొన్నానో నీకు తెలుసా! గోపాలం అడుగుల చప్పుడు డాబామెట్లమీద విన పడేవరకు నిన్ను అలా గుండెలకి అదుముకోవాలన్న కోరికే నాకు కలుగ లేదు. నువ్వు నాదానివనీ, నేనంటే నీకు ప్రేమ అనీ గోపాలానికి రుజావు పర్చడంకోసమే ఆ పనిచేసేను. అతడు పైమెట్టుమీద కాలు పెడుతుంటే పెద వులు కలిపి

"అర్థమయిందా గోమతీ! ఆనాడు అతడికి కలిగిన అభిప్రాయం బల పడేందుకు అంది వచ్చిన ప్రతి చిన్న అవకాశాన్ని వినియోగించుకొన్నాను. నా పథకం ఫలించింది. గోమతి తను ప్రేమించిన గోపాలానికి కాకుండా తన్ను ప్రేమించిన గోవిందుని సతి అయింది.

"అసలు మన జీవితాల్లో గోపాలం ప్రవేశించిననాడు ఇటువంటి అవకాశం ...ంచుకు వచ్చే అవకాశం ఉంటుందని నేను ఊహించలేకపోయేను చాటుగా ఉండి నాపై బాగా దెబ్బతీసి పగ సాధించుకొన్నాడు గోపాలం. ఇప్పుడు అన్ని ధాలా అడుగు వెయ్య పైకి ఉంది గోమతీ! నా భార్య అన్న అధికారం ఒక్కటే నాకు మిగిలి ఉంది. దానితో నిన్ను కట్టిపడవేసినా, నాకు మిగిలేది మనసు, ప్రేమలేని

గోమతీ. ఆ గోమతిని చూస్తూ శిక్ష అనుభవించే ధైర్యం నాకు లేదు. అందుకే ఈ పలాయనం.

"ఒకటి మాత్రం నిజం గోమతీ! నేను ఏం చేసినా నీ కోసం చేసేను. నీ ప్రేమకోసం చేసేను. నిన్ను వదులుకోలేని ప్రలోభంవల్ల చేసేను. ఇప్పుడు నేను నీ ప్రేమని కోరడంలేదు, నీ సంతోషాన్ని కోరుతున్నాను. నేను నీ జీవితంలోంచి తప్పుకొంటే అది నీకు లభ్యమవుతుందన్న నమ్మకతో వెళ్ళిపోతున్నాను.

"ఆఖరిగా రెండు మాటలు గోమతీ! అమ్మ ఏనాడూ నీ మీద అత్తగారిలా అధికారం చెలాయించలేదు. నిన్ను ఏ దానికీ కష్టపెట్టలేదు. కన్న కూతురిలా చూసుకొంది. నువ్వు ఏ మాట అన్నా, ఏ పని చేసినా కడుపులో పెట్టుకొంది. ఆమె జీవితం అగచాట్లపాలు కాకుండా అంతమయేలా చూడు. కష్టాలలోనే పుట్టి, కష్టాలలోనే కడతేర నున్న ఆ జీవిపట్ల కొంచెం జాలి చూపించు.

"నా గురించి ఏమి రాయమంటావు గోమతీ. నన్ను మరచిపో. కాదని ఏనాడైనా గుర్తుకి వస్తే "పిచ్చి గోవిందూ!" అని నువ్వు చిన్ననాడు ఓదార్పుగా అనేదానివే అలా ఒకసారి నవ్వుతూ జ్ఞాపకం తెచ్చుకో. ఇంతకు మించి నీ నుంచి నేను ఏమీ ఆశించడం లేదు. కాంక్షించడంలో అర్థంకూడా లేదు.

"నిన్ను నేను మరచి పోగలనా? ప్రయత్నిస్తాను గోమతీ! నిన్ను మరచిపోందే నీకు దూరంగా ఉండడంకష్టం. ఏదో సాకుతో తిరిగివచ్చి నీజీవితంలో కల్లోలం రేపుతాను. అటువంటి అనర్థం జరుగకుండా చూసుకొంటాను.

మరివెళ్ళనా గోమతీ

నీ గోవిందు."

ఆ కాగితాన్ని గుప్పిట పట్టుకొని "అత్తయ్యా" అంటూ వంట ఇంటిలోకి పరుగు తీసింది గోమతి. వంటఇంటిలో ఒకమూల కొంగు పరచుకొని పడుకొని ఉంది రంగమ్మ. రెండు రోజులై కొద్ది కొద్దిగా వస్తున్న జ్వరం ఆరోజు కాస్త బలం పుంజుకొంది.

"అత్తయ్యా, అత్తయ్యా" ఆమెని కుదుపుతూ లేపింది, గోమతి.

"ఏమిటది? గోమతీ" ఆమె కంఠం జ్వర తీవ్రతవల్ల గురగురమంటున్నది. ఆమె కళ్ళు ఎర్రగా జ్యోతుల్లాఉన్నాయి.

గోమతి అదేమీ పట్టించుకోలేదు.

"గోవిందు ఏడి అత్తయ్యా. గోవిందు ఏక్కడ?"

* పిల్లలు : ఇల్లు గీసి పందిరేసే చిన్నసైజు పెద్ద ఇంజనీర్లు.

"ఆ ముందర గదిలో...అక్కడే ఉంటాడమ్మా."

"అక్కడలేదు అత్తయ్యా .... అక్కడ గోవిందు లేడు" గోమతి కళ్ళలో నీరు నిలువనంటున్నది. కంఠంలో దుఃఖం ఆగనంటున్నది.

"ఎందుకులేడమ్మా? ఇంతకు పూర్వమేకదా భోజనం చేసేడు. ఆ మధ్యదరకాస్తుపెట్టిన ఉద్యోగంకలసి వచ్చిందనిచెప్పేడు. ఈరోజుఉదయం నువ్వు వెళ్ళగానే ఆ ఉత్తరం వచ్చిందట. అప్పటినుంచీదాని గురించే ఆలోచిస్తూ సతమతమవుతున్నాడు. తిండి కూడా నలుగు మెతుకులు కొరికిలేచి పోయేడు. సలక్షణంగా ఉద్యోగంవస్తే సంతోషంగా ఉండాలి కాని ఈకంగారు ఎందుకూ అంటే...."

గోమతి ఆత్రత రంగమ్మగ్రహించు కొనే స్థితిలోలేదు. ఆమె మాటలు వింటూ కూర్చునే పరిస్థితిలో గోమతి లేదు. ఆమె మనసులో అగ్నిగోళాలు బ్రద్దలవుతున్నాయి. ఆమె కాళ్ళ క్రింద నేల తొలగి పోతున్నాది. మతిపోయిన దానిలా గదిలోకి తిరిగి వచ్చింది.

ఏమిచెయ్యాలి? గోవిందు ఎందుకిలా చేసేడు? ఎక్కడికి వెళ్ళిపోయేడు? పిచ్చి పట్టినట్లు జుట్టు పీకుకుంది. రెండుచేతులతో గొంతుక నొక్కుకొంది. కసిగా తల గోడకేసి బాదుకొంది.

మెరుపులా ఆమె మనసులోకి ఒక ఆలోచన వచ్చింది. ఎప్పుడూ వీధి గుమ్మంలో ఉండే తాతగారిని ప్రశ్నించింది. "డాక్టర్ దగ్గరికి వెళ్లాలంటే మా మనవడు కారు తెచ్చేడు. కాని టాక్సీ వాడితో స్టేషనుకి అని చెప్పినట్లు వినిపించింది. ముసలివాణ్ణి అయిపోయేను చూడమ్మా. అంత బాగా వినిపించదు, మా తాతగారు అయితే .."

వారి తాతగారి గొప్ప, ఆరోగ్యం గురించి వినే ఓపిక గోమతికిలేదు. "ఎంతసేపయింది?" అసహనంగా ప్రశ్నించింది.

"ఏదీ..ఎంతసేపో ఎక్కడ? గంటలోపే ...నేను ఇలా భోజనంచేసి వచ్చేనా రాజుగాడు...."

గోమతి ఒక్కఉదుటున వీధిలోకి వచ్చింది. ఆమె ఆ విధంగా తొందరలో వెళ్ళిపోయేక, ఆమె తిరిగి వచ్చేవరకు తాఉండాలో, వెళ్ళిపోవాలో అర్థంకాని గోపాలం కారు డ్రైవరు ఆ చుట్టుపక్కలే ఉన్నాడు తున్నాడు.

గోమతి ఉప్పెనలావచ్చి కారులో కూలబడింది. "స్టేషనుకి పద" అంటూ పొలికేక పెట్టింది.

(సశేషం)

అన్నలూ! తమ్ములూ

అన్నలూ తమ్ములూ
    ఆగండి, ఆగండి,
ఆగి నడవండి,
ఊగి పోకండి,
కాగి పోకండి,
కల్మషపు నదిలో
కపటంపు ఒడిలో,
        మనిషి మనిషికి మిత్రుడే
        మనిషి ఆమని తుల్యుడే
        మనిషి మనిషికి బంధమిదే —
        మమత, సమత, మానవతలే —
ఈ మాట గుర్తించి
అడుగేయి, అడుగేయి
అంతరంగము నడిగి
అడుగేయి, అడుగేయి.
చీకటి మడుగులు చూడు
చేయూత కావలిస్తే అడుగు.
చెప్పుడు మాటలు చెఱుపు
        చెలిమి సఖ్యత నవి తుడుపు,
        చేతంపు కేతనమునెత్తి
        సాలోచనపు కత్తి బట్టి
        సాగుదాం — సాగుదాం — ఆగండి,
ఆగి సాగుదాం — రా రండి; రా రండి—

— కె. శివా రెడ్డి యం. ఎ.

సీతకథ-నీతికథ

"ట్రాయ్ కౌంటర్లో చూస్తున్న ఆ అందమైన బొమ్మ ఎవరు కాంతా?" స్టూలుమీద కూర్చొని కౌంటరు మీద నిలబెట్టిన డాన్సింగ్ డాల్‌ను వ్రేలితో సుతారంగా కదిలిస్తూ దాని విన్యాసాలు చూచి ఆనందిస్తున్న సీత మాటలు వినవచ్చిన వైపు తిరిగి చూచింది. అందంగా, నీటుగా ఉన్న ఒక యువకుడు శివిగా చీరల కౌంటరు ఆనుకొని నిలబడి విలాసంగా చూస్తున్నాడు.

"విన్ననే క్రొత్తగా డ్యూటీలో చేరింది. పేరు సీత." అని శాంత ముభావంగా జవాబిచ్చి ఎవరో చూచి వదిలేసిన చీర మడతలను సరిచేయ సాగింది.

"ఓహో!" స్టయిలుగా అంటూ స్టోర్సు వైపు వెళ్ళిపోయాడు. ఒంటిగంటకు ఎంపోరియం తలుపులు మూశారు. ఆ పూట అయిన అమ్మకాలను పుస్తకంలోకి ఎంటరు చేస్తూండగా రమాకాంత్ కొండపల్లి బొమ్మలను సీతకు హ్యాండోవర్ చేయడానికి వచ్చాడు.


"నా పేరు రమాకాంత్. స్టోర్సులో క్లర్కుని" అంటూ తనను పరిచయం చేసుకున్నాడు.

"నీ రాకవల్ల షోరూముకు క్రొత్త అందం వచ్చింది సుమా!" పొగడ్తగా చనవుగా అంటూంటే సీతకు కోపం రాలేదు. సౌందర్యాన్ని ప్రశంసిస్తే ఏ యువతి పొంగిపోదు?

ఆ టైములోనే రమాకాంత్ ఆమె కుటుంబ విషయాలను అతి ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నాడు.

జి. సరస్వతి

సీత తండ్రి ఏడాది క్రితమే పోయారు. ఒక అన్నయ్య, తమ్ముడు చెల్లెలు ఉన్నారు. అన్నయ్య రఘు బి.ఏ. తో కుస్తీ పడుతూండగానే కల్యాణానికి అంగీకరించి పెండ్లి చేశారు. బి.ఏ. అయిందనిపించి, ముగ్గురు బిడ్డల తండ్రయినా ఏ ఉద్యోగంలోను స్థిరపడలేదు. తమ్ముడు వాసు బి.ఎస్.సి. చెల్లి రాధ ఫోర్త్‌ఫారం చదువుతున్నారు. స్కూలు ఫైనలు ప్యాసయిన సీత



కుటుంబానికి సహాయంగా ఉండటాని కని ఉద్యోగంలో చేరింది. ఎన్నో ప్రాంతాలవారు హస్తనైపుణ్యంతో తయారు చేసిన వస్తువులు, బట్టలు కనువిందు చేస్తూ ఉంటాయి. షోకేసుల్లోని వస్తువులను ఆకర్షణీయంగా అమర్చేది సీత. మృదువైన మాటలతో వాటి చరిత్రను వినసొంపుగా చెప్పే సీత మాటలకు ముగ్ధులై చాలమంది అనుకున్నదాని కంటె ఎక్కువగానే కొనేవారు. తరుచుగా వచ్చే కొందరు కస్టమర్సు ఆప్యాయంగా పలకరిస్తే మరికొందరు వెకిలిగా ప్రవర్తించేవారు. విదేశీయులు, సంస్కారులైన స్వదేశీయులు ఎంతో మర్యాద నిచ్చి మాటాడేవారు. రకరకాల వ్యక్తులతో నేర్పుతో, ఓర్పుతో సంభాషించవలసి ఉండేది. ఉత్సాహంతో పనిచేసే సీత త్వరలోనే మంచి పేరు తెచ్చుకుంది. రమాకాంత్ ఏదో నెపంతో ఆమెను పలకరిస్తూ నవ్విస్తూ దగ్గరగా వచ్చాడు.

మొదటిసారిగా రమాకాంత్‌తో సినిమాకు వెళ్ళినప్పుడు సీతకు గుండెలు దడదడ లాడాయి.

"నువ్వు నాకు కావాలి సీతా!" సినిమా చూశాక యిద్దరూ ఖరీదైన

హోటలుకు వెళ్ళి ఫ్రూట్ సెలాడు తెప్పించుకున్నారు. ఫ్రూట్ సెలాడు నోటికి విందు చేస్తే అతని మాటలు వీనులకు విందు చేసి శరీరంలోని ప్రత్యణువును పులకరింప జేశాయి.

"నేనేమైనా బొమ్మనా రమా కాంత్ ?" అంది చిలిపిగా.

"బొమ్మననుకుంటే నీ అభిప్రాయంతో నిమిత్తం లేకుండా ఏనాడో స్వంతం చేసుకొనేవాడిని సీతా ! నిన్ను వ్యక్తిగా గుర్తించబట్టి నీ యిష్టాన్ని తెలుసుకో గోరుతున్నాను" అన్నాడు.

"ఒకరితో తిరిగి యింకొకరిని చేసుకొనే స్థితికి నేనురాలేదు రమాకాంత్!" అన్నది నెమ్మదిగా. ఆమె విశాలమైన కాటుకకళ్ళలోని అందాన్ని, సునుసిగ్గు దొంతరలను చూస్తూ ముగ్ధుడైనాడు రమాకాంత్.

"మీ వాసు చదువు పూర్తయాక, రఘు స్థిరపడ్డాక పెండ్లి చేసుకుందాం సీతా." అన్నాడు. ప్రేమించానంటూ దగ్గరకు చేరి "పెళ్ళి" అనగానే మాయమైపోయే అనేకమంది యువకుల్లాగా కాకుండా రమాకాంత్ బాధ్యతో మాట్లాడుతూంటే సీత మురిసిపోయింది. ఆ తరువాత సీత ప్రతి సెలవు రోజున అతనితో సినిమాకో, షికారుకో వెళ్తూండేది. కాని యిటువంటి రహస్య సమావేశాలు యింట్లోనివారి కంటె పై వారికే ముందుగా తెలుస్తూ ఉంటాయి. రఘు స్నేహితు డొకడు సినిమా హాల్లో వారిని చూసి రఘుతో చెప్పాడు.

కలల్లో తేలిపోతూ కూనిరాగం తీసుకుంటూ భోజనానికి వెళ్తున్న సీత, "సీతా !" అన్న గర్జన విని త్రుళ్ళిపడింది.

"కుటుంబ పరిస్థితులు బాగు లేవని ఉద్యోగానికి వెళ్ళి పోకిరీ వేషాలు వేస్తున్నావా ? పరువు, ప్రతిష్ఠలు నాశనం చేస్తావా ?" అన్నాడు కోపంగా. బెదిరిపోయిన సీత క్రమంగా ధైర్యం తెచ్చుకుంది.

"పరువు పోయే పని నేనేమీ చేయలేదు. రమాకాంత మా ఎంపోరియం లోనే పని చేస్తున్నాడు. నన్ను పెండ్లి చేసుకుంటాడు అంది.

"స్వయంవరమన్నమాట" అన్నాడు వెటకారంగా.

"అన్నయ్యా !" అసహనంగా అరిచింది సీత.

"పెండ్లి చేసే తాహతు లేనప్పుడు నా జీవితాన్ని నేను సరిదిద్దుకోవడం తప్పా ?" సీత ప్రశ్న విని రఘు నిరుత్తరుడైపోయాడు. ఎంతో నెమ్మదిగా ఉండే సీత ఎన్ని మాటలు నేర్చింది ! తన అసమర్థతను ఒక్క మాటలో ఎత్తి చూపెట్టింది. ఆర్థిక స్వాతంత్ర్యమూ, నమ్మిన పురుషుని అండా ఆమె కా ధైర్యాన్నిస్తున్నాయి కాబోలు : రఘు

కాంతపడి "అనుకూలుడైన భర్త నెంచుకొంటే కాదంటానా సీతా? నువ్వే విధమైన మోసానికీ గురి కాకూడదనే నా తపన" అన్నాడు.

"రమాకాంత్ చాలా మంచివార న్నయ్యా!" అంది సీత. ఒక ఆది వారం సీత యింటికొచ్చి అల్లుడి హోదాలో మర్యాదలు పొందాడు రమాకాంత్. అందరూ అతన్నిచూచి తృప్తిపడ్డారు.

• • •

"దసరాకు నా కానుక" అంటూ రమాకాంత్ యిచ్చిన ప్యాకెట్ విప్పిచూచింది సీత. లేతనీలం చందేరీ చీరె, మ్యాచింగ్ బ్లౌజు డెబ్భై రూపాయలైనా చేస్తాయి.

"ఇంత ఖరీదైన బట్టలెందుకు రమాకాంత్!" అన్నది.

"నా జీతంతో కొనలేనా సీతా! నాకు మా పల్లెలో పొలం ఉంది. ఈ మధ్యనే శిస్తులందేయి నీకు బాగుంటుం దనిపించికొన్నాను" అన్నాడు. ఎక్కడ అప్పుచేశాడోనని అనుమానించిన సీత తేలికగా నిట్టూర్చింది.


విజయదశమినాడు తలంటుకొని తనిచ్చిన దుస్తులలో అందంగా వెలిగి పోతున్న సీతను తనివితీరా చూస్తూ వాళ్ళ కుటుంబంతో కలసి విందార గించాడు, రమాకాంత్. ఇద్దరూ మ్యాట్నీకి వెళ్తుంటే ఎంపోరియం టైపిస్టు రంగరాజు, క్యాషియరు కుమార వేలు చూసి అసూయతో ఉడికి పోయారు. నలభై ఏళ్ళు దాటిన, నలుగురు బిడ్డల తండ్రి అయిన రంగ రాజు, భార్యాబిడ్డలను పస్తులుంచి స్వసుఖం చూసుకునే కుమారవేలు సీతపాలిటి రాక్షసులై భంగపడిన వారే. తమను నిరాకరించి వీడితో షికార్లు చేస్తోందన్నమాట! అని కసిగా పళ్ళు నూరుకున్నారు.

మరునాడు తన నందరూ గ్రుచ్చి గ్రుచ్చి చూస్తూ గుసగుసలాడు కుంటూంటే సీత కొంచెం బెదిరింది. లంచ్ టైములో శాంత కాఫీ త్రాగుదా మంటూ లాక్కెళ్ళింది.

"రమాకాంత్ ఊరికే ప్రేమిం చాడా? పెళ్ళి చేసుకుంటాడా?" అని అడిగింది. సీతకా మాటలు వెట కారంలా ధ్వనించి కోపంతెప్పించాయి. కాని. క్రొత్తలో పనినేర్పి, ఎన్నో రకాలుగా ఆదుకొని తోబుట్టువులా ఆదరించిన శాంతపై కోపాన్ని ప్రదర్శించలేక పోయింది.

"మేము పెళ్ళి చేసుకుంటాము" అన్నది క్లుప్తంగా.

"త్వరగా వివాహం చేసుకో సీతా! భార్యాభర్తలై పోతే విమర్శలను హేళనలను ఎదుర్కోనక్కర్లేదు. అది నీకూ క్షేమదాయకం. నీకు శుభం జరగాలని కోరేవారిలో నేను మొదటి



హెర్క్యులిస్

మీ కొరకే నిర్మించబడింది

హెర్క్యులిస్ 100 దేశాలలో ప్రసిద్ధిగా అమ్మబడుచున్నది. భారతదేశంలో ఎక్కువగా అమ్ముడు పోయేదిగాను ప్రపంచంలో పెద్ద సైకిల్ తయారీదారులైన ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్, యు.కె.వారి సాంకేతిక విజ్ఞాన సహకారాన్ని వినియోగించి హీరో ... అత్యంత జాగ్రత్తగా నిర్మించబడుతున్నది.

సైకిల్ మీద పెట్టుబడి ఎంతో అమూల్యమైనది. హెర్క్యులిస్ కొనండి. ... కరమైన వెలకు ఇది అమోఘమైన సైకిలు.

TI హెర్క్యులిస్

—సైకిల్ కంటే జీవితకాలపు నేస్తము

ఇండియాలో తయారీ: టి.ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూర్—మద్రాసు ...
ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు ...
హెర్క్యులిస్ సైకిల్ & మోటార్ కం. లిమి. యు.కె. వారి ...

దాన్ని" అని కాంత అంటూంటే ఆమె అభిమానానికి సీతకళ్ళు చెమర్చాయి.

• • •


"సీతా!" వినిపించుకోనట్లు కూర్చుండిపోయింది. అలుక ఆమె ముఖానికి తెచ్చిన అందాన్ని చూస్తూ కొంతసేపు తానూ మౌనం వహించాడు రమాకాంత్. కాని ఎంతసేపటికీ ఆమె మాట్లాడక పోయేసరికి తనకి కంగారు పుట్టింది.

"నీ కంత కోపంవస్తే బ్రతకగల్గనా సీతా? కారణం చెప్పవూ?" అని ఆతృతతో అడిగాడు.

"మా అన్నయ్య ఉద్యోగంలో స్థిరపడ్డాడు. వాసుకు డిగ్రీ, ఉద్యోగం వచ్చాయి. అయినా మన పెండ్లిని వాయిదా వేసి నన్ను నిందపాలు చేయడం న్యాయంగా ఉందా?" రమాకాంత్‌కు ఆమె మనస్సులోని బాధ అర్థమైంది.

"ప్రేమికులుగా ఉండటంలోని థ్రిల్‌ను కొన్నాళ్ళు అనుభవించాలన్న కోరికేకాని దురుద్దేశమేమీ లేదు సీతా! ఇద్దరం వేర్వేరుగా ఉంటూ, యిట్లా కలుసుకోవడంకోసం నిరీక్షించడంలో అమూల్యమైన యీ క్షణాలను ఆనందమయం చేసుకోవడంలో ఎంత మాధుర్యం ఉంది సీతా! పెండ్లయితే యింత స్వేచ్ఛగా విహారించగా తిరగ్గలమా?" అన్నాడు.

"బాధ్యతలు నెత్తిన పడతాయని



...వు అంచాలు తీసుకుంటున్నా ... తెలిసింది. ఏంచెయ్యమంటావ్?"

"విచారించండి!"

యిట్లా ఉండిపోగలమా రమాకాంత్! బాధ్యతల్లో మాత్రం మాధుర్యంలేదా? పెళ్ళికాకుండా ఏ పొరపాటు జరిగినా నా జీవితం నాశనమైపోదా?" అన్నది సీత భయసందేహాలతో.

"నే నెన్నడైనా హద్దు మీరానా సీతా? ఒకవేళ అట్లా జరిగినా నిన్ను అన్యాయం చేస్తానని కలలోకూడ అనుకోకు. త్వరలో నే మన వివాహానికి ఏర్పాట్లు చేస్తాను" అన్నాడు.

• • •

మాఘమాసం రాగానే మంచి రోజు చూసి కంచిపట్టు చీర, ఉంగరం, పూలు, పళ్లు పట్టుకొని వెళ్ళాడు.

నిశ్చితార్థం సీత యింట్లో కాస్త హడా విడిగానే జరిగింది. ఇరుగు పొరుగులు, సీత అందమైన యువకుణ్ణే ఎన్ను కొన్నందుకు పైకి ఆనందం ప్రకటిం చారు. లోలోపల ఆ సూయ చెందారు. విందు భోజనాలైనాక యిద్దరూ సిని మాకు బయలుదేరారు.

"త్వరలో 'మన' కాబోతున్న 'నా' రూముకు నీ పీ రోజు రావాలి సీతా!" అన్నాడు సినిమానించి తిరిగిస్తూం డగా. సీత అభ్యంతరం పెట్టలేదు. నీటుగా వున్న ఆ చిన్న గదిని నలువైపులా చూస్తూంటే రమాకాంత్ కాఫీ తెచ్చాడు ఇద్దరూ త్రాగారు.

"నా ప్రత్యేకమైన కానుక ఏకాం తంలో స్వయంగా నీకివ్వాలని దాచాను సీతా!" అని రమాకాంత్ చిన్నపెట్టె తెచ్చి ధగధగలాడుతున్న రాళ్ళ నెక్లేసు చేతిలోకి తీసుకుని ఆమె మెడలో పెట్టబోయాడు. పాము ను చూచినట్లు బెదిరి సీత వెనకడుగు వేసింది. సీత మొహంలో తరుచుకుంటున్న భయాన్ని అనుమానాన్ని గమనించి రమాకాంత్ విస్తుపోయాడు.

"నీకు నచ్చలేదా సీతా? క్షణంలో ఎందుకట్లా మారిపోయావ్" అని అడి గాడు.

"ఆడంబరాలు మనకొద్దు రమా కాంత్!" అన్నది సీత.

"కాబోయే భార్య అందంగా కన బడాలనుకోవడం తప్పా సీతా!"

"అందంగా కనబడాలంటే తాహ తుకు మించిన వస్తువులు అవసరమా రమాకాంత్? ఆడంబరాలమీద, ఫ్యాషన్లమీదహద్దుమీరిన వ్యామోహాన్ని పెంచుకుంటే వాటిని తీర్చుకోవడం కోసం అడ్డదారితొక్కవలసి రావచ్చు. అన్నంపెట్టే సంస్థకే ద్రోహం తల పెట్టే దుస్థితి రావచ్చు. నీతిగా నిరాడంబరంగా బ్రతకగలిగే అవకాశం ఉన్నప్పుడు తప్పుదారిన పడటం క్షమార్హంకాని నేరం!" అన్నది ఆవే శంగా.

"అంటే కనీసావసరాలు తీర నప్పుడు అవినీతికి పాల్పడవచ్చునని నీ అభిప్రాయమా సీతా?"


"కాదు- కాని అటువంటి పరిస్థి తిలో తప్పుదారి తొక్కిన వారిని సంఘంలో కొందరైనా అర్థం చేసుకో గలుగుతారు. సానుభూతితో, చేయూత నిచ్చి మంచి మార్గానికి మళ్ళించగలుగు తారు" అన్నది. నెక్లేసువైపే తదే కంగా చూస్తున్న రమాకాంత్ మాట్లాడ లేదు. సీతకు చటుక్కున తండ్రి గుర్తుకు వచ్చాడు. తన తల్లికి ఆడంబ రాలమీదవుండే మోజువలన తండ్రి నెట్లాగయినా డబ్బు సంపాదించమని వేధిస్తూ ఉండేది. ఆమె ప్రోద్బలం వలన, సహజంగావున్న బలహీనత

వలన లంచాలు తీసుకోవడం మొదలు పెట్టాడు. అయితే అప్పటినుండి అశాంతితో, భయంతో బాధపడుతున్నట్లు కనబడేవాడు. చివర కొకనాడు పాపం పండి ఉద్యోగం పోయింది. కుటుంబాన్నిగూర్చి బెంగా, అవమానం వాటిని కొద్దిరోజులకే మృత్యువు కప్పగించాయి.

తనకోసం రమాకాంత్ ఏమైనా కాని పనులు చేస్తాడేమోననిపించి సీత వణికి పోయింది.

"వద్దు రమాకాంత్! ఇంకెప్పుడూ నన్నడగకుండా శక్తికి మించిన ఖర్చు చేయవద్దు. సామాన్యంగా, నీతిగా, నిర్భయంగా, నిశ్చింతగా బ్రతుకుదాం" అంటూ చప్పున అతని చేతులు పట్టుకొంది.

"నాకు శిస్తులు వస్తాయని చెప్పానుగా సీతా! అయినా నన్ను నమ్మలేవా?" అన్నాడు. నమ్మకపోవడం కాదు. "భవిష్యత్తుకోసం డబ్బు దాచుకోవద్దా?" అంటూంటే సీత ముఖం సిగ్గుతో ఎర్రనైంది. రమాకాంత్ ఇక నిగ్రహించుకోలేక ఆమె ముఖాన్ని చేతుల్లోకి తీసుకొని పెదవులను మృదువుగా చుంబించాడు. చిరుకోపం నటిస్తూన్న సీత మెడలో నెక్లేసుపెట్టి అద్దం దగ్గరకు తీసుకొని వెళ్ళాడు. సీత తనను చూసుకొని మురిసిపోయింది. ప్రక్కకు తిరిగ్గేసరికి షెల్ఫులో ఉలిపిరి కాగితంలోంచి



చూస్తున్న దంతపు విగ్రహం కనబడింది. కుతూహలంతో తీసి జాగ్రత్తగా విప్పి టేబిలుమీద నిలబెట్టింది. రతీమన్మధుల విగ్రహమది. అడుగు ఎత్తులో, జీవం ఉట్టిపడుతూ చూపరులను ముగ్ధులను చేస్తూంది.

"టి. నగర్ బ్రాంచికి వచ్చిన ఒక కస్టమరు ఆర్డరు యిచ్చాడట. రేపక్కడ యిచ్చిరావాలి" అన్నాడు తీసి కాగితంలో చుట్టేస్తూ.

"పొద్దుపోయింది. నేనింక వెళ్తాను" అంటూ సీత లేచింది.

"అప్పుడేనా?" అంటూ రమా

కాంత్ చేయిపట్టి దగ్గరకులాక్కున్నాడు. ఇద్దరూ తొలిసారిగా జీవన మాధుర్యాన్ని తనివితీరా ఆస్వాదించారు. రాత్రి ఎనిమిదిగంటలైనాక సీతను ఇంటికి దిగబెట్టి వదలలేక, వదలలేక వెళ్ళిపోయాడు రమాకాంత్.

* • *

మధుర స్వప్నాల్లో తేలిపోతూ, విరహంతో వేగిపోతూ సీత మరునాడు పదినిమిషాలుఆలస్యంగా ఎంపోరియం కెళ్ళింది. మేనేజరు, స్టోర్సు ఆఫీసరూ కంగారుగా తిరుగుతున్నారు. సేల్సు గర్ల్సు యిద్దరూ షోరూము నలువైపులా వెదుకుతున్నారు.

"ఏమైంది శాంతా?" అని అడిగింది సీత.

"నాలుగు నెలల్రితం హారిసన్ అనే అమెరికన్ మూడు దంతపు విగ్రహాలకు ఆర్డరిచ్చారు. వాటిని పంపినట్లు ఉత్తరం, ఇన్‌వాయిస్ వచ్చాయి. అతను వాటిని కొనడానికి రేపు వస్తున్నట్లు ఉత్తరం వ్రాశారు. పెట్టెలో చూస్తే ఒక్క విగ్రహమే ఉంది" అన్నది శాంత.

"పొరపాటున టి. నగర్‌కు పంపారేమో? కనుక్కున్నారా?" అని అడిగింది.

"అక్కడకు పంపలేదు. అక్కడ లేదని తెలుసుకునే వెదుకుతున్నారు." అన్నది శాంత. సీత మనస్సులో భయమూ, ఆందోళన బయలుదేరాయి. ఇన్‌వాయిస్‌లో వర్ణన ప్రకారమే ఉన్న రతీ మన్మధుల విగ్రహం కళ్ళముందు నిలిచింది. రమాకాంత్ "దొంగ" అని ఎవరో అరచినట్లయింది. వణుకుతున్న కంఠంతో శాంతతో సంగతంతా చెప్పింది.

ఒంటిగంటకు అందరూ ఆసంగతే మాట్లాడుకుంటూ బైటికి వెళ్ళారు. రమాకాంత్ రాకపోవడాన్ని గమనించింది సీత. మేనేజరు ఏం చేయడానికి తోచక గదిలోపచార్లు చేస్తున్నాడు. శాంత నెమ్మదిగా విషయమంతా చెప్పింది. అవమాన భారంతో, దీన వదనంతో తలవాల్చుకున్న సీతను చూస్తూ అమితంగా జాలిపడ్డాడు మేనేజరు. పరిస్థితుల ప్రోద్బలంవలన ఉద్యోగానికి వచ్చి ఆడంబరాలమీది వ్యామోహంతోనో ప్రేమించి పెళ్ళిచేసుకుందామనే తపనతోనో వయసు చేసే గారడీలకు వశమైపోయి, ఒక్కొక్కసారి దగాపడిపోయే యువతులంటే అతనికెంతో సానుభూతి. అటువంటి స్థితిలోకూడ న్యాయానికి తల ఒగ్గిన సీత అంటే అతనికి గౌరవం కలిగింది. వారిని వెళ్ళమని చెప్పి జరుపవలసిన కార్యక్రమాన్ని గురించి ఆలోచిస్తూ కారువైపు నడిచాడు.

హుషారుగా ఈల వేసుకుంటూ రూముకు తాళం వేస్తున్న రమాకాంత్ గంభీరవదనంతో వచ్చి నిలబడిన మేనేజరును చూచి కంగారుపడ్డాడు. అయినా సర్దుకుంటూ "నమస్తే సార్" అన్నాడు.

"రతీ మన్మధుల విగ్రహాన్నెంత కమ్మావు రమాకాంత్ ?"

"నేనా....! నాకేం తెలీదే!" అన్నాడు తడబడుతూ.

"సీత ఆ విగ్రహాన్ని నీ రూములో చూసింది కదూ ఎ.టి.క్యాషర్ బ్రాంచి కివ్వాలని చెప్పావుట కదూ!" అన్నాడు మేనేజరు. రమాకాంత్‌కు సర్వం అర్థమైంది. తన ప్రేయసి సీత తన దోషాన్ని బైట పెట్టిందనేసరికి వైరాగ్యంలాటిదేదో మనస్సు-నావరించుకుంది. ఖిన్నవదనంతో మేనేజరు వెంట నడిచాడు.

• • •

రమాకాంత్ అపహరించిన వస్తువుల విలువ సుమారు మూడువేలవరకు తేలింది. సీతకిచ్చిన నెక్లేసు, ఉంగరం కొంత నష్టాన్ని భర్తీ చేశాయి. రమాకాంత్‌కు శిక్ష విధించబడింది. రమాకాంత్‌ను నమ్మి పూర్తిగా స్వాధీనం చేసి నిర్లక్ష్యం చేసిన స్టోర్సు ఆఫీసరును తీవ్రంగా మందలించారు.

సీత పోస్టులో రాజీనామా పంపింది.

• • •

తాను తల్లి కాబోతున్నట్లు తెలుసుకున్న సీతకు నెత్తిన పిడుగుపడినట్లయింది. తానేం అపరాధం చేసిందని తనను విధి యింత క్రూరంగా శిక్షించింది! తనతో అన్ని విధాలా సరితూగిన రమాకాంత్‌ను పెండ్లి చేసుకొని అనురాగాన్నే ఐశ్వర్యంగా చేసుకొని జీవించాలనుకుంది కాని అత్యాశకు పోలేదు! అతను చెప్పిన ఒక్క అబద్ధాన్ని తాను నమ్మటంవలన ఇంతటి దుస్థితి వచ్చింది! కోటి కోర్కెలతో, నిండు మనస్సుతో, తన్ను ప్రేమించిన రమాకాంతే దొంగ అనే సంగతి మాటిమాటికి గుర్తుకు వస్తూ ఆమెను దహించసాగింది. చీకటి మయంగా వున్న తన భవిష్యత్తును తల్చుకొని

మామ్ ఇన్ డైలమా

స్పెయిన్లో సామర్సెట్ మామ్ రాయల్టీస్ రూపేణా కొన్ని వేలు జమచేశాడు. వాటినెలా చెలామణిలోకి తేవాలా అని డైలమాలోపడి చివరికి కొన్ని రోజులు అక్కడే గడిపి వాటిని ఖర్చుపెడదామనుకున్నాడు ఒక హైక్లాసు హోటల్లో బసచేసి ఖర్చుకు తగిన బిల్లు అయ్యేట్టు చూశాడు. ఆ హోటల్‌కి గుడ్‌బై చెప్పదలచి బిల్లుకోసం కబురంపగా, మేనేజరిలా అన్నాడు. "మా హోటల్లో మీలాంటి వారు బస చేయడమే మాకెంతో గర్వకారణం. దేర్‌ఫోర్ బిల్లు కాన్సిల్ చేస్తున్నాం."

కన్నీరు మున్నీరుగా విలపిస్తూన్న సీత వద్దకు రఘు కూతురు వచ్చి "అత్తా! ఉత్తరం" అంటూ కవరిచ్చింది. రమాకాంత్ దస్తూరి గుర్తించి విప్పింది.

సీతా!

నన్ను చాల అసహ్యించుకొని వుంటావుకదూ! ఈ ఉత్తరం పూర్తిగా చదివాకయినా నన్నర్థం చేసుకుంటావని తలుస్తున్నాను. సీతా! నేను, గాలికి పుట్టి ధూళికి పెరిగినవాడిని, ఒక దయాసముద్రుని సహాయంతో చదువుకొని యింకొక ఉదారుని దయతో ఉద్యోగాన్ని సంపాదించుకున్నాను. ఆత్మీయులు లేనినా బ్రతుకులోకి వసంతంలాగ వచ్చావు సీతా? నిన్ను చూశాక నా జీవితంలోని వెల్తి అర్థమైంది. ఇల్లూ, ఇల్లాలు కావాలనిపించింది. నువ్వుకూడ అంగీకరించడంతో నా ఆనందానికి అవధులు లేకపోయాయి. నా అందాలసీత పేదగా ఉండటాన్నిసహించలేకపోయాను. నాసీతను అలంకారాల్లో నింపి, విలాసాల్లో తేలిపోవాలని తలచి సంపాదన చాలక అడ్డదారి త్రొక్కాను. అమ్మాయిలు డబ్బుతో వచ్చే సుఖాలను కోరుకుంటారని, ఆ డబ్బు ఎట్లా పురుషుడు సంపాదిస్తున్నాడో పట్టించుకోరని తలచాను. కాని కొంత రమ్మాయిలు నీతిని, నిజాయితీని, నిరాడంబరతను ప్రాణంకంటె మిన్నగా ప్రేమిస్తారు. అవినీతిని బయటపెట్టవలసి వచ్చినప్పుడు సమస్తాన్ని త్యాగం చేయవలసి వచ్చినా వెనుకాడరని నిరూపించావు. సీతా! మణిపూసలాంటి నిన్ను అవివేకంతో దూరం చేసుకొన్నందుకు ఎంత కుమిలిపోతున్నానో దేవునికే తెలుసు.

కాని సీతా! నేను దొంగనైనా నీ మీది అనురాగం మాత్రం అబద్ధమైందికాదు. మారిన మనిషిగా నీ ఎదుటకు వచ్చినప్పుడు మన్నించి, చేయూతనిస్తావని కొండంత ఆశతో ఉన్నాను. నా నమ్మకాన్ని వమ్ము చేయవుకదూ!

జన్మజన్మాలకు నీవాడైన
రమాకాంత్."

తనకోసం రమాకాంత్ తప్పుదారి త్రొక్కి జీవితాన్నినాశనం చేసుకొన్నందుకు అవనితో ముడిపడిన తన బ్రతుకు రాళ్ళపాలయినందుకు, సీత అతని ఉత్తరాన్ని హృదయానికి కప్పుకొని గలవలా ఏడ్చింది. ఆత్మీయుల నిరాదరణతో జీవచ్ఛవమైపోయింది. చటుకున దృఢనిశ్చయానికి వచ్చి అల్మైరాలోని నిద్ర మాత్రల సీసాను చేతిలోకి తీసుకుంది. ఆ రాత్రికే యీ లోకాన్ని వీడిపోయింది.

• • •

ఆ తరువాత చాలసార్లు బీచిలోను, సినిమాహాల్సువద్ద, హోటల్సువద్ద, ఎంపోరియం సమీపంలోను "సీతా, సీతా!" అని అరుచుకుంటూ, దీనంగా చూస్తూ వెదుక్కుంటూ తిరుగుతున్న రమాకాంత్ కనబడ్డాడు. •••


[illegible]

మన సినిమాల్లో...

నాకు (నాకేంటి...ఎవరికైనా కూడ) ముద్దొచ్చే పిల్లలంటే, వాళ్ళ వచ్చీ రాని మాటలంటే ప్రాణం. వచ్చీరాని గుణింతాలతో, వత్తులు లేకుండా "అమవసనిసి అనమాట అలసాని పెదనా" అన్నట్లు గునుస్తుంటే ఎంతో బాగుంటుంది. కాని ఈ వూహ నేను సినిమాల్లో పా (పీ) పలను చూచిం తర్వాత హఠాత్తుగ మారిపోయిది. నేనిప్పటిరకు చూచిన సినిమాల్లోని బేబీలకు, బాబ్‌లకు (బాలతారలకు) హీరో, హీరోయిన్లకేన్నా హా భావ ప్రకటనలు, ఏడ్పులు (గ్లిసరిన్ కన్నీళ్ళ) పెడబొబ్బలు చూస్తే ఎంత ఇష్టమో తెలిసి గుండె బాదుకున్నాను. సామాన్యంగా ఈ బాలతారలు వుండాల్సిన సన్నివేశాల్ని జనరలైజ్ చేసి చూస్తే మనకు తట్టేవి ఇవి:

మొదటిది :- హీరో, హీరోయిన్లు పెళ్ళి కాకముందే తప్పుడు పనులుచేసి వరసాగ్గా ఇద్దరిని కనబోయి, ఒకర్ని కని మానుకుంటారు. ఆ పాపను (సామాన్యంగా ఓ గడ్డపు తాతకు దొరకేటట్లుగ) అరణ్యంలోనో, మూర్‌మార్కెట్టు మధ్యలోనో వదిలేస్తారు. వాడు పెరిగి పెద్దవాడయ్యేంత వరకు మన చావు కుక్కచావే. ఆ గడ్డపు తాత వాడడిగే యక్ష ప్రశ్నలకు ("నేను మా అమ్మ దగ్గిరకు పోతానూ ." "బాబూ ..") వేదాంత ధోరణిలో సమాధానాలు చెప్తాడు. ప్రేక్షకులు అంతిమ దశలో వున్నపుడు ఆ బాలకుడు పెద్దవాడై సినిమానీ, మనల్నీ సుఖాంతం చేస్తాడు.

రెండవది:- ఓ పే...ద్ద దొంగల నాయకుడుంటాడు.





వాడు నీచుడు, మారీచుడు మొసలగు బిడదాంకితుడై వుంటాడు. వాడు (గుళ్ళులేని) తుపాకీ పట్టుకొని పిచ్చికుక్కలాగా అరుస్తూ ఓ గ్రామాన్ని దోపిడి చెయ్యడానికి వస్తాడు- వాడి వెనకాల బూచాళ్ళలాగా ఓ పంద మంది జట్కాగుర్రాలతో అనుసరిస్తూ వుంటారు. మీసాలు మెలి తిప్పు తుంటారు. ఆ సన్నివేశంలో ఓ బాల తార అటుగా వచ్చి ఆ నాయకుడ్ని నిలవేసి అడుగుతుంది. ఛీ! నువ్వు దొంగవి! నువ్వంటే నాకు భయం లేదు.... (మరీ హాట్ కావాలనుకుంటే ఓ డైలాగు పారేస్తుంది. "నా దగ్గర వుండే కంట బలపం ఇచ్చేస్తాను. మా పల్లెను దోపిడి చెయ్యవద్దు). దొంగల నాయకుడు మనసు మరుసటి షాటలో మారిపోతుంది.....

ఇలా రాస్తూపోతే ఈరచన సీరియల్‌గా వెయ్యాల్సిందే!

ఈ పిల్లలు పిల్లతరహాగా వుండరు- మూడేళ్ళవాడు ముద్దుగురించి అమ్మకి, నాన్నకు వుపన్యాసం ఇస్తాడు. దేవుణ్ణి, విగ్రహాన్ని బ్రహ్మసమాజం వాళ్ళ కన్నా నిర్దయగా తిడతాడు. బాలతార బేబీలసంగతి: ఆపిల్ల పేరు బబ్బి అనో, పప్పీ అనో, కప్పీ అనో వుంటుంది. ఏడుపు సీన్‌లలో ఆ అమ్మాయి నంగి నంగిగా మాటాడుతూ (ఆపిల్లకి పదా రేళ్ళుంటాయి కాని ఫ్రాక్‌తో బీట్నిక్ లాగా తిరుగుతుంటాడు) దొంగకార్చి నట్లు కన్నీళ్లు కారుస్తుంది-ఫ్రాక్ తడిసి పోయేట్టట్లు!

"నువ్వు దుర్మార్గుడివి పో అంటూ విలన్ని నెట్టేస్తుంది. (విలన్ ఐదుపు

150 పౌనులు) హీరో మారువేషంలో అక్కడికి వచ్చినా బూచాడులాగ వున్న వాడ్ని గుర్తుపట్టేసి విలన్‌ను చంపే "వాడి వుపాయం" వాడి చెవిలో చెప్పేసి చేతిలో ఓ గిలకో, ఫుట్‌బాలో పట్టుకొని ఫైటింగు సీనులోకి వచ్చేసి తల వంచిన వాళ్ళందర్నీ కుంగదంచేస్తుంది. (వీలైతే "హంటర్‌వాలీ" లాగ ఓ పూలవేస్తుంది.)

ఇంతెందుకు అసలు హీరో చావకుండా బతికి, మనం బతక్కుండా చావటానికి ఆ పదారేళ్ళ బాలమ్మే కారణం! ఇకలవ్‌సీన్స్(హతోస్మి)ప్రేమఅన్నా, ముద్దు (ప్రేమికుల ముద్దు) అంటె ఆ అమ్మాయికి కొట్టినపిండి. వాళ్ళనాన్న బాధపడుతున్న సమయాల్లో (ఆ అమ్మాయికి వాళ్ళడాడీ అంటే ప్రాణం! అమ్మ దగ్గరకు పరిగెట్టుకుని వెళ్ళి "నాన్నకు ముద్దియ్యమ్మా" అనిసలహా ఉచితంగా పారేస్తుంది.

ఇకపోతే వాళ్లకిచ్చే పాటలు, ఝుగుణింతం సరిగ్గా చెప్పలేని ఆ పిల్ల "పొయిగు వారి పాపలాగా పెట్టి పుట్టలేదులే"లాంటి అతి క్లిష్ట పదజాలపు పాటలన్నీ ఆరో ఎక్కంలాగా పాడేస్తుంది. దీనికితోడు ఆ రకపు పాటల



మధ్యలో ముద్దుల శబ్దాలు! గుద్దుల శబ్దాలు (రామా!)

ఈ అంటిక్కట్ల పుణ్యమా అని హీరో, హీరోయినులు ఎంత బాధ పడ్డారో ! మనల్నెంత బాధ పెట్టారో!

ఒక్కొక్క పిల్ల గున్నఏనుగులాగా వుంటుంది. హీరో చంకకు కోతికొమ్మ ఎక్కినట్లు ఎక్కి కూచుంటుంది. పదిగుండ్లకట్టెలు పెట్టినట్లున్నకూడా-హీరో ముకిపెంగానవ్వుతూ చూస్తాడు. ("మనంగనకు తెర చీల్చుకొని అందని హృదయంలోకి చూడ గలిగితే ..." హీరోయిన్ను మొయ్యడమే మేలురా బాబూ అని బాధ పడడం తెలుస్తుంది.)

హిందీ సినిమాల సంగతి మరీ అన్యాయం. ఓ సినిమాలో ఆస్పత్రిలో వుండే పిల్ల పేషంట్లందరూ ఒక్కసారిగా బెడ్లమీంచి లేచి .(కుంటి వాళ్ళు....) హీర్లోయిను కుమితి

మద్దాళిసుబ్రహ్మణ్యం

పోతున్న సమయంలో ఓ భయంకరమైన పాటతో పూరడిస్తారు.)

బ్రహ్మచారి అనే సినిమాలో ఓ మూడేళ్ళుకూడ లేని బాబు హీరోయిన్ను "వారేవా"అని ప్లేబాయి, కాన వోవా పనులతో చెంపగిల్లుతాడు. హీరోయిను ఏడ్వలేక నవ్వుతుంది.

వచ్చే సంచికలో

బాగంటి సోమయాజులు
భమిడిపాటి రామగోపాలం
పింగళి రంగారావు
అందే గోపాల కృష్ణమూర్తి
కూర్మాన వెంకటసుబ్బారావు
'ప్రణవి' గారి కథలు...
సీరియల్స్ ..ఇంకా

ప్రత్యేక శీర్షికలతో
మే నెలాఖరుకే
విడుదలవుతోంది.

ఇంత జరిగికూడ మంచి సినిమాలు లేకపోలేదు. ఉదాహరణకు కాబూలీవాలాలో ఆ పాప, సుడిగుండాల్లో రాజా, చిన్నారి పాపల్లో వాళ్ళిద్దరూ... "జాగృతి" అనేదిఓ రకమయిన బాల యువకుల్ని గురించి తీసినా—అందులో పిల్లలు లిమిటెడ్ యాక్షనుతో మెప్పించారు. కాని "దోస్తీ" (చాలమందికి ఇది కఠోరంగా వుండవచ్చు.) హీరోలు—(అటు అరటిక్కెట్లూకాదు. ఇటు ఫుల్ టిక్కెట్లూ కాదు....) నాకు నచ్చలేదు.


ఇంత రాయడానికి కారణం నాకు పిల్లలంటే ద్వేషం అనుకునేరు. "పిల్లలూ దేవుడూ .." అనే పాట మా ప్రక్కింటి పాప పాడుతుంటే వినలేక రాశాను...మన సినిమాల్నించి ఇకనుంచైనా మంచి సెంటిమెంటు వస్తుందని (బాల తారల విషయంలో) ఆశిద్దాం.

•••



అక్కినేని నాగేశ్వర్రావు

ఎక్కలేని ఎత్తుల్లేవు
సాగలేని దూరాల్లేవు
భారాల్లేవు



ఇసుక ఎడారిలో ఓడలు తోంబోవడం నాగేశ్వరరావుకు కొత్త కాదు. అతని ముక్కు దిక్కూచివంటిదేమో, ఎప్పుడూ సవాలుకేసే తిరుగుతుంది. అతని జీవితంలో ప్రతిదీ ఒక సవాలుగానే తటస్థ పడుతూ వచ్చింది. రంగస్థలంమీద ఆడవేషాల తీరు తెన్నులు సాధనచేసి బాగా వంటబట్టించుకున్నాక ఒక్కసారిగా సినిమాలో హీరో వేషాలు చేపట్టాడు. చదువా సంస్కారమా అనిపించుకున్నవాడు దేవదాసు వంటి పాత్రను సాధించబూనాడు. నాస్తికుడికి భక్తిసంగతేం తెలుస్తుందని అంతా నిరసించిననాడు విప్రనారాయణుడిని ధరించాడు.

ఒకనాడు పెద్దవాళ్ళకి నమస్కారం పెట్టాలన్న సంగతి కూడా తెలియని అలౌకికుడు, ఇవాళ కన్నెత్తి చూస్తే ఒక్క చూపుకు వంద కందార్థాలు పలికించగల అతి లౌక్యుడయ్యాడు. సెకండ్ ఫారంతో చదువాపిన కుర్రాడు, సంస్కారం వల్ల సెనేట్ సభ్యుడయ్యాడు. కాలేజికి వెళ్ళ నోచుకోని వాడు కాలేజీ సంస్థాపకుడయ్యాడు. గుడివాడ పొలిమేరలు దాటలేదనుకున్న వాడు ప్రపంచ ప్రదక్షిణం చేసి వచ్చాడు.

తెలుగు గడ్డ మీదికి తెలుగు సినిమాను తీసుకురావడం అతని సంకొత్త ఉద్యమం. రివాజు ప్రకారం దీనిమీదా నిందా తిరస్కారాల ధూళి వెలిగింది. ఎవరేమన్నా అభిరుచ్య మించిన అందలాగే అతనూ నమ్మదలతో కృషిచేశాడు.

ఇన్ని చేసినా వ్యక్తిగా నటుడిగా అతను చేపట్టి సాధించవలసిన ముఖ్యమైన పనులు అలాగే ఉండిపోయింది. తెలుగు సినిమా నౌకను హైదరాబాద్ రేవుకు చేర్చడంతో ఆ నావ్యం మరీ పెరిగింది. అసలు తెలుగు సినిమా నావ చేరవలసిన రేవు అంతర్జాతీయ చలనచిత్ర రంధాలి. దేశ దేశాలమధ్య భారత దేశానికి ఆంధ్రదేశానికీ పేరు తెచ్చి పెట్టే యాత్రలు చెయ్యవలసి వుంది. అది జరిపించే బాధ్యత నాగేశ్వరరావు వంటివారిపై చాలా వుంది. అంటే ఎవరికోసం పాటలూ, కామెడి లాగే పిచ్చను తీసినంతమాత్రాన కళా అంశం కావోను. ముందు మన ప్రేక్షకులను ఉత్తేజపరచి ఆ పైన ఇతరులను ఆకర్షించే చిత్రాలు రావాలి. పరిశ్రమ ప్రమాణం పెరగాలి. ఈ లక్ష్య సాధనను నాగేశ్వరరావు ఒకడుగా చేసిన, చేస్తున్న కృషి కనబడదు. గత నాలుగైదేళ్ళగా ఆతనిధోరణిఅతని చిత్రాల ధోరణి ఒకే మూసలో సాగుతోంది. అతని జీవితంలో వ్యక్తిగా నటుడుగా రెండు దశాబ్దాలుగా వస్తున్న పరిణామాలు గత నాలుగైదేళ్ళగా కనిపించటంలేదు.

ఈనాడు అతని ఫొటో ఒకటి పదిమందికి చూపిస్తే అది ఏ చిత్రంలోదో ఎవరూ చెప్పలేక పోతున్నారు. అతని చిత్రాలలో ఏదో ఒకదాని నుంచి ఒక దృశ్యం విడదీసి పేరు చెప్పకుండా చూపిస్తే అది ఎందులోదో ఎవరూ చెప్పలేరు: వేషం, ఘట్టం, భాష, భంగిమ భావ ప్రదర్శనం అన్నీ ఒక మూసలోనే.

అతను సృష్టించిన బాక్సాఫీసు సూత్రాలు అతనినే బందీచేసి ఆడిస్తున్నాయనిపిస్తుంది. ఇప్పటికీ అతను బాక్సాఫీసు సూత్రాల పేరిట త్యాగాలుచేసే బంగారు పంజరి వేషాలే వేస్తున్నాడు. (అంటే విలను వేషాలు, హీరోయిను వేషాలు వెయ్యాలని ఈనా క్యాయ చెప్పటంలేదు.) తను నటించే కథలలో పాత్రలలో వాతావరణంలో వేష భాషలలో నిత్యనూతనకులలో క్రొత్తగాలి వీచేలా చూడాలి. కథానాయకుడన్న మాటకు సరికొత్త నిర్వచనం ఇవ్వాలి.... తను నటించిన 100కి పైగా చిత్రాలలో నిజంగా తనకినచ్చేవి ఎన్ని అని మనోసాక్షి లెక్కించుకోవాలి. చుట్టూరా ఒక్కసారి దృష్టి సారించి మన చిత్రాలు కూడా మిగతా దేశాల స్థాయి నందుకుందుకి కృషి జరిగేలా చూడాలి.

నటుడుగా తాను ఎక్కిన శిఖరాలకు

పరిశ్రమ స్థాయి; ప్రేక్షకుల స్థాయి కూడా పెరిగేటట్టు చూడాలి. తెలుగు ప్రేక్షకులకు ఈ రియపేణా కృ`జ్ఞత చూపవలసిన బాధ్యత ఆయనికి ఉంది. ఇది అందరికీ లభించని గౌరవం; అందరికీ లభించని శిక్ష కూడా. ది ప్రైస్ ఆఫ్ సక్సెస్. స్టార్ సిస్టంకింద నిర్మాతలు నిస్సహాయులు కాబట్టి బాధ్యత స్టార్‌లు తీసుకోక తప్పదు ఈ ప్రయత్నం - ఏడాదికి రెండు చిత్రాలలో జరిగినా చాలు; ప్రగతి మార్గంలో ముందు అడుగు వేసిన వాడవుతాడు; వెయ్యకపోయినా. ఓడినా హీరోనే అవుతాడు.

— సవ్యసాచి

[హీరో నాగేశ్వరరావు సినీ జీవితం ప్రారంభించి పాతికేళ్ళు ముగించాడు. ఈ సందర్భంలో ఆయన్ని అభినందించడం మన విధి. హృదయపూర్వకంగా అభినందిస్తున్నాం, అంతేకాకుండా ఆయన గురుతర బాధ్యతలను కూడా గుర్తు చేయడం మనవిధి. అందుకే కొంత కాలంక్రితం

అంటే 1966 ఫిబ్రవరి "జ్యోతి"లో "మారవలసిన మనిషి"గా ఆయనకు మేము చేసిన విజ్ఞప్తి ఈ సందర్భంలో తిరిగి ఈ పైన [illegible]ం.

సినిమా

దైవభక్తికీ -
మానవశక్తికి ఘర్షణ

దేవుని యందు అత్యంత నమ్మకంగల అన్నకూ - భౌతికశక్తి పట్ల - మానవునిపట్ల మరెంతో విశ్వాసంగల తమ్ముడికీ గల వైరుధ్యం - తీవ్ర ఘర్షణే ఈ చిత్రానికి ప్రధాన యితి వృత్తం.

నాగేశ్వరరావు, నాగభూషణం, కృష్ణంరాజు, అల్లు రామలింగయ్య, విజయనిర్మల, సంధ్యారాణి, సూర్యకాంతం, రుక్మిణి, శాంతకుమారి, బేబి బ్రహ్మాజీ గుమ్మడి (అతిథి నటుడు)మొదలగువారు నటిస్తున్నారు

మొదటిసారిగా విజయనిర్మల, నాగేశ్వరరావు. ప్రేయసీ ప్రియులుగా నటిస్తున్న యీ చిత్రాన్ని ఎస్. ఎస్. మూర్తి నిర్మిస్తున్నారు. ఆంధ్ర అంతటా లక్ష్మి ఫిలింస్‌వారు విడుదల చేస్తున్నా .


ముళ్ళపూడి వెంకట రమణ కథ. మాటలు : చించగా బాపు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ఆత్రేయ పాటలు, సంగీతం కె. వి. మహదేవన్ ఎస్.వెంకటరత్నం ఛాయా,నిర్వహిస్తున్నారు.

రామినీడు డైరెక్షన్‌లో
లలితా ఆర్ట్సు సాంఘికం

శ్రీ మధు, శ్రీ శేషులు నిర్మాతలుగా, కృష్ణ, వాణిశ్రీ, విజయనిర్మల, చలం, అల్లు రామలింగయ్య మొద



"కదలడు - వదలడు"లో జయలలిత



●పదేశం వయసులో ఉన్న వాళ్ళకి, మరి వయసు మళ్ళినవాళ్ళకో?
(చిత్ర కల్పనావారి చిత్రంలో)

లైన తారాగణంతో నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆత్రేయ సంభాషణలు, పాటలు వ్రాస్తున్నారు.

శత దినోత్సవ (జగపతి) పిక్చర్స్ :

ఇటీవలే "అదృష్టవంతులు" పలు కేంద్రాలలో శత దినోత్సవం జరుపుకున్నది. ఆత్రేయ రచన సాగిస్తున్న "అక్కా- చెల్లెలు"ను ముందు పూర్తి చేసి, జగపతి ఆర్ట్స్ బ్యానర్ మీద "దసరా బుల్లోడు" అనే నవరసభరిత చిత్రాన్ని నిర్మించుటకు సన్నాహాలు చేస్తున్నారు. దసరా బుల్లోడు నాగేశ్వరావు కాగా బుల్లెమ్మగా జ లలిత నటిస్తోంది. రచన ఆత్రేయ. ఈ రెండు చిత్రాలకు దర్శకుడు ఎ. సం .

విజేతావారి "జరిగిన కథ"

ప్రణయం ప్రళయాన్ని సృష్టిస్తుంది. "ప్రేమ - భామ" ప్రపంచ విలయానికి ముఖ్య కారణాలుగా యారయ్యాయి. కళ్ళు మూసుకుపోయిన కాముకులకి, పవిత్రమైన ప్రేమ ఉ

మధ్య భేదాలు తెలుసుకోలేని సమాజంలో ప్రేమమూర్తుల బ్రతుకులెంతటి హింసల పాలవుతాయో తెరపై విపులంగా కానున్న విజేతావారి "జరిగినకథ" చెబుతుంది.

కరుణరసాత్మకమైన ప్రణయకథ యీ "జరిగిన కథ" విజేతావారి తొలి సాంఘిక చిత్రం.

కె. జగ్గయ్య, కృష్ణ, నాగయ్య రాజబాబు, అల్లు రామలింగయ్య, బాల కృష్ణ, కె. వి. చలం, కాంచన, విజయలలిత, సూర్యకాంతం, ఛాయాదేవి, జూ. శ్రీరంజని, దేవీ, సారారమణి, సవిత, కొప్పరపు సరోజిని నటించారు.

పినిసెట్టి మాటలు, ఘంటసాల సంగీతం, కె. ఏ. ప్రభాకర్ నిర్మాత, కె. బాబూరావు దర్శకుడు.

'పంచకళ్యాణి–దొంగలరాణి'

విజయలలితను మీరు అనేక రకాల పాత్రల్లో చూచారు. 'సెక్స్ బాంబ్' అన్నారు. 'నాట్యరాణి' అన్నారు. రకరకాలుగ ఆమె అభిమానులు పెరిగిపోయారు. గిడుతూరి సూర్యం యిప్పుడు తమ "శ్రీ సరస్వతి చిత్ర" బేనర్ పై నిర్మిస్తున్న యీ జానపద చిత్రంలో విజయలలితను దొంగలరాణి పాత్రలో మీరు చూడబోతున్నారు.

దొంగలరాణి మార్చింగ్ సాంగ్ నాతాజానివి ఏల్చూరి సుబ్రహ్మణ్యం వ్రాయగా పి. సుశీల పాడింది. "పద....పదవే కల్యాణి....పదవే పంచ కల్యాణి .... అవినీతిపరుల గుండెల్లో సింహ స్వప్నమై మెరవాలి...." అనే పల్లవిగల యీపాటను విజయలలితపై చిత్రీకరిస్తారు.

అనిసెట్టి సుబ్బారావు వ్రాసిన — "అమ్మమ్మ ఇక తగనోయ్ — అయ్యయ్యయ్యో నే తాళలేనోయ్ — చేర రావద్దు — చెయి వెయ్యొద్దు — తెలుసుకో హద్దులే...." అనేపాట పి. సుశీల. బాలసుబ్రహ్మణ్యం పాడారు.

కాంతారావు, విజయలలిత, త్యాగరాజు, కృష్ణంరాజు ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు.

కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం గిడుతూరి సూర్యం, నిర్మాతలు గిడుతూరి సూర్యం, బి.ఏ., నల్ల వెంకట్రావు

చలం సమర్పించు శ్రీరమణ చిత్రవారి

"సంబరాల రాంబాబు"

అన్ని తరగతుల ప్రజానీకాన్నీ ఉర్రూత లూగించి, వినోదాత్మక స్థాయిలో విశిష్ట స్థానాన్ని సంపాదించి, విజయవంతంగా శతదినోత్సవం చేసుకున్న, డైరెక్టర్ కె. బాలచందర్ గారి మహత్తర సృష్టి "ఎదిర్ నీచ్చల్" కు తెలుగులో ప్రతి సృష్టి.

ఇందులో : ఏస్. వి. రంగారావు, గుమ్మడి, రేలంగి, పద్మనాభం, ధూళిపాళ, ప్రభాకరరెడ్డి, బల్లం, శారద,



" [illegible] లయు"లో [illegible] టున్నాడు॥

గీతాంజలి, సూర్యకాం[illegible], హేమల[illegible], మొ॥ వారు నటిస్తున్నారు.
[illegible]చన : దా[illegible]శ్రీ. ద[illegible]వ్వక[illegible]వం : జి. [illegible] శేషగిరి[illegible]. స[illegible]ర్మాత : టి. మోహన్‌రావు.

అయిదు [illegible]ళ్ళకు పైగా పూర్తయిన యీ చి[illegible] న్ని [illegible]న్ మొదటివారంలో [illegible]లీజు చే[illegible]డానికి సన్నాహాలు చేస్తు[illegible]

దిగ్విజయా ఫిలింస్ 'ప్రేమకానుక'లో అమ్మలక్కల హడావిడి

అదనారి జీవిక సమస్యలు ఆ జాతి ద్వారానే అసలు నిజాన్ని కొంత ప్రమింగేసి లేని విషయాన్ని మరికొంత కల్పించి, మెరుపురేఖ కంటే వేగంగా ప్రజానీకానికి ప్రసారం చేస్తాయి. సాత్వికురాలైన ప్రొఫెసర్ చంద్రశేఖర్ కూతురు లలిత విషాద గాథ స్వకాలికి అందింది. ఎవరి నోటవిన్నా లలిత అవివాహితగా గర్భవతి అయిందన్నవార్త. ఊరంతా ఈ వార్తతోనే కాలం వెళ్ళబుచ్చుతున్నా, వారి ప్రక్కింటి జగదాంబకు మాత్రం తెలియదు పాపం!

లలితలాంటి అమాయకురాండ్ర జీవితాలు బలైపోయేందుకు సాధనాలుగా అమ్మలక్కలు సంఘానికి ఎలా తోడ్పడుతూ వుంటారో అన్న సన్నివేశం యీ మధ్యనే కళ్ళకుకట్టినట్లు చిత్రీకరించారు. లలితగా విజయనిర్మల ఎంతో సహజంగా నటిస్తున్నది.

నటవర్గం: పద్మశ్రీ నాగయ్య, హరనాథ్, రామకృష్ణ, కె. వి. చలం, మిక్కిలినేని, రావి కొండలరావు, విజయ నిర్మల, రమాప్రభ, సత్రకి విజయశ్రీ, బేబీబ్రహ్మాజీ-మూగనోము ఫేమ్-మొదలగువారు.

సాంకేతికవర్గం: కథ, మాటలు - సముద్రాల జూనియర్; పాటలు - సి. నారాయణరెడ్డి, దాశరథి కొసరాజు; సంగీతం - టి. చలపతిరావు; దర్శకత్వం - శోభనాద్రిరావు; నిర్మాతలు - కె. జయశేఖర్, జి. వి. రత్నయ్య.

శరవేగంతో తయారవుతున్న ఈ చిత్రం ఆంధ్ర రాయల ఫిలిమ్స్, సీడెడ్ - జయలక్ష్మి పిక్చర్స్, నైజాం - ఉషా ఫిలింస్ ద్వారా మే నెల ఆఖరు వారానికి విడుదలకు సిద్ధమవుతోంది.



సళ్ళల్లి మేడెక్కిందే అని గాదోలు జగన్నాథం విజయలలితను చూస్తున్నాడు "ఆస్తులు అంతస్తులు" చిత్రంలో.



చిత్రం "విచిత్ర కుటుంబం" అయినా ఎంత సహజంగా ఉందీ!

డి. బి. యస్ దేగా ఫిల్మ్స్ 'అన్నదమ్ములు'

"బిడ్డలు ఉయ్యాల్లో పసివాళ్ళుగా వున్నప్పుడే వారి తల్లిదండ్రులు ఆ బిడ్డల వివాహానికి నిశ్చయించారు.... అని మంచి మనసుతోనే కావచ్చు. కాని ఒడ్డలెదిగి, పెళ్ళిడొచ్చాక .... ఎన్నో మార్పులొచ్చాయి. ఆర్థికంగాను మానసికంగాను పరిస్థితులు వేరురూపం ధరించాయి. పెద్దవాళ్ళ అభిప్రాయాలు పెద్ద వాళ్ళవి; చిన్నవాళ్ళ అభిప్రాయాలు అందుకుభిన్నం, వీరి మధ్య వారధి ఎలా నిర్మించేది? ఇదెలా సాధ్యం" అన్నదే యితివృత్తం కాగల పై చిత్రంలో కృష్ణ. రాం

మోహన్, చంద్రమోహన్, గుమ్మడి, విజయనిర్మల, చంద్రకళ, సంధ్యారాణి. సాక్షి రంగారావు, నాగభూషణం కన్పిస్తా.

దర్శకత్వం : వి. రామచంద్రరావు.

సంభాషణలు: భమిడిపాటి రాధాకృష్ణ.

పాటలు : దాశరధి, సి. నా. రె; ఆరుద్ర, ఆత్రేయ.

శ్రీ ఫిలిమ్స్ రిలీజ్.

భలే రంగడు

కవులైదుగురిచే వ్రాయబడిన పాటలారింటిని. నల్గురు గాయనీ గాయకులచే సంగీత నిర్దేశకుడు కె. వి. మహదేవన్ యీ మధ్యనే "విజయ భట్ మూవీస్" వారి పై చిత్రానికి రికార్డు చేయించారు.

నాయకీ నాయకుల (నాగేశ్వరరావు, వాణిశ్రీ) పై నాల్గుపాటలు; హాస్యజంట (పద్మనాభం, విజయలలిత) పై రెండు పాటలు చిత్రీకరణకూడా జరిగింది. చిత్రం ఎంతో విందు (ప్రజా హృదయాల్లో)గా ఉండుటకు నిర్మాత పాటు పడ్తున్నారు.

రాజశ్రీద్వారా విడుదల కాగల ఈ చిత్రానికి దర్శకుడు టి. రామారావు.

త్వరలో విడుదల కానున్న చిత్రాలు

కె. యస్. ప్రకాశ రావు దర్శకత్వంలో, సుంకపల్లి నిర్మాతగా, ప్రముఖ తారాగణంతో తయారైన "విచిత్ర కుటుంబం" విజయావారి ద్వారా....

కమలాచార్య దర్శకత్వంలో, లక్ష్మీనారాయణ కంబైన్సువారి "కదలడు- వదలడు" ఇదీ విజయావారిద్వారానే....

పికమలాచార్య దర్శకత్వంలో తయారైన మహోజానపదం" గండికోట రహస్యం" ఇదీ విజయా విడుదలే....

మీరుచూస్తున్న

అర్ధరాత్రి

ఆశ చినదానికంటెమించి "మంచి" ఫలితాన్నందిస్తున్న ఈ చిత్రంలో జగ్గయ్య-భారతిల నటన గీటురాయిగా నున్నది.

ప్రేమ మనసులు

ఈస్ట్మన్ కలర్లో, జనరంజకంగానున్న ఈ చిత్రంలో బి. సరోజ, యంజియ్యార్, నాగేష్ సమర్థంగా నటించారు.

శభాష్ సత్యం

సామాజిక పరిస్థితులను-సైంటిఫిక్ వసతులను జతకూర్చి నిర్మించిన చిత్రం.



"తారాశశాంకం" లో గుమ్మడి, దేవిక

మేము కాపీచేశాం....ఎలా ?

మా "కథానాయకుడు" చిత్రాన్ని అభిమానుల కందించుటకు, అడుగడుగునా కాపీచేశాం, కథా రచయిత ముళ్ళపూడి, సంభాషణా రచయిత భమిడిపాటి మాతో ఎంతో సహకరించారు. మేము ఏ చిత్రాన్నీ కాపీ చేయలేదు. జాతీయ, అంతర్జాతీయ చిత్రాల జోలికి పోనేలేదు. అయినా మేము కాపీ చేశాం! వేలాది గ్రామాల్లో నివసిస్తున్న ప్రజా హృదయాల్ని. మహోన్నత ఆదర్శములు కలిగియున్న యువ సమాజాన్ని మేము కాపీ చేశాం! ఆ కాలం ఉన్నంతలో ఏదో 'వెలుగు' కోసం ప్రయత్నించాం. మా ప్రయత్నాన్ని అభినందిస్తున్న అభిమానులకు ఇదే మా అంజలి" అన్నారు నిర్మాత గోపాలకృష్ణ, దర్శకుడు హేమాంబరధరరావు యీ మధ్య జరిపిన ప్రత్యేక ఇంటర్వ్యూలో.

బహుమతిగా ఏమివ్వాలనేది సమస్యా

మీ మిత్రులకు, బంధువులకు బహుమతి ఇవ్వాలనిపిస్తే సిండికేటు బ్యాంకువారి గిఫ్ట్ సర్టిఫికెట్లు సరియైన సమాధానం.

జయంట్ క్యాష్ సర్టిఫికెట్లు	5 సం॥ల మెచ్యూరిటీ పిరియడ్ 10, 100, 1000 రూపాయిల డినామినేషన్లలో దొరకును.
చిల్డ్రిన్సు వెల్ఫేర్ సెక్యూరిటీ సర్టిఫికెట్లు	8 సం॥ల వరకు మెచ్యూరిటీ పిరియడ్ 10, 25, 50, 100, 1000 డినామినేషన్లలో దొరకును.

జన్మదినోత్సవాలు, ఉపనయనాలు, వివాహాలు ఇంకా పండుగలకు మీకు ఆప్తులయిన వారందరికి బహుమతులుగా ఈ సర్టిఫికెట్లు ఇవ్వవచ్చును.

మీ పిల్లలకు, వారి కాలేజి చదువులకు, వివాహములకు లేదా వారు పెద్దవారైనాక ఏదయిన జీవనోపాధి కల్పించుకొనుటకు ఈ చిల్డ్రిన్సు వెల్ఫేర్ సెక్యూరిటీ సర్టిఫికెట్లు.

సిండికేట్ వారి ఇతర సెక్యూరిటీ సేవింగు స్కీములు

రిటైర్మెంటు సెక్యూరిటీ సర్టిఫికెట్లు	20 సం॥ల వరకు మెచ్యూరిటీ పిరియడ్
ఆటోమాటిక్ ఎక్స్టెన్షన్ డిపాజిట్లు	మెచ్యూరిటీ అయిన తరువాత క్రొత్తగా మొదలు పెట్టడానికి వీలయిన డిపాజిట్లు.
పెన్షన్ సెక్యూరిటీ డిపాజిట్లు	రిటైర్ అయిన తర్వాత మీ అవసరాలను బట్టి నెలసరిగా తీసుకొనవచ్చును.
ఎస్టేట్ డ్యూటి డిపాజిట్లు	ఎస్టేట్ డ్యూటి చెల్లించడానికి ఏర్పాటు చేసుకోవచ్చును.

మిగతా వివరాలకు సిండికేట్ బ్యాంకువారి బ్రాంచీలలో విచారించండి

సిండికేట్ బ్యాంకు లిమిటెడ్

ప్రతి మనిషికి వారి ప్రతి బ్యాంకింగ్ అవసరాన్ని
తీర్చే బ్యాంకు

ఆఫీసు : మైసూరు స్టేట్.	260 కి పైగా బ్రాంచీలు	టి. ఎ. పాయ్ ఛైర్మన్



కోకా-కోలా సాంగత్యం బ్రతుకే ఒక సారస్యం!

తాజాగా ఉంటూ, మీరుచేసే ఏపనినైనా మనోహరమయిన మానసోల్లాసం—అందుకే కోకా-కోలా త్రాగండి—మళ్లీ మళ్లీ త్రాగండి. కోకా-కోలా రుచి ఎన్నటికీ ముఖము మొత్తవిది. మరొక సారి త్రాగాలనిపిస్తుంది కూడా! మంచులాంటి కోకా-కోలా, రుచికరంగా ఉంటూ, మీ దాహాన్ని దాసోహం అనేలాచేస్తుంది. మీ మానసాన్ని ఉల్లాసపరుస్తుంది.

మంచులాంటి చల్లని కోకా-కోలానే కోరండి.

అడుగడుగున కోకా-కోలా, ఆనందానికి కోకా-కోలా

కోకా-కోలా కోకా-కోలా కంపెనీవారి రిజిష్టరు చేయబడిన ట్రేడుమార్కు.

CMRC-5-162 TEL